తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 12 వెల : 6.50





బుధవారం న్యూఢిల్లీలో 'టైగర్ రేంజ్ కంట్రీస్'పై జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణమంత్రి భూపేందర్ యాదవ్, తదితరులు

# ఒరిజినల్ కాదు..

≫ఆయన తెలిపారు. ఆ నెంబర్ యునైటెడ్ కింగ్‌డం వొడాఫోన్‌కు సంబంధించినదిగా ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. తదుపరి దర్యాప్తులో భాగంగా సోషియల్ మీడియాలో తొలిసారిగా వీడియో పోస్టు చేసిన సదరు నెంబరు ఇంటర్నేషనల్ నెంబర్‌కావడం వల్ల ఆ నెంబరు సంబంధించిన వ్యక్తి వివరాలు సేకరించే పనిలో దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఒరిజినల్ కాదని ఎస్పీ స్పష్టం చేశారు. ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఇంకొకరికి పంపించి ఆ వ్యక్తి తన మొబైల్‌లో చూస్తున్నప్పుడు మరో వ్యక్తి ఆయన మొబైల్‌ఫోన్‌లోని వీడియోను చిత్రీకరించి ఆ వీడియోను వైరల్ చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ వీడియో సోషియల్ మీడియాలో పలు సార్లు ఫార్వర్డ్ చేయడం, రీ పోస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. చాలా సార్లు ఈ వీడియోను ఫార్వర్డ్, రీ పోస్టు చేయడం వల్ల ఒరిజినల్ అనిగుర్తించలేక పోతున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు.



బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రాల ఎన్నికలపై ప్రచురించిన ప్రత్యేక సంచికను విడుదల చేస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తదితరులు

# హాస్టళ్లకు ప్రత్యేక నిధి

≫పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్లకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు.ఆక్కడ మంచి వాతావరణం,మంచినీటి వసతి,టాయిలెట్స్,మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి నిర్దేశిత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత,నేత,మత్స్యకారులకు కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.బలహీన వర్గాల కోసం చేదోడు కార్యక్రమాలను తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి,వారి సమస్యలను నేరుగా గమనించినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలాపాలు అమలులోకి వచ్చాయన్నారు. 60లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్లు అందించగలుగుతున్నా మన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగుతామన్నారు. వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు.గ్రామ,వార్డు సచివాల యాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కార్యకర్తలు పార్టీ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళ్లాలన్నారు. చారిత్రత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించా లన్నారు. వీటిపై కొందరు సృష్టించే అపోహలను ప్రజలనుంచి తొలిగించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ వాతావరణంలో ప్రశాంత,సంఘటితను ఆశిస్తుందన్నారు.ప్రభుత్వ గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు.మనం సంక్షేమంపై నిరంతరం చేస్తున్నామంటే ప్రతి కార్యక్రమం అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లేందుకు క్షేత్రస్థాయి నుంచి అధికారులు సహకరించాలన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రయోజనాలను ప్రజలు గుర్తించారన్నారు. ఆ దిశలో ఆ వ్యవస్థలో ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు, పభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాలపై అమలు,ఫలితాలు,లబ్ధి తదితరశాలపై సీఎం జగన్ అధికారులనుంచి సమగ్ర సమాచారాన్ని తెలుసుకున్నారు.ఆయా విభాగాల వారిగా వారికి ప్రత్యేకంగా మార్గదర్శనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏదాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నా యన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంచలనాత్మక కార్యక్రమా లను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిటింగ్ ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీ అవకాశం కల్పిస్తు_న్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదని వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.జిల్లా స్థాయిలో కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లలో చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితాలు, అవసరతలపై సమీక్షలు నిర్వహించాలన్నారు.మంత్రులు మేరుగ నాగార్జున. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలు.సీఎస్ సమీర్ శర్మ,ఆర్థిక శాఖ ఎస్ సీఎస్ ఎస్ఎస్ రావత్,బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బి.జయ లక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎంఎం నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఇంతియాజ్, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.జాహ్నవి తదితరులు ఈ సమావేశానికి హజరయ్యారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 927681
2nd Prize Rs.7000/- 77932
3rd Prize Rs.3500/-
06254 10697 12829 29882 38640
49535 56309 59426 76379 91720
4th Prize Rs.200/-
0555 0988 2511 2702 3945 5031 7017
7445 7492 9391
5th Prize Rs.100/-
0374 1474 2057 2323 2402 5678 7675
8748 9053 9423
6th Prize Rs.50/-
0058 1333 3154 4818 6121 7487 9062
0092 1534 3206 4880 6202 7789 9080
0130 1556 3556 5019 6206 7867 9141
0203 1725 3582 5022 6401 7997 9164
0356 1964 3616 5124 6417 8001 9278
0370 2015 3802 5183 6427 8038 9299
0518 2138 3851 5240 6581 8312 9436
0566 2417 3913 5362 6655 8542 9534
0706 2489 4226 5425 6739 8543 9573
0713 2570 4242 5696 6775 8554 9974
0827 2639 4330 5714 6812 8668
0933 2827 4371 5893 6965 8683
1022 2955 4393 5909 7000 8716
1089 3044 4565 6083 7204 8921
1240 3111 4606 6120 7460 9058

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 137592
2nd Prize Rs.7000/- 18233
3rd Prize Rs.3500/-
00935 04484 04567 20729 23893
36435 37930 41124 70020 76605
4th Prize Rs.200/-
0134 0331 0557 2059 3765 5818 8143
8832 9493 9562
5th Prize Rs.100/-
0488 2483 2618 3647 4451 5374 5811
6300 6615 9106
6th Prize Rs.50/-
0030 1234 3498 4490 5906 7234 8881
0106 1371 3579 4577 5937 7260 8895
0156 1423 3620 4599 5974 7264 9024
0451 1586 3817 4643 6093 7339 9145
0519 1730 3841 4813 6139 7556 9369
0601 1842 3977 4854 6182 7608 9503
0604 2113 4110 4871 6224 7664 9672
0708 2516 4145 5041 6230 7688 9731
0765 2636 4213 5078 6314 7696 9755
0775 2718 4300 5098 6561 8046 9927
0918 2912 4370 5298 6623 8192
0931 3007 4379 5325 6786 8358
1145 3107 4381 5518 6940 8604
1150 3258 4406 5538 6941 8641
1169 3340 4454 5846 7200 8827

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 328932
2nd Prize Rs.7000/- 95200
3rd Prize Rs.3500/-
08759 17742 26374 29480 37641
40086 87438 92104 97225 98203
4th Prize Rs.200/-
0331 1072 1093 1252 2189 2292 2423
4751 5273 6465
5th Prize Rs.100/-
2649 4098 4227 4977 5197 5198 6961
7064 8139 8450
6th Prize Rs.50/-
0103 1690 2746 4473 5748 7715 8452
0135 1724 2781 4505 5756 7732 8706
0175 1800 2805 4567 5978 7848 8824
0290 1818 2900 4583 6224 7873 8878
0297 1941 3341 4670 6313 7899 9013
0386 1955 3441 4755 6371 7956 9014
0388 1957 3629 4772 6528 7995 9044
0531 2155 3839 4980 7158 8034 9220
0787 2171 3846 5100 7210 8087 9276
0941 2354 4032 5248 7334 8133 9443
1071 2374 4058 5429 7387 8368
1495 2396 4132 5528 7574 8379
1558 2406 4209 5542 7590 8383
1598 2438 4265 5723 7656 8394
1611 2692 4308 5746 7665 8443

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 216327
2nd Prize Rs.7000/- 86192
3rd Prize Rs.3500/-
01691 03414 04686 08262 15890
33174 35810 49034 72409 78575
4th Prize Rs.200/-
0047 0142 0909 2327 3216 3286 6800
6837 7706 8913
5th Prize Rs.100/-
0576 1050 2023 6482 6659 7943 8197
8221 8301 8674
6th Prize Rs.50/-
0120 1724 2864 4074 5952 7596 9113
0251 1958 2883 4190 6390 7620 9165
0618 1994 2891 4347 6446 7672 9195
0673 2003 3022 4434 6770 7776 9289
0790 2098 3108 4527 7029 7777 9435
0852 2115 3135 4874 7132 7900 9526
0875 2135 3151 4936 7154 7910 9576
0938 2311 3496 5075 7162 7979 9722
0945 2326 3558 5121 7182 8113 9738
1221 2403 3575 5215 7282 8160 9858
1275 2447 3616 5413 7312 8164
1302 2570 3713 5578 7346 8167
1351 2642 3972 5610 7389 8216
1512 2715 3977 5619 7395 8659
1530 2781 4047 5706 7467 9028

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 398476
2nd Prize Rs.7000/- 79784
3rd Prize Rs.3500/-
18922 25796 48588 53540 57240
68824 77042 78902 95273 99785
4th Prize Rs.200/-
0242 0613 0696 1821 4311 4432 6170
7636 9490 9722
5th Prize Rs.100/-
0756 0947 1713 2793 3174 3527 4470
5821 9325 9344
6th Prize Rs.50/-
0032 1844 3239 4438 5924 7966 9478
0304 1849 3347 4483 6160 7996 9573
0362 1886 3425 4512 6381 8081 9632
0414 1989 3452 4595 6484 8210 9757
0461 2009 3490 4643 6536 8251 9777
0722 2356 3568 4658 6709 8302 9789
0758 2401 3733 4873 6831 8323 9801
0886 2429 3848 4896 6882 8410 9803
0895 2590 3870 4975 7081 8440 9950
1379 2757 3896 5191 7154 8613 9966
1515 2798 4002 5205 7390 8742
1538 2916 4017 5277 7418 9006
1710 3032 4018 5382 7434 9055
1774 3041 4059 5420 7646 9335
1819 3180 4315 5549 7794 9466

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 867549
2nd Prize Rs.7000/- 33764
3rd Prize Rs.3500/-
16739 43117 63137 66424 68131
82117 82311 86662 93964 94476
4th Prize Rs.200/-
0619 3465 6609 7431 7473 7978 8419
8449 8715 9179
5th Prize Rs.100/-
0292 0939 1538 2848 4379 5363 9225
9546 9602 9990
6th Prize Rs.50/-
0148 1269 2197 4673 7020 8146 9109
0270 1344 2412 5188 7022 8163 9152
0328 1418 2436 5348 7147 8217 9241
0334 1572 2485 5505 7149 8240 9483
0458 1618 2589 5739 7261 8294 9521
0552 1636 2922 5917 7269 8296 9588
0573 1676 2933 6010 7307 8405 9666
0640 1718 2978 6074 7377 8526 9753
0919 1734 2992 6098 7552 8551 9774
0948 1848 3262 6371 7580 8719 9974
0968 1849 3380 6410 7908 8910
0993 1872 3784 6527 7957 8968
1047 1879 4216 6542 7981 9055
1234 2013 4395 6574 8072 9071
1254 2031 4439 6590 8103 9087

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 255133
2nd Prize Rs.7000/- 28681
3rd Prize Rs.3500/-
14272 26265 32041 39055 52357
52981 59609 63896 87704 93698
4th Prize Rs.200/-
1535 3574 3984 4158 4168 4361 5586
6941 7823 8078
5th Prize Rs.100/-
0232 3749 5224 5276 5296 5638 6783
7574 9097 9450
6th Prize Rs.50/-
0015 1625 3196 4520 6082 7702 9397
0122 1692 3356 4548 6097 7717 9411
0243 1787 3369 4816 6125 7774 9472
0332 1865 3469 4961 6174 7855 9544
0582 2140 3493 5040 6184 8381 9584
0653 2473 3680 5105 6248 8601 9702
0756 2570 3796 5205 6360 8767 9729
1022 2593 3915 5425 6470 8797 9734
1225 2622 4010 5644 6718 8806 9745
1233 2703 4051 5744 6931 8809 9799
1383 2732 4084 5746 6969 8831
1452 2790 4140 5932 6993 8984
1484 2810 4294 5934 7221 9079
1598 2952 4357 6036 7450 9360
1624 3046 4443 6040 7586 9393

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 395441
2nd Prize Rs.7000/- 13646
3rd Prize Rs.3500/-
24140 24327 25966 50237 55074
62772 67180 72844 77078 78640
4th Prize Rs.200/-
1367 1729 3887 4101 4631 5561 5574
6245 7639 8099
5th Prize Rs.100/-
0081 0289 0734 0984 3299 4444 5066
7050 7305 8235
6th Prize Rs.50/-
0006 1343 2643 3800 5361 7281 8575
0073 1463 2758 3829 5394 7365 8838
0095 1475 2826 3843 5901 7414 8970
0108 1593 3037 3859 5933 7459 9049
0204 1701 3133 3967 5972 7502 9191
0480 1702 3166 4294 6181 7513 9217
0532 1761 3252 4412 6231 7573 9489
0584 1817 3273 4451 6235 7794 9542
0731 1828 3275 4453 6317 7991 9905
0850 1851 3556 4785 6605 8375 9989
0886 2249 3579 4800 6622 8407
0917 2303 3596 4837 6726 8440
0927 2327 3677 5036 6744 8473
1053 2397 3712 5176 6815 8507
1182 2452 3796 5258 7153 8563

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 935778
2nd Prize Rs.7000/- 25326
3rd Prize Rs.3500/-
01306 11874 15953 16255 19203
22029 22302 57391 66993 79981
4th Prize Rs.200/-
1758 3245 3392 3751 4073 4963 6261
6475 7288 8702
5th Prize Rs.100/-
0321 0983 2946 3713 5043 8182 8488
9476 9575 9985
6th Prize Rs.50/-
0013 1549 2836 4164 5356 6846 9283
0018 1593 2937 4202 5457 6905 9314
0041 1630 3088 4225 5553 7050 9325
0092 1851 3419 4229 5562 7178 9349
0108 2223 3504 4392 5681 7315 9419
0345 2252 3552 4429 5832 7377 9486
0417 2321 3578 4566 5965 7464 9695
0430 2461 3624 4595 6073 7859 9752
0485 2463 3765 4752 6242 7868 9841
0656 2495 3779 4853 6382 8258 9999
0763 2533 3783 4944 6430 8261
1351 2536 3869 5109 6591 8464
1371 2538 3932 5172 6661 8791
1450 2678 4061 5260 6713 8902
1455 2819 4152 5309 6770 9107

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 382695
2nd Prize Rs.7000/- 72666
3rd Prize Rs.3500/-
14890 34183 39856 42568 59142
74403 85903 90110 95273 95537
4th Prize Rs.200/-
0869 1728 1969 3185 4803 6219 7286
8163 9071 9698
5th Prize Rs.100/-
0353 0447 1542 3046 3298 3967 4397
5334 7880 9405
6th Prize Rs.50/-
0053 1890 3462 5163 5894 7296 9425
0142 1998 3494 5332 5956 7326 9541
0276 2216 3498 5349 6332 7466 9575
0340 2266 3523 5354 6343 7612 9594
0415 2338 3539 5382 6352 7719 9643
0562 2491 3644 5427 6561 7780 9681
0738 2560 3875 5438 6677 8043 9683
1010 2595 4000 5472 6736 8173 9786
1133 2640 4132 5589 6750 8326 9897
1365 2765 4253 5643 6781 8385 9938
1463 2940 4338 5742 6910 8459
1541 3020 4413 5797 6925 8471
1556 3147 4532 5838 7065 8542
1673 3354 4666 5878 7089 8652
1812 3425 5146 5893 7268 8767

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 169834
2nd Prize Rs.7000/- 47962
3rd Prize Rs.3500/-
14125 25313 36204 47443 58611
69540 71322 71932 82816 93705
4th Prize Rs.200/-
0521 1998 2561 2833 3816 4048 6409
8436 9200 9289
5th Prize Rs.100/-
0206 0324 3598 3716 5099 5434 7289
7298 8110 9853
6th Prize Rs.50/-
0078 1919 3410 4842 6425 7458 9669
0179 2250 3432 4951 6426 7481 9748
0317 2255 3452 5055 6448 8025 9772
0425 2268 3561 5102 6490 8197 9856
0523 2305 3815 5139 6538 8270 9867
0571 2353 3883 5295 6609 8294 9902
0719 2460 4082 5494 6675 8531 9906
0763 2593 4368 5504 6683 8803 9907
1165 2735 4445 5590 6773 8804 9931
1194 2800 4527 5755 6806 8959 9956
1568 3014 4542 6038 6921 9072
1665 3123 4658 6087 6939 9238
1668 3185 4690 6228 7020 9247
1704 3258 4727 6345 7090 9507
1898 3379 4793 6375 7152 9568

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 479433
2nd Prize Rs.7000/- 68178
3rd Prize Rs.3500/-
13560 24514 24765 35455 46261
57130 68637 79842 81758 92238
4th Prize Rs.200/-
0486 0897 1699 2180 7150 7410 7662
9037 9369 9959
5th Prize Rs.100/-
1227 1611 2516 5392 6506 7515 7741
7810 8339 9457
6th Prize Rs.50/-
0016 1696 3326 4365 5885 7219 9219
0075 1709 3351 4366 5988 7921 9225
0153 2084 3422 4574 6054 7963 9252
0249 2103 3487 4577 6161 8007 9462
0351 2421 3489 4800 6270 8180 9497
0359 2686 3667 4803 6430 8185 9523
0457 2785 3683 4858 6475 8424 9709
0474 2794 3700 4949 6498 8494 9785
0560 2952 3884 4956 6511 8526 9844
0622 2969 3927 5065 6598 8616 9858
0858 3022 4043 5307 6641 8640
0876 3030 4059 5488 6660 8778
1130 3037 4166 5542 6702 8800
1560 3137 4177 5751 6709 8889
1594 3275 4225 5834 7167 9084

# నితీష్ ప్రమాణం

≫య్యారు. ప్రమాణస్వీకారంచేసిన తర్వాత నితీష్‌కుమార్ మీడియాతోమాట్లాడుతూ 2024 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిగా కొనసాగనని ప్రకటించారు. ఏంజరుగుతుందన్నది చెప్పలేనుగానీ 2024లో మాత్రం తాను సిఎంగా కొనసాగనని కుమార్ చెప్పారు. దీన్నిబట్టిచూస్తే నితీష్‌కుమార్ జాతీయ రాజకీయాల్లోకి వెళతారని తెలుస్తోంది. 2014లో ప్రధానిమోదీ ప్రధాని అయ్యారని, 2024లో ఆయన ప్రధాని అవుతారా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. 2024లో తాను ప్రధాని అభ్యర్ధిని కానీకోసమే విపక్ష పార్టీలన్నీ ముందు ఐక్యంకావాలని కుమార్ చెప్పారు. నాటిప్రధాని వాజ్‌పాయి తమపట్ల అభ్యాఖ్యమైన ప్రేమను చూపించారని తమకిచ్చిన గౌరవాన్ని ఎప్పుడూ విస్మరించలేమని అపరిస్థితి ఇపుడు పూర్తిగా మారిపోయిందనీ ఆన్నారు. బిజెపిచేసిన తప్పులేమిటని ప్రశ్నించినమీడియాతో నితీష్ మాట్లాడుతూ మీందరికి ఏంజరిగిందో కూడా తెలుసునని, మీతో నెలన్నరరోజులుగా పరిస్థితిపై మాట్లాడలేదని మా పార్టీనాయకులు ఏంజరిగిందన్నది మీకు చెపుతారని ఆయన అన్నారు. 2020లో తాను ముఖ్యమంత్రి కావాలనికోరుకోలేదని, అన్నివైపులనుంచి ఒత్తిడి రావడంతోనే అంగీకరించానని చెప్పారు. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియుకు 70స్థానాలు వచ్చాయని, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 43స్థానాలు మాత్రమే వచ్చాయని అన్నారు. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపితో తెగతెంపులుచేసుకోవాలని కోరారని వారి నిర్ణయంతోనే వెళ్లానని చెప్పారు. అంతకుముందు ప్రమాణస్వీకారంచేసే సమయంలో తేజస్వీ యాదవ్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పాదాలను తాకి ఆయన ఆశీస్సు లుకోరారు. గతంలో జరిగిన అన్ని అంశాలను క్షమించేసామని, 2017లో నితీష్ అనుసరించిన వైఖరిపై ఆమె స్పందిస్తూ చెప్పారు. ఇదిలా ఉండగా బిజెపి నాయకులుకేంద్ర కార్యాలయంలో బుధవారం ధర్నాకు దిగారు. నితీష్‌కుమార్ పార్టీకి నమ్మకద్రోహంచేసారని బిజెపి ఆయన్ను ఐదుసార్లు ముఖ్యమంత్రిచేసిందని, ఇపుడు ద్రోహంచేసారని పేర్కొంటూ నిరసన నినాదాలుచేసారు. బీహార్‌ప్రజలు రానున్నరోజుల్లో ఆయనకు గుణపాఠం చెపుతారని సీనియర్ బిజెపి నేత రాజ్యసభ ఎంపి సుశీల్‌కుమార్‌మోదీ అన్నారు. మోదీ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్నపుడు ఆయన డిప్యూటీ సిఎంగా పనిచేసారు. ఇక కొత్తకేబినెట్‌లో డిప్యూటీ సిఎంతోపాటు లల్లూప్రసాద్‌యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్‌కూడా కేబినెట్‌లో ఉంటారు. మొత్తం 16 మంది మంత్రులతోకేబినెట్‌ను ఏర్పాటుచేస్తారని సమాచారం. ఇతర పార్టీ నాయకులు అలోక్‌మెహతా, లలిత్‌యాదవ్, అనితాదేవి, కుమార్ సర్వజిత్, భాయి బీరేంద్ర, సురేంద్రరామ్, వీణాసింగ్ వంటివారు కూడా మంత్రిపదవులు దక్కించుకోవచ్చని ప్రచారంజరుగుతోంది. జెడియునుంచి 13 మంది నాయకులు కేబినెట్‌లోప్రమాణంచేస్తారని అంచనా. విజయ్‌చౌదరి, అశోక్‌చౌదరి, బిజేంద్ర యాదవ్, సంజయ్‌ఝా, ఉపేంద్రకుష్వాహా, శ్రవణ్‌కుమార్; జమాఖాన్‌లే ఉంటారని అంచనా. ఇక మిత్రపక్షం కాంగ్రెస్‌నుంచి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు మదన్‌మోహన్‌ఝా, అజిత్‌శర్మ, షకీల్ అహ్మద్‌ఖాన్, రాజేష్‌కుమార్‌రామ్‌లు మంత్రులుగా రావచ్చని అంచనా. హిందూస్థానీ అవామ్‌మోర్చానుంచి సంతోష్‌కుమార్ మాంఝి, మాజీ సిఎం జితన్‌రామ్ మాంజిలు కూడా మంత్రిపదవులు ఆశిస్తున్నవారిలో ఉన్నారు. ఇక సిపిఎం పార్టీ కూడా కొత్తప్రభుత్వాన్ని బయటినుంచి మద్దతివ్వాలనినిర్ణయించింది.సిపిఎం ప్రభుత్వంలో చేరబోదని, బయటినుంచి మద్దతిస్తుందని చెప్పారు.

# టెన్త్‌లో ఉత్తమ స్కూళ్లకు అవార్డులు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు బెస్ట్ స్కూల్ అవార్డులను ఏపీ విద్యాశాఖ అందజేయనున్నది. ఈ ఏడాది ఈ అవార్డులను 7 ప్రభుత్వ విద్యాసంస్థలను ఈ అవార్డుల కోసం ఎంపిక చేసారు.ఆగస్టు15వ తేదిన ఏర్పాటు చేసే కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ముఖ్యమంత్రి జగన్ అవార్డులను అందజేస్తారు.ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు జెడ్పీ హైస్కూల్, శ్రీకాకుళం జిల్లా కింతలి జెడ్పీ హైస్కూల్, విజయనగరం జిల్లా తాటిపూడి ఏపీ బాలికల రెసిడెన్షియల్ హైస్కూల్, విజయనగరం జిల్లా భద్రగిరి గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌చ విజయనగరం జిల్లా పెరుమాలి ఏపీ మోడల్ స్కూల్, ప్రకాశం జిల్లా రాయవరం బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,కర్నూలు డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలామ్ మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్, శ్రీకాకుళం జిల్లా వంగర కెజీబీ విద్యాలయం బెస్ట్ స్కూళ్ళగా ఎంపికయ్యాయి.ప్రతి విద్యా సంవత్సరం టెన్త్ మంచి ఫలితాలను సాధించే ప్రభుత్వ పాఠశాలలు ఇదే తరహాలో అవార్డులు అందజేస్తారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ అవార్డులను ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

# అపారం

≫కాబట్టి కేంద్ర ప్రభుత్వం స్పందించి పోలవరం ముంపు భాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇస్తే ఎవరి దారి వాళ్ల బ్రతుకుతామని,ఈ నరకం మాకొద్దు,పోలవరం ప్యాకేజినే ముందు అన్నట్టు వరద బాధితులు కేంద్ర బృందం ముందు తమ గోడు వెలిబుచ్చారు.అక్కడ నుండి కేంద్ర బృందం కొండ్రాజుపేట గ్రామానికి చేరుకోగా అక్కడ ఉన్న గ్రామస్తులు సైతం తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బృందం పర్యటనకు వరద ముంపు ఆటంకంగా మారటంతో శబరికొత్తగూడెం, కొండ్రాజుపేట, చిన్న ఆర్యూరు,పెద్ద ఆర్యూరు గ్రామాలకే పరిమితం అయ్యింది.వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం,రాజుపేట,రేఖపల్లి,వి.ఆర్.పురం,కూనవ రం పర్యటనకు దారి లేకపోవటంతో రద్దు అయ్యింది. వరదలతో జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందంలో శ్రీరవినీష్‌కుమార్, శ్రీమురుగ నాథం, శ్రీఅరవింద్‌కుమార్, వారి వెంట జిల్లా కలెక్టర సుమిత్,జేసి,ఒయస్‌డి,చింతూరు ఐటిడిఎ పివో వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# కృష్ణమ్మ

≫ క్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసి లుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వసామర్థ్యం 211.9572 టియంసి లుగా నమోదు అయింది.అదే విధంగా వచ్చిచేరు తున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,091క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం డ్యాంకు ఇదే క్రమంలో వరద ప్రవాహం చేరుతుంటే జలశయం ఇంజనీర్లు క్రస్ట్‌గేట్ల ఎత్తున పెంచి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది.

# తుంగభద్ర

≫శ్రీమఠం అధికారులు మహిళా భక్తులు దుస్తులు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు నీట మునిగాయి.భక్తులు ఎవరూ నదిలోకి వెళ్ల కుండా ఉండడానికి అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీమఠం అధికారులు,పోలీసులు,రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు భక్తులు, ప్రజలు నదిలోకి వెళ్ళకుండా ఉండేందుకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. తుంగభద్ర నది సమీపంలో ఉన్న గంగమ్మ దేవాలయం చుట్టూ ఈ వరద నీరు ప్రవహిస్తోంది. తుంగభద్ర నదిలో ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వరద నీటిని ఆర్‌డిఓ రామకృష్ణారెడ్డి పరిశీలించారు. నదీతీరంలో పగడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తుంగ భద్ర నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదీతీర గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముఖ్యంగా కౌతాళం, కోసిగి, మంత్రాలయం,నందవరం మండలాల్లోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మేళిగనూరు, గుడికంబాల, అగసనూరు, సాతనూరు, టి.నారాయణపురం, కాచాపురం, రాంపురం, మాధవరం, చెట్నహళ్ళి, మంత్రాలయం, నదీ కైరవాడి, నాగలదిన్నె తదితర గ్రామాల ప్రజలను నదీతీరంలోకి వెళ్ళకుండా చర్యలు తీసుకున్నారు.తుంగభద్ర నదీతీరంలోని ఆయా గ్రామాల్లో వరదల నీటి ఉధృతికి మోటర్లు నీట మునిగాయి.తద్వారా రైతులు,ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ప్రభుత్వ అధికారులు తెలియజేసే సలహాలు పాటించాలని అధికారులు కోరారు.గ్రామాల్లో ఎటువంటి ఆస్థి,ప్రాణనష్టం జరుగకుండా చూడాలని ఆర్‌డిఓ అధికారులకు సూచించారు.

## విజయవాడ పోక్సో కోర్టు
# సంచలన తీర్పు

**విజయవాడ.ఆగస్టు10,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పోక్సో కోర్టు సంచలనాత్మక తీర్పును వెలువరించింది.కొండపల్లి బాలుడిపై లైంగిక దర్యలకు పాల్పడిన తిరుపతిరావుకు మరణించే వరకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఇచ్చారు.ఆరేళ్ళ బాలుడిపై తిరుపతిరావు అసహజ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.బుధవారం విజయవాడ పోక్సో కోర్టులో విచారణ జరిగింది.ఈ కేసులో మొత్తం 23 మంది సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ జివి నారాయణరెడ్డి విచారించారు. నిందితునికి చనిపోయే వరకు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.

# గుడ్‌బై

≫పాలయ్యానని అన్నారు. తనను ఓడించిన వారే ప్రస్తుతం పార్టీలో పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. పార్టీలో కొందరు తనను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజల నుంచి తనను దూరంచేయాలనే కుట్రచేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా తాను 24గంటలు ప్రజలకోసం పార్టీకోసం పనిచేశానని చెప్పుకొచ్చారు. టిడిపిలో కొందరు నాయకులు తనను మానసికంగా హత్యచేశారని, టీని నేతైన తనను అవమానాలకు గురిచేశారని పేర్కొంటూ కన్నీటిపర్యంతమయ్యారు. బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విషయంలో తానెప్పుడూ వెనకాడబోనని స్పష్టంచేశారు. తనకు జరుగుతున్న అవమానాలు అన్యాయంపై పలుసార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతోనే రాజీనామా బాట పట్టడం జరిగిందని వివరించారు.

## వారం - వర్జ్యం

**11-8-2022 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష
చతుర్దశి ఉ.9-40
ఉత్తరాషాఢ ఉ.6-43; త.శ్రవణం తె.5-09
వర్జ్యం ఉ.10-27 ల 11-56
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని బంధువుల రాక ఆనందదాయకం.

**వృషభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొం టారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. స్వగృహ కోరిక తీరుతుంది.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కన్య:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల విషయంలో జాగ్రత్త.

**తుల:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**ధనుస్సు:** దంపతుల మధ్య మనస్పర్థలు. సామాన్య ధన లాభం.ప్రయాణం వాయిదా.

**మకరం:** అనుకోని ధన లాభ సూచనలు న్నాయి. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 192, పేజీలు : 12 వెల : 6.50

టెన్త్‌లో ఉత్తమ స్కూళ్లకు అవార్డులు

విజయవాడ పోక్సో కోర్టు సంచలన తీర్పు

2లో



## మళ్లీ సిఎంగా నితీష్ ప్రమాణం

### ముఖ్యమంత్రి పీఠంపై ఎనిమిదోసారి

### డిప్యూటీ సిఎంగా తేజస్వియాదవ్

**పాట్నా,ఆగస్టు 10:** జనతాదళ్ యు నేత నితీష్ కుమార్ బుధవారం ముఖ్యమంత్రిగా ఎనిమిదో సారి ప్రమాణస్వీకారంచేసారు. ఆర్జెడి అధినేత శాసనసభలో విపక్షనేత తేజస్వియాదవ్ ఇపుడు జెడియుకు మద్దతు పలకడంతో ఆయన కూడా డిప్యూటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గవర్నర్ ఫఘుచౌహాన్ ఇద్దరిచేతా ప్రమాణస్వీకారంచేయించారు. అంతకుముందు 2015లో కూడా ఇద్దరూ ఇదేవిధంగా ప్రమాణ స్వీకారంచేసారు. అయితే 2017లో నితీష్ కుమార్ తెగతెంపులుచేసుకుని బిజెపితో చేతులుకలిపారు. మిగిలిన కేబినెట్ మంత్రులు తర్వాతప్రమాణం చేస్తారని ప్రకటించారు. ఒకటి రెండురోజుల్లోనే మంత్రుల ప్రమాణ స్వీకారంచేస్తారని, ఈనెల 12వ తేదీనుంచి పవిత్రమాసం ఖార్వాన్స్ ప్రారంభం అవుతు న్నందున ఆకాలంలో మంత్రుల ప్రమాణం శాఖల కేటాయింపులుంటాయని ఆర్‌జెడినేత చెప్పారు. మహాకూటమిలోని ఏడుపార్టీల నాయకులు ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు తేజస్వి కుటుంబ సభ్యులు మొత్తం హాజర ≫2

## ఈసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఈసెట్-2022 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను హైయర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి బుధవారం విడుదల చేసారు. జూలై22న ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 37వేల మంది విద్యార్ధులు హాజరయ్యారు. జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో ఈ పరీక్షను నిర్వహిం చారు. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఫలితాల్లో మొత్తం 92.93శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మొత్తం 14 విభాగాల్లో జరగాల్సివుంది. అయితే 11 విభాగాల్లో మాత్రమే నిర్వహించామన్నారు. కొన్ని కోర్సుల్లో ఉన్న సీట్ల కంటే దరఖాస్తులు తక్కువగా రావడంతో పరీక్ష నిర్వహించలేదని తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమో పూర్తిచేసిన విద్యార్ధులు నేరుగా ఇంజినీరింగ్ కోర్సులో రెండవ సంవత్సరంలో చేరడానికి ఈసెట్ పరీక్షలు రాయవలసి ఉంది.



10 క్రస్ట్‌గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

## పొంగుతున్న కృష్ణమ్మ

### 10 క్రస్ట్ గేట్లనుంచి నీరు విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు10,ప్రభాతవార్త:** నల్లమల్ల నడుమ కృష్ణమ్మ పొంగిపోర్లుతూ బిరబిరసాగూతూ నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో శ్రీశైలం జలశయం ఇంజనీర్లు అప్రమత్తంతో క్రస్ట్‌గేట్ల సంఖ్యను పెంచి 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒక్కొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2,77,540 క్యూసెక్కుల నీటిని సాగర్ జలశయంకు తరలిస్తున్నారు. కాగా శ్రీశైలం డ్యాంకు అత్యధిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వాయర్ నీటితో తొనికిసులాడుతుంది. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 1,91,179 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,964 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,56,766 క్యూసెక్కుల నీరు, మొత్తం 3,77,909 క్యూసె ≫2



మంత్రాలయం వద్ద గంగమ్మ ఆలయాన్ని చుట్టేసిన వరదనీరు

## ఉత్తుంగ తుంగభద్ర

### మంత్రాలయంలో ఉధృతంగా వరద

### టిబి డ్యామ్ 33 గేట్లు ఎత్తివేత

**మంత్రాలయం,ఆగస్టు 10,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఆనుకొని ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాం పూర్తిస్థాయిలో నిండింది. తద్వారా టిబి డ్యాం అధికారులు 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇందులో 28 గేట్లు 4 అడుగల ఎత్తువరకు,5 గేట్లను 1 అడుగు ఎత్తువరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం నదిలో సుమారు 1,80,000 క్యూసెక్కుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం సమీపంలో మెట్లకు ఆనుకొని నది నీరు ప్రవహిస్తోంది. నదిలో నీరు అధిక మొత్తంలో ప్రవహిస్తుండడంతో ≫2



## కొత్త సిజెఐ లలిత్

### రాష్ట్రపతి ఆమోదం

### 27న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** భారత 29వ ప్రధా న్యాయ మూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ నియమితు లయ్యారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం ఆయన నియామకాన్ని ఆమోదిస్తూ నోటిఫికేషన్ వెలువరించారు. ఈనెల 27వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ఈనెల 26వ తేదీ పదవివిరమణచేస్తున్నారు. రాజ్యాంగంలోని 124వ అధికరణం సెక్షన్‌రెండుప్రకారం తమనకున్న అధికారాలతో జస్టిస్ ఉదయ్ ఉమేష్‌లలిత్‌ను భారతప్రధాన న్యాయమూర్తిగా నియమించేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. కొత్త సిజెఐ ఈనెల 27వ తేదీ బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడిం చింది. అయితే లలిత్‌కు కేవలం మూడునెలలకంటే తక్కువకాలమే పదవీకాలంఉంది. నవంబరు ఎనిమి దవ తేదీనాటికి ఆయన 65ఏళ్లవయసుకు వస్తారు. దీనితో ఆయన పదవీకాలం కూడా ముగుస్తుంది.

# సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక నిధి

### జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు విధిగా సంక్షేమ హస్టళ్లు సందర్శించాలి

### విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై వైద్యాధికారులు తరచు పరీక్షలు నిర్వహించాలి

### బిసీ, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లపై స్వయంగా పరిశీలన చేయించాలి

### హాస్టళ్ల డైట్,నిర్వాహణ చార్జీలు పెంచేందుకు ప్రతిపాదనలను రూపొందించాలి: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ హస్టళ్ల నిర్వాహణకు ప్రత్యేకంగా నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హస్టళ్లలన్నింటితో పాటు గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏడాదిలోగా యుద్ధ ప్రతిపాదికన సకల సదుపాయాలతో తీర్చిదిద్దాలన్నారు. మన బడి. నాడు, నేడులో సంక్షేమ హస్టళ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. సంక్షేమ వసతి గృహాల నిర్వాహణ ఖర్చులు,డైట్ చార్జీలను పెంచనున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదలను రూపొందించాలన్నారు. హస్టల్ విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ప్రతి హస్టల్‌ను నిర్దిష్ట సమయంలో వైద్యాధికారులు సందర్శించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, సమీప విలేజీ క్లినిక్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సిబ్బంది తరచు హస్టల్‌కు వెళ్లి విద్యార్థుల ఆరోగ్యస్థితి గతులను తెలుసుకోవాల న్నారు. అవసరమైన వైద్యం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్లు కచ్చి తంగా ఎప్పటికప్పుడు హస్టళ్లపై సమగ్ర సమాచారాన్ని తీసుకోవాల న్నారు. ఇందుకు సంబంధించి పూర్తి అవగాహన కోసం జిల్లా కలెక్టర్లు ఒక షేడ్యూల్డ్ నిర్ణయించుకుని హస్టళ్లపై ఆకస్మిక దాడులు చేయా లన్నారు. అవసరాన్నిబట్టి హస్టళ్లలో నిద్రచేయాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం, వారి స్థితిగతులను తెలుసుకోవడం చేయాల న్నారు. మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రతినిధులు విధిగా సంక్షేమ హస్టళ్లు, గురుకుల పాఠశాలలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. సంక్షేమ హస్టళ్లకు కొత్తరూపు, సమగ్ర కార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.


సంక్షేమ హస్టళ్లపై తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు. మనం చేయాల్సింది చాలా ఉందన్నారు. హస్టళ్ల అభివృద్ధి పనులను అధికా రులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని సమా వేశంలో అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. దాదాపు 4వేల హస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఈ హస్టళ్ల రూపురేఖలు మార్చాలని సిఎం జగన్ ఆదేశించారు. సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంద న్నారు. బిసీ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. సంక్షేమ హస్టళ్లు కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హస్టళ్లను అభివృద్ధి చేయాలనుకుంటుంది. ఇందుకు సంబంధించి ఎప్పటి కప్పుడు పరిస్థితులను విద్యా, సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ,చేస్తున్నారు. ఆయా హస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారు లను ఆదేశించారు.. అన్ని హస్టళ్లలో నాణ్యమైన ఆహారం, ≫2

## టిడిపికి జి. చిరంజీవి గుడ్‌బై

**మంగళగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి తన పార్టీ పదవికి పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళగిరి ఐబిఎన్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గంజి చిరంజీవి తన రాజీనామా వ్యవహారాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో తనకు సముచిత స్థానం లభించనందునే పార్టీకి పార్టీ పదవికీ రాజీనామా చేస్తున్నట్లు వివరించారు. ఓబిసి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీలో ఎటువంటి న్యాయం తనకు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్టీ తనను పక్కన పెట్టినందునే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓబీసీగా తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిం దని కేవలం 12 ఓట్లతోనే తాను ఓటమి ≫2

## కొత్త భవనంలోనే ఇక పార్లమెంటు సమావేశాలు

9లో



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 59.15 కోట్లు |
| మరణాలు | 64.42 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 16,047 |
| మరణాలు | 54 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 605 |
| మృతులు | 0 |



ఆర్‌అండ్‌ఆర్ ఇప్పించాలని కేంద్ర బృందాన్ని కోరుతున్న శబరి కొత్తగూడెం గ్రామస్తులు

## వరద నష్టం అపారం

### ముంపు ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

### కేంద్ర బృందానికి ఆర్ అండ్ ఆర్ సెగ

### గోదావరి-శబరి నదులకు పోటెత్తిన వరద

**చింతూరు ఆగస్టు 10 ప్రభాతవార్త:** గోదావరి-శబరి వరదముంపు ప్రాంతాల్లో కేంద్రం బృందం బుధవారం పర్యటించింది. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించటం కోసం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందానికి ఆర్ అండ్ ఆర్ ఇప్పించి తమను ఎగువ ప్రాంతాలకు తరలించాలని ముంపు బాధితులు కేంద్ర బృందం ముందు వాపోయారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేయటానికి వచ్చిన ఈ బృందం సభ్యులకు వరద బాధితుల నుండి ఆర్ అండ్ ఆర్ సెగ తగిలింది. ఢిల్లీ నుంచి రాత్రి విశాఖపట్నం చేరుకోని, ఉదయం విశాఖపట్నం నుంచి చింతూరు చేరుకున్న బృందం సభ్యులు చింతూరు ఐటిడిఎలో జిల్లా కలెక్టర్(పాడేరు), ఇతర అధికారులతో సమావేశమై వారి షెడ్యూల్ ప్రకారం వరదముంపు ప్రాంతాల్లో పర్యటించాల్సి ఉండగా గోదావరి,శబరి నదులు ఉప్పొంగటంతో కేంద్ర బృందం పర్యటనను కుదించారు. ఎక్కడికి అక్కడ రోడ్లు నీటమునగటంతో అతి కష్టం మీద చింతూరు ఐటిడిఎ నుంచి బయలుదేరిన బృందం చింతూరు-ఒరిస్సాలను కలిపే యన్.హెచ్.323 కుయుగూరు వైపు వేళ్లే ప్రయత్నం చేయగా రోడ్డు మొత్తం శబరి బ్యాక్‌వాటర్‌తో నీటమునిగింది. అక్కడ వరద ముంపు ఏస్థాయికి చేరింది,లెవల్స్ గురించి జిల్లా కలెక్టర్‌ను నుండి కేంద్ర బృందం అడిగి తెలుసుకుంది. అక్కడ నుండి చట్టి చేరుకోని చట్టి -భద్రాచలం రోడ్డుపై వరదనీరు చేరి యన్.హెచ్.30 మునిగిపోయింది. దాంతో ప్రత్యామ్నాయ రహదారిపై అతికష్టం మీద సాయంత్రం 5గం॥లకు కేంద్ర బృందం కూనవరం మండలం శబరికొత్తగూడెం గ్రామానికి చేరుకుంది.

ఆ గ్రామములో 300 గృహాలు ఉంటె మొత్తం గృహాలన్ని వరద ధాటికి కుప్పకూలీన దృశ్యాలు కేంద్ర బృందానికి కొట్టవచ్చినట్టు కనిపించాయి. వరద బాధితులతో కేంద్రం బృందం, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు మాట్లాడు తుండగానే శబరినదిలోని వరద నీరు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టు తుండటం గమనార్హం. కేంద్రం బృందంతో మాట్లాడిన కూనవరం యంపిపి రంగమ్మ,మరో 8మంది సర్పంచ్‌లు, మాజీ యంపిపి పాయం వెంకయ్యలు తాము తీవ్రంగా నష్టపోయామని, ఇక ఇక్కడ ఉండే పరిస్థితి లేదని, వరదలతో ఎగువన ఉన్న అడవిలో గుడిసెలు వేసుకుంటె అటవిశాఖ నుంచి తమకు ఇబ్బం దులు ఎదురవుతున్నాయని, వ్యవసాయంకూడా చేయటానికి పరిస్థితి అను కూలంగా లేదని,తాము తరలిపోవటమే మార్గంతప్ప వేరే దారి లేదని, ≫2

## ఆ విడియో ఒరిజినల్ కాదు..

### మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండొచ్చు

### అనంతపురం ఎస్పీ పక్కీరప్ప వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో:** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌కు సంబంధించి సోషియల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో ఒరిజినల్‌ది కాదని, మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ జరిగి ఉండవచ్చని అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అనుమానం వ్యక్తం చేశారు. తమకు లభించిన సమాచారం మేరకు సోషియల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియో మొట్ట మొదటి సారిగా ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూపులో ఈ నెల 4వ తేది రాత్రి 2.07 నిమిషాలకు +447443703968 అనే నెంబర్ నుంచి తొలిసారిగా ఆ వీడియోను పోస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ వీడియోకు సంబంధించి బాధితులు ఎవరూ ఎటువంటి ఫిర్యాదు చేయలేదన్నారు. బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా మార్ఫింగ్ చేసి వీడియోలను సోషియల్ మీడియాలో వైరల్ చేసినట్లు ఎంపి అభిమాని అయిన కొనతానపల్లి వెంకటేశ్వరరావు అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 4వ తేదిన ఫిర్యాదు చేశాడని ఎస్పీ తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు 185/2022 సెక్షన్ 67ఎ, 66ఇ, ఆఫ్ ఐటి యాక్ట్ సెక్షన్ 292, 509 ఆఫ్ ఐపిసి కింద కేసు నమోదు చేశామన్నారు. ఇంత వరకు లభించిన సమాచారం మేరకు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో మొట్టమొదటి సారిగా ఐటిడిపి అఫియల్ అనే వాట్సాప్ గ్రూప్ నుంచి పోస్టు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వీడియో పోస్టుచేసిన కొన్ని క్షణాల ముందు ఐటిడిపి అఫిషియల్ అనే వాట్సాప్ గ్రూప్‌లో ముందు పేర్కొన్న నెంబర్‌కు యాడ్ చేసినట్లు ≫2

వార్త

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.

- సెయింట్ అగస్టిన్

# ర్యాగింగ్ భూతాన్ని నిరోధించలేమా?


ర్యాగింగ్‌ను నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పాలకులు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్రభుత్వం ఎంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసినా ఈ జాఢ్యం ఆగకపోగా చాపకిందనీరులా విస్తరిస్తూనే ఉంది. అయితే ఈర్యాగింగ్ కార్యకలాపాలను సాధ్యమైనంతవరకు వెలుగుచూడకుండా అటు కొన్ని యాజమాన్యాలు, ఇటు కొందరు రాజకీయ నాయకులు కూడా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా కాలేజీలో అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం పోగొట్టేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం కేవలం కొందరు విద్యార్థులకారణంగా ప్రాణాంతక వికృత క్రీడగా మారిపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి, సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీల్లో అడుగుపెట్టే విద్యార్థులకు ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలోతాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్న సంఘటనలుకూడా గతంలో ఎన్నోవెలుగు చూశాయి. పాశ్చాత్య సంస్కృతి, విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ఈ ర్యాంగింగ్‌ను సున్నితమనస్కులు తట్టుకోలేక పోతున్నారు. ఆ బాటలోనే గతంలో వరంగల్‌లో ఇద్దరు మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ తర్వాత గాంధీ వైద్యకళాశాలలో కూడా ఒక విద్యార్థి బలవంతపు మరణానికి పాల్పడ్డాడు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే మరిన్ని పసిప్రాణాలు బలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్రమానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను దేశంలోని విశ్వవిద్యాలయాలకు ప్రొఫెషనల్ విద్యాసంస్థలకు లేఖలు రాసింది. 1997లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1975 మార్చి 18నరాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురిచేస్తే ఆరునెలల జైలుశిక్ష, జరిమానాలు, ర్యాగింగ్‌పేర కిడ్నాప్ చేసినా లేదా ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకుడైనా లేదా ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్‌చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి బయటకు పంపడమేకాక వారికి మరొకచోట అడ్మిషన్ ఇవ్వరాదని కూడా చట్టంలో పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. మంత్రులు, అధికారవర్గాలు, ముఖ్యమంత్రితోసహా అందరూ హెచ్చరికలు చేస్తున్నా ఈ రాక్షస క్రీడ కొనసాగుతూనే ఉన్నది. గతనెలలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ పేరుతో కొందరు సీనియర్లు అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. బాధిత విద్యార్థి ఒకరు గత నెల 25న ఢిల్లీలోని యాంటిర్యాగింగ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశాడు. దీనిపై వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులకు ఢిల్లీ నుంచి ఆదేశాలు రావడంతో ఆ మరుసటి రోజే ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ ర్యాగింగ్ జరిగిన విషయం వాస్తవమేనని ధృవీకరిస్తూ ర్యాగింగ్ రాక్షసక్రీడలో మొత్తం ఇరవైమంది పాల్గొన్నట్లు నిర్ధారిస్తూ నివేదిక ఇచ్చింది. కమిటీ నివేదిక ఆధారంగా ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కూడా జూనియర్‌లను వేధిస్తున్న సంఘటన వెలుగు చూసింది. ఇది ప్రిన్సిపాల్ దృష్టికి రావడంతో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇక రకరకాల మనస్తత్వం గల మనుషులు ఉంటారు. కొందరు ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతుంటారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలనుకుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు. కానీ సున్నిత హృదయులు మాత్రం ఏ చిన్నసమస్య ఎదురైనా చిన్న అవమానం జరిగినా తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాలతోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని మరొకరిపై ప్రయోగిస్తే స్వాభిమానంతో ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడరు. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేస్తుందే కానీ త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి జరగడం లేదు. దోషులను రుజువులతోపాటు కోర్టుముందు నిలబెట్టడంలో విఫలమవుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణంగా ప్రత్యక్ష సాక్షులు ఉండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకువచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందువల్ల న్యాయస్థానాల్లో రుజువు కాదనే ధైర్యంతోనే కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. సమగ్రంగా చర్చించి, చట్టాన్ని మరింత సవరించి, ఈ జాడ్యం విద్యార్థుల జీవితాలను కబళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.



ఉడ్రోవిల్సన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### పాఠశాలల క్రమబద్ధీకరణ

ఇంటిపక్కనే పాఠశాల ఉండాలని తల్లిదండ్రులు కోరుకోకూడదని విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యానించడం సమంజసంగా లేదు. పాఠశాలల క్రమబద్ధీకరణ పేరుతో ప్రస్తుతం చేపడుతున్న చర్యలపట్ల పేద, బలహీనవర్గాల్లో తీవ్రవ్యతిరేక ఎదురవుతోంది. ప్రాథమిక పాఠశాల దూరమైతే బలహీనవర్గాల పిల్లలు విద్యకు దూరమైపోతారు. అంటే తరగతుల విలీనం సామాజిక న్యాయానికి తీవ్ర విఘాతం కలిగించడమే అన్నది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం. దూరం పెరగడం మాత్రమే గాక ఆ పాఠశాలకు చేరాలంటే వాగులు, వంకలు, రైల్వే లెవెల్ క్రాసింగులుదాటాల్సి రావడమే లేక జాతీయ రాష్ట్ర రహదారిలో వెళ్లాల్సిన పరిస్థితి వుంటేనో వారిభద్రతకు ముప్పు కలుగుతుంది. పాఠశాలఅందుబాటులో ఉండిపిల్లలకు భద్రత ఉండాలి అన్నది విద్యాహక్కులో ప్రధానసూత్రం. ప్రస్తుత క్రమబద్ధీకరణ చర్యల వలన పాఠశాల దూరమవడంతోపాటు పిల్లల భద్రతకు పెను ముప్పు ఏర్పడుతోంది. కాబట్టి బడ్జెట్, రాబడి అనే అంశం తో సంబంధం లేకుండా పాఠశాలల కొనసాగింపు జరగాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పోలీసులకు కనువిప్పుకావాలి!

నంద్యాల పట్టణంలో రౌడీ షీటర్లు ఓ కానిస్టేబుల్‌ని వెంటపడి దారుణంగా హత్యచేయడం రాష్ట్రంలో అరాచక పరిస్థితికి అద్దంపడుతున్నది. పోలీసులకే రక్షణ లేకపోతే ఒక సామాన్యుల పరిస్థితి ఏమిటో ఊహించుకోలేం. రాజకీయనాయకుల అండతో అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. మహిళల పరిస్థితి మరీదారుణం అని చెప్పాలి. ఇంటి నుంచి బయటకు వెళితే క్షేమంగా తిరిగిరాగలమా అన్న భయంనెలకొంది. ఈ దుస్థితికి కారణం ఎవరు?ఇప్పటికైనా రాష్ట్ర పోలీసు శాఖ ఒత్తిళ్లకు లొంగకుండా చట్టబద్ధంగా పనిచేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అసత్య ఆరోపణలు తగవు!

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎటువంటి అవినీతి, అక్రమాలు చోటు చేసుకోలేదని కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు రాజ్యసభకు తెలియచేశారు. అయితే గత ఎన్నికల ముందు ప్రధాని మోడీ, ఇతర బిజెపి నేతలు అందుకు విరుద్ధంగా గత తెలుగుదేశం ప్రభుత్వంపై నిందలు వేశారు. మోడీ గారుఅయితే చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకుంటున్నారని అభాండాలు వేశారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, వసతిగృహాల్లో అన్నం తిని విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్న సంఘటనలు అధికంగాఉన్నాయి. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. విద్యార్థులు వరుసగా ఏదో ఒకచోట అస్వస్థతకు గురవుతున్నారు. వీటికి అనేక కారణాలు ఉన్నాయి. వంటశాలలు సరిగ్గా లేకపోవడం, తాగునీటి కొరత, శుద్ధిచేసిన జలాలు లేకపోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం కూడా ఒకందుకు కారణం. ఆహారంలో బ్యాక్టీరియా లేదా వైరస్‌లు చేరడం వల్ల ఫుడ్‌పాయిజన్ అవుతుంది. ఒక్కోసారి నిర్లక్ష్యం చేస్తే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిని అరికట్టాలంటే అధికారులు, ఉపాధ్యాయులు వంటచేసే సిబ్బంది అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, భూపాలపల్లిజిల్లా

### సజ్జల తీరు సరికాదు!

పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్ అభ్యంతరకర వీడియోపై నిజాలు నిగ్గు తేల్చాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాష్ట్రడిజిపికి లేఖ రాయగా, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అది సదరు పార్లమెంట్ సభ్యుని ప్రైవేట్ వ్యవహారమని, చర్యలు తీసుకోకపోతే కొంపలేం మునగవని భిన్నమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది ప్రైవేట్ వ్యవహారమైతే మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ లేఖ ఎలా రాస్తారు? సజ్జల గారు ప్రభుత్వ సలహాదారు మాత్రమే! కానీ ఆయన తరుచు మీడియా ముందుకు వచ్చి ప్రతి విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే ఒక రాజ్యాంగేతర శక్తిగా ఆయనే ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లుంది. రాష్ట్ర గవర్నర్ వెంట నే జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాడి రైతులను ఆదుకోవాలి

గ్రామాల్లో వీధికుక్కల బెడద ఎక్కువగా రోజురోజుకు పెరుగుతోంది. పాడి పశువులు, లేగ దూడలు కుక్కలు బారిన పడి మృత్యువాతపడుతున్నాయి. దీంతో పాడి పశువుల, గొర్రెల పెంపకదార్లు ఆర్థికంగా నష్టపోతున్నారు. దూడలు కుక్కల దాడిలో చనిపోవడంతో పశువుల పాలు సక్రమంగా ఇవ్వకపోవడం వలన పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వంస్పందించి పాడిరైతులను ఆదుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువశక్తి అభివృద్ధికి ఆలంబనగా నిలవాలి

*2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసు కుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యో పదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నా యి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడు తున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి.*



సుంకవల్లిసత్తిరాజు

ఎక్కడ యువత అన్ని రంగాల్లో నైపుణ్యత ప్రదర్శించి, తలెత్తుకుని జీవిస్తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది. ఎక్కడ యువత బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూ, నిస్తేజమవుతుందో అక్కడ అభివృద్ధికి స్థానం ఉండదు. నేటి ప్రపంచంలో అనేక దురలవాట్లు యువశక్తిని క్షీణింపచేస్తున్నాయి. ప్రగతిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రస్తుత ప్రపంచం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది. చాలా మంది ప్రజలు విద్య,వైద్య ఆరోగ్య సదుపాయాల వంటి వాటికి దూరంగా ఉన్నారు. ఇదే సందర్భంలో ఉగ్రవాదం,యుద్ధోన్మాదం వంటి సమస్యలు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రపంచ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విషమ సమస్యల నుండి బయటపడాలంటే యువత నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. విద్య,ఉపాధి రంగాలు యువతకు చేరువ కావాలి.యువతలో నిద్రాణమైన సామర్థ్యాన్ని జాగృతం చేసి, అభివృద్ధిలో వారికి కీలక భాగస్వామ్యం కల్పించినప్పుడే ప్రపంచం పురోగామి పథంలో దూసుకుపోతుంది. సాంఘిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో అర్థవంతమైన యువజన భాగస్వామ్యం లేకపోతే ప్రపంచం ముందుకు సాగలేదు. స్వార్థంతో, అవినీతితో, యుద్ధోన్మాదంతో, హింసతో, అంటువ్యాధులతో అస్తవ్యస్తంగా తయారైన ప్రపంచాన్ని పునర్నిర్మించవలసిన తరుణం ఆసన్నమైంది. ప్రపంచ పునర్నిర్మాణం యువశక్తిపైనే ఆధారపడి ఉంది. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశంలోని యువత రూపంలో నిక్షిప్తమైన మానవ వనరులపైనే ఆధారపడి ఉంటుంది. యువశక్తి పురోభివృద్ధికి పునాది. యువజనమే నిజమైన ధనం,యువబలమే భవితకు వరం. యువగళమే ప్రపంచ సౌభాగ్యానికి సోపానం. యువతగళం, రచయితకలం సమాజానికి ఒక వరం. యువగొంతు మూగబోతే చరిత్రకు అర్థంశూన్యం.యువత సన్మార్గపంథాలో పయనించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రగతికి, శాంతి, సుస్థిరతలకు పట్టుగొమ్మలు యువతీయువకులు. యువత ఆలోచనలు సమాజ నిర్మాణానికితోడ్పాటును అందించగలవు. యువశక్తి సక్రమంగా వినియోగపడకపోతే జరిగే అనర్థాలు వర్ణనాతీతం. అందుకే యువశక్తి నిర్మాణాత్మకంగా ఉపయోగపడాలి. యవ్వన దశ సజావుగా ఉండాలంటే బాల్యమే అందుకు ఆలంబన. మొక్కై వంగనిది మ్రానై వంగదు అన్నట్టుగా బాల్యదశలోనే సక్రమ పెంపకం అవసరం. యవ్వనం నిర్దిష్ట లక్ష్యాలతో ఆలోచనా భరితంగా ఉండాలే కాని ఆవేశపూరితంగా ఉండరాదు. యవ్వనదశలో వచ్చే మార్పులను గమనించి పరిపక్వతతో కూడిన ఆలోచనలు అలవరచుకోవాలి. యుక్తవయసు అనేది మానసిక భావోద్వేగాల సమాహారం. ఉన్నతస్థితిలోకి తీసుకురావాలన్నా, అధఃపాతాళానికి గెంటాలన్నా ఈ వయసులో వచ్చే విభిన్నమైన ఆలోచనలే మూలకారణం. ఈ కీలకమైన దశలోనే సకారాత్మక దృక్పథంతో యువత ఆలోచనలు వికసించాలి. ఉన్నత లక్ష్యాల సాధనకు వినియోగించుకోవాలి. మానవ పరివర్తనాక్రమంలో అతిముఖ్యమైన యవ్వన దశను విస్మరించరాదు. నిర్లక్ష్యం చేయరాదు. మానవ జీవితంలో ఏదైనా సాధించాలన్నా 25-30 సంవత్సరాల ప్రాయం అత్యంత కీలకమైనది. సత్ప్రవర్తన వలనే సమాజ వికాసం సాధ్యం. యువదశలోనే మానసిక ప్రకోపాలను నియంత్రించుకుని, బాధ్యతాయుతంగా మెలగవలసిన అవశ్యకత యువతపైనే, తల్లితండ్రులపైన ఎంతైనా ఉంది. యుక్తవయసులో యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం కోల్పోయి, తప్పుదారిపడితే సమాజం తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుంది. యువత మద్యం, మాదకద్రవ్యాలకు లోనుకావడం, విశృంఖల లైంగిక వాంఛలకోసం, విలాసాల కోసం అనైతికమైన పద్ధతుల్లోకి నెట్టబడడం, అసాంఘిక కార్యకలాపాలవైపు ప్రేరేపించబడడం వలన యువశక్తి నిర్వీర్యమై, విధ్వంస కార్యకలాపాలకు వెన్నుదన్నుగా మారుతున్నది. నిర్మాణాత్మకంగా ఉపయోగపడవలసిన యువత దురలవాట్లకులోనై, సమాజానికి భారంగా



మారడం దురదృష్టకరం. యువత తమ బాధ్యతను విస్మరించినప్పుడు, మానవ వనరులన్నీ నిరుపయోగమే కదా. వ్యసనాల్లో యువతరం తేలియాడితే ఏ దేశ గతిఅయినా, ప్రగతి అయినా అధోగతే. హద్దులు లేని ఆవేశాలతో, అవధులు లేని ఆనందాలతో అనైతికత్వం వైపు పరుగెడుతున్న యువత భవిత అడవి కాచిన వెన్నెల మాత్రమే కాగలదు. యువవాణి చరవాణి చెంత సాష్టాంగపడితే చైతన్యం మూగవోయి,శూన్యాకాశంలో నిద్దురపోదా? యువతేజం నిస్తేజమై విలపించదా? యువత గళం మద్యం గ్లాసుల శబ్దాల మధ్య చిందేస్తే, చైతన్యం క్షీణించిన సమాజం చేష్టలుడిగిన చోద్యం చూడక తప్పుతుందా? అవినీతి, అరాచకాల నడుమ అనునిత్యం సంఘర్షణ పడలేక యువత అరాచకాలవైపు పరుగెడితే ప్రగతిరథం ముందుకు కదులుతుందా? కాబట్టి యువత ఆలోచనలు సక్రమ దిశలోసాగాలి. పరిపక్వతతో యోచన చేయాలి. దూరదృష్టితో తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకుసాగాలి. యువత సమస్యలను పరిష్కరించడం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై యువతకు అవగాహన కలిగించి, ప్రపంచ నిర్మాణం వైపు యువతను కార్యోన్ముఖులను చేసి, పోరాడే బాధ్యతలను అప్పగించి, ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించడం, న్యాయ సంబంధమైన, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సంబంధమైన అంశాల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రపంచాన్ని పురోగమనంవైపు పయనించే విధంగా మార్గనిర్దేశనం చేసి, ప్రగతికి బాటలు వేయడమే అంతర్జాతీయ యువదినోత్సవం ముఖ్యోద్దేశం.నేడుప్రపంచం అనేకమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం,ఆర్థిక అసమానతలు, లింగవివక్షత వంటి సమస్యలతోపాటు ఉగ్రవాదం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, హింస,శ్రమదోపిడీ, అత్యాచారాలు, అవినీతి, బాలకార్మిక వ్యవస్థ, లైంగిక హింస వంటివి మాత్రమే కాకుండా సామాన్య ప్రజలకు కావలసిన కూడు,గూడు, గుడ్డ, విద్య,వైద్యం, ఆరోగ్యం వంటి సమస్యలు కోకొల్లలుగా అగుపిస్తున్నాయి. పల్లెల్లో ఈనాటికీ పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి సమస్య వంటి ఎన్నో సమస్యలు తాండవిస్తున్నాయి. చాలా దేశాలు తీవ్రవాద సమస్యతో బెంబేలెత్తిపోతున్నాయి. సామ్రాజ్యవాద శక్తులు బలహీనదేశాలను కబళించడానికి ప్రయత్నిస్తున్నాయి. పొరుగుదేశాల అవసరాలను ఆసరాగా చేసుకుని, ఇతర దేశాల్లో ఉగ్రవాదానికి సహకరిస్తున్నాయి. అనునిత్యం ప్రజలు పేదరికంతో బతకలేక నానా అవస్థలు పడుతుంటే ఇదే అదనుగా భావించి కొన్ని దుష్టశక్తులు యువతలోని బలహీనతలను తమకు అనుకూలంగా మలచుకుని, వారిని వివిధ రకాల మాఫియా విషవలయాల్లోకి మళ్లించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. యువశక్తి నిర్మాణానికి కాకుండా, విధ్వంసానికి వినియోగపడితే మానవ మనుగడే దుర్లభం. 1999లో ఐక్యరాజ్యసమితి యువత కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 2020 నుండి ప్రతీ సంవత్సరం ఆగస్టు 12వ తేదీని అంతర్జాతీయ యువదినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రపంచం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లను పరిష్కరించి, స్థానికంగా, జాతీయంగాను,అంతర్జాతీయంగాను, యువతను ప్రభావితం చేసి, చైతన్యం నింపి, వారి ప్రాధాన్యతను పెంచి, యువతను ఆయా సమస్యల పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వాములను చేయడానికి ఐ.రా.స నిర్ణయించింది. యువవాణిని, యువశక్తి అవశ్యకతను యువకుల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనాన్ని, యువ ప్రాధాన్యతను గుర్తిస్తూ, యువజనదినోత్సవం జరుపుకోవడం పరిపాటి. ప్రపంచవ్యాప్తంగా యువత సమస్యలను పరిష్కరించి, యువత ద్వారా నూతన ప్రపంచ నిర్మాణానికి కార్యాచరణ ప్రకటించి, గత రెండు దశాబ్దాలుగా ఐ.రా.స నేతృత్వంలో అంతర్జాతీయ యువదినోత్సవాలు జరుపుతున్నాయి. ఇప్పటివరకు నిర్వహించిన యువదినోత్సవాలు అనుకున్నంత సఫలం కాలేదు. 2030 నాటికి సాంఘిక న్యాయం, శాంతిస్థాపన, విద్యను యువతకు అందించడం వంటి లక్ష్యాలతో ఐ.రా.స ముందుకు సాగుతున్నది. ప్రస్తుత ప్రపంచం అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటున్నది. ప్రజలు సక్రమంగా జీవించడానికి కనీస వసతులు కరవైనాయి. విద్య,వైద్య, ఆరోగ్య రంగాలు సంకట స్థితిలో ఉన్నాయి. విద్యాధిక యువత కొలువులు లేక నిష్క్రియాపరత్వంలో కొట్టుమిట్టాడుతున్నది. అవినీతితో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారిపోయాయి. కాసుల మోతలేకపోతే కార్యాచరణ సాగని దైన్యస్థితి ఏర్పడింది. అన్ని వ్యవస్థలు స్వార్థంతో నిండిపోయాయి. 2030వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా చేసుకుని, యువతకు తాము సాధించవలసిన నిర్దిష్ట లక్ష్యాలపై కర్తవ్యోపదేశం చేయాలి. యువభాగస్వామ్యం ప్రపంచ మనుగడకు ఆయువు పట్టు. యువతను విస్మరిస్తే భవిత ప్రశ్నార్థకం. ప్రతీ యేటా ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవాలు జరుగుతున్నాయి.ఎన్నో సందేశసారాంశాలు ప్రపంచ యువతకు అందించబడుతున్నాయి.అయినప్పటికీ యువతలో సరైన స్ఫూర్తిని రగిలించడంలో వైఫల్యం చెందుతున్నాం. యువతను జాగృతం చేయాలి. ●

# ప్రభుత్వ వైద్యంపై అవగాహన పెంచాలి

చిటుకుల మైసారెడ్డి

ఒకప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల అంటే భయం వేసేది. అక్కడ సౌకర్యాలు లేక డాక్టర్‌లు పట్టించుకోక సిబ్బంది దురుసు ప్రవర్తనతో ప్రజలు ఇబ్బందిపడేవారు. కాన్పు కోసం ఆస్పత్రికి వెళితే కనీస సౌకర్యాలు లేక గర్భిణులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఎంతో మంది బాలింతలు, పుట్టిన పసిగుడ్డులు మరణించిన సంఘటనలు కోకొల్లలు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనేవిధంగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు ఉన్నా అక్కడికి వెళ్లాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చేది. ప్రాణాలతో ఇంటికి తిరిగి వస్తామో లేమో అన్న అనుమానం ఉండేది. ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో తెలంగాణ వైద్య రంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ప్రసవాల కోసం మహిళలు ప్రభుత్వ ఆస్పత్రులకే వచ్చేలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నాణ్యమైన వైద్యం అందిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు పోవాలంటే భయం ఉండేది. నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనే సామెత. కానీ నేడు సర్కారీ దవాఖానాలోనే పురుడు పోసుకుంటా అని గర్భిణులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పిహెచ్‌సి నుండి



మండల, జిల్లా ఆస్పత్రులతోపాటు రాష్ట్రస్థాయి వరకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య విధానం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఆస్పత్రిలో అన్ని పరికరాలు, మందులు, పరీక్షలు చేసే ల్యాబొరేటరీలు ఏర్పాటు చేశారు. సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ అయ్యేవరకు గర్భిణులకు అన్నిరకాల వైద్య సేవలు అందిస్తున్నారు. కెసిఆర్ కిట్ వల్ల బాలింతల, పసిబిడ్డల మరణాలు తగ్గాయి. ఇంకా రెండేళ్లలో కరోనా మహమ్మారి అరికట్టడంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య విధానం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. కెసిఆర్ కిట్ల ద్వారా బ్యాంక్ ఖాతాలలోకి 1176 కోట్ల జమ. 10.49 లక్షల మంది కెసిఆర్ కిట్ అందుకున్నారు. పథకం ప్రారంభం నాటికి 5.55 లక్షల మంది గర్భిణీలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 2020-21 నాటికి ఆ సంఖ్య 6.34లక్షలు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో 2017-18లో 3.88 లక్షలు ప్రసవాలు జరగగా, 2020-21 నాటికి 5.20లక్షలు. ప్రభుత్వఆస్పత్రుల్లో పథకం ప్రారంభమైన ఏడాదికి 2.25లక్షల ప్రసవాలు కాగా,ఈ ఏడాది ఆసంఖ్య 2.77 లక్షలు. 1.23 లక్షల నుండి 1.49లక్షలకు పెరిగిన సాధారణ డెలివరీలు. ఐదేళ్లలో ప్రభుత్వఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య23 లక్షల 773కాగా,ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలసంఖ్య 12లక్షల 82వేల 662 ఉన్నాయి.ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోంది. ●

# స్వాతంత్ర్య సంగ్రామంలో నినాదాల పాత్ర



రుద్రరాజు

మనం పరాయి పాలన నుండి బయటపడటానికిస్వాతంత్ర్య సమర యోధులు చేసిన సంగ్రామం మొత్తం జాతిని అంతా ఏకత్రాటిపైకి తీసుకువచ్చింది. దీనికి మన సమర యోధులు భారతీయులలో ఉత్తేజాన్ని నింపడానికి స్ఫూర్తిదాయకమైన ఎన్నో నినాదాలు తీసుకువచ్చారు. ఆ నినాదాలు భారతీయులలో స్వాతంత్రకాంక్ష రగిలించి దేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలను స్పందింపచేయగలిగాయి. ఈ నినాదాలు వలస పాలకుల హృదయాల్లో భీతిని కలిగించి మాతృభూమిని పరాయి బానిసత్వం నుంచి విముక్తి చేశాయి. భారత స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఉద్యమానికి స్ఫూర్తిని, ప్రేరణను అందించిన శక్తివంతమైన నినాదాలను గుర్తు చేసుకోవడం మన నైతిక కర్తవ్యంగా చెప్పవచ్చు. భారత్ నుంచి బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన ఉద్యమ గర్జన 'క్విట్ ఇండియా' నినాదం భారతీయుల హృదయాల్లో బలంగా నాటుకుపోయిన నినాదం. ఈ నినాదం బ్రిటిష్ పాలకులను భయకంపితుల్ని చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ స్వాతంత్ర్యోద్యమాన్నే ఈ నినాదం ఓ మలుపుతిప్పింది. మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమప్పుడు స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తికలిగించే మంచి నినాదాలను సూచించాల్సిందిగా ఉద్యమకారులను కోరారు. అప్పుడు వారు సూచించిన పలు నినాదాలలో క్విట్ ఇండియా నినాదం గాంధీని బాగా ఆకర్షించింది. ఈ నినాదాన్ని స్వాతంత్ర్యోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లిన ఆ ఉద్యమం నాటికి ముంబై మేయర్‌గా పనిచేస్తున్న 39ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ రూపొందించారు. యూసుఫ్ మెహర్ ఆలీ స్వాతంత్ర్య సమరయోధులు. సోషలిస్టు నాయకుడు. 1942లో బాంబే మేయర్‌గా ఎన్నికయ్యారు. నేషనల్ మిలీషియా,బాంబే యూత్ లీగ్, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఈ మూడు మెహర్ అలీ స్థాపించినవే. అలీ అనేక ఉద్యమాలను నడిపించారు. క్విట్ ఇండియా ఉద్యమంలోనే గాంధీ దేశప్రజలకు ఒక మంత్రాన్ని ఉపదేశిస్తున్నాని, దీన్ని తమ హృదయాల మీద ముద్రించుకోవాలని, ఆ మంత్రాన్నే శ్వాసించాలని అన్నారు. ఆ మంత్రమే డూ ఆర్ డై అంటే ఉద్యమ పోరులో పోరాడండి లేదా చావండి అనే పిలుపు. ఈ పోరాటంలో భారతీయులు స్వేచ్ఛావాయువులు పీలుస్తారని,లేదంటే అదిపొందే క్రమంలో ఆయువు కోల్పోతారని గాంధీ ఉద్వేగంగా ప్రసంగించారు. ఆ ప్రసంగం దేశం నలుమూలలో ప్రజలను జాగరూకం చేసింది. అప్పటి నుంచి క్విట్ ఇండియా, డూ ఆర్ డై రణన్నినాదంగా మారింది. సైమన్ గో బ్యాక్ నినాదం కూడా జనంలోకి చొచ్చుకుపోయింది. ఆనాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వ పాలన మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడం కోసం బ్రిటిష్ పాలకులు సైమన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.అందులో ఒక్క భారతీయుడికి కూడా స్థానం కల్పించలేదు. అందరూ బ్రిటిష్ అధికారులే ఉన్నారు. ఈ సందర్భంలో 1928లో సైమన్ కమిషన్ ముంబై రేవులో దిగినప్పుడు సైమన్ గో బ్యాక్ నినాదాలతో యూసుఫ్ మెహరల్లీ నాయకత్వాన కొంత మంది నిరసన ప్రదర్శన జరిపారు. ఈనినాదాన్ని కూడా మెహరల్లీ సూచించారు. మెహరల్లీ ఆకర్షణీయమైన నినాదాలను రూపొందించడానికే పరిమితం కాకుండా క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు. దేశంలో విభిన్న ప్రాంతాల వారు మతాలు, వర్గాల వారు పలకరించుకోవడంలో సామాజిక నేపథ్యం మాత్రమే కనిపించేది. కానీ జాతీయ భావం వ్యక్తం అయ్యేదికాదు. అయితే స్వాతంత్ర్య సమరంలో ప్రజల మధ్య పలకరింపులలో మాతృభూమికి సంబంధించిన స్పర్శ ఉన్నప్పుడే జాతీయ భావం పెల్లుబుకుతుందని, దానికోసం పరితపిస్తూ జాతీయ భావం ఉట్టిపడేలా ఉండటానికి తీసుకువచ్చిన నినాదమే జైహింద్. భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ఖరారు చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్ వీరోచిత పోరాటంలో ఈ నినాదం జనించింది. మీరు నెత్తురు ఇస్తే, నేను స్వాతంత్ర్యం అందిస్తానుఅంటూ రోమాంచిత ప్రకటన చేసిననేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఈ నినాదానికి స్ఫూర్తి జైహింద్. ఇది ఒక మహోన్నత త్యాగంనుంచి జన్మించిన నినాదం. జైహింద్ నినాదానికి జన్మనిచ్చినది ఆజాద్ హింద్‌ఫౌజ్. అయితే ఈపదాన్ని ఎంపిక చేసిన వారు అబిద్‌హసన్ సేఫ్రానీ. భారతీయులని ఇప్పటికీ కదలిస్తున్న నినాదం జైహింద్.స్వతంత్ర భారతంలో ఈనినాదం ఇవ్వని రాజకీయపక్షం లేదు.పలకని నాయకుడు కూడా దాదాపు కనిపించడు. ఈ ఉపన్యాసం ముగింపులో అయినా వినిపించే మాట జైహింద్. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం వెల్లువై సాగిన జాతీయోద్యమంలో దేశభక్తిని చాటే నినాదం. 'వందేమాతరం'. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా సాగిన వందేమాతరం స్ఫూర్తిదావానలమై భారత ఉపఖండమంతా విస్తరించింది. 'వందేమాతర ఉద్యమం' చరిత్రకెక్కింది. భవిష్యత్ రాజకీయాలకు ఎందరో చరితార్థులను అందించింది వందేమాతరం. బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం.అహింసాయుత భారతస్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది.బాలగంగాధర్ తిలక్ నినాదం కోట్లాదిమందిలో స్వాతంత్ర్యేచ్ఛను రగిలించింది. ఈ నినాదం స్వాతంత్ర్యం నా జన్మహక్కు అది సాధించి తీరుతాను అంటూ భారతీయులలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన నినాదం ఇది. స్వేచ్ఛ కోసం ప్రపంచ మానవాళి చేపట్టిన ఈ ఉద్యమాలకు కూడా ఈ నినాదం తలమానికమైంది అని చెప్పడంలో అతిశయోక్తిలేదు. ఈ నినాదం దేశ ప్రజలను స్వేచ్ఛాస్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ప్రేరేపించడమే కాక, వేలాదిప్రజల హృదయాల్లో దేశంపై ప్రేమను ఉరకలెత్తించింది. భారతీయతే ఆత్మగా స్వరాజ్య ఉద్యమం జరగాలని ఆశించిన మదన్‌మోహన్ మాలవీయ నినాదం 'సత్యమేవ జయతే'.సత్యమేవ జయతే అంటే ఎప్పటికైనా సత్యమే జయిస్తుంది అనిఅర్థం. సత్యమేవ జయతే అనే ఈ ఉపనిషద్‌వాక్యాన్ని పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ప్రస్తావిస్తే,దాన్ని మనం జాతీయ నినాదంగా స్వీకరించాం. ఇది మన జాతీయ చిహ్నం మీద కూడా ఇదే ఉంటుంది. 2918లో భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ పండిట్ మదన్‌మోహన్ మాలవ్యా ఈ నినాదాన్ని నినదించారు. ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ నినాదం 'ఇంక్విలాబ్ జిందాబాద్'. ఇది పలకగానే మనకు భగత్‌సింగ్ గుర్తుకువస్తారు. ఈ నినాదం స్వాతంత్ర్య సమరంలో స్ఫూర్తిదాయక నినాదంగా నిలిచింది. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటే విప్లవం వర్థిల్లాలి అని అర్థం. ఈ నినాదాన్ని ప్రముఖ ఉర్దూకవి, ప్రఖ్యాత స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా హస్రత్ మోహనీ రూపొందించారు. ఇది భగత్‌సింగ్ కు అమితంగా నచ్చింది. అత్యంత ప్రభావవంతమైన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని షహీద్ భగత్‌సింగ్ విస్తృతంగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. భారతీయ యువతలో దేశభక్తి భావనను, స్వాతంత్ర్యేచ్ఛను జాగృతం చేసి సంగ్రామంలో పాల్గొనేవిధంగా ప్రేరేపించింది. ఇవేకాకుండా ఇంకా ఇలాంటి మరెన్నో నినాదాలు స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధానపాత్రే పోషించి మనకు సంపూర్ణ స్వరాజ్యాన్ని అందించాయి. ●

# విద్యార్థి దశ నుండే దేశభక్తి జాతీయభావాలు అలవర్చుకోవాలి

అమరావతి, ఆగస్టు 10, ప్రభాతవార్త : విద్యార్థులు బాల్యం నుండే దేశభక్తి జాతీయ సమతాభావాలు అలవర్చుకోవాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ఆజాద్



కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులంతా సంఘటితంగా జాతీయ జెండాలను చేతపట్టుకుని ర్యాలీల్లో పాల్గొంటూ దేశభక్తిని చాటాలన్నారు. సమాజసేవ చేస్తే దేశానికి సేవచేసినట్లేనని, ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇండ్లపై త్రివర్ణ పతాకాలను ఎగురవేయాలని, మువ్వన్నెల పతాక రెపరెపలతో జాతీయ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దివంగత మాజీ రాష్ట్రపతి వివి గిరి, జాతీయ పతాక రూపకల్పనచేసిన పింగళి వెంకయ్యల చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేముల వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ గంటా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విద్యాసాగర్, శ్రీనివాసరావు, సుధనంద్, కోటేశ్వరరావు, స్వర్ణలత, ఝాన్సీ, వైసిపి నాయకులు చేని కుమారి, ఆవాల భవానిప్రసాదు, సలాది సూరిబాబు, సాంబ, లాహోరి బద్దునాయక్, ఎంపిడిఓ టి జయచంద్రగాంధీ తదితరులు పాల్గొన్నారు.

**అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ**

రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. మండలంలోని ధర్మవరప్పాడుతండలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభానుకు, నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదులకు పలువురు మహిళలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ శాశ్వతమైన బంధాన్ని, ప్రేమ, నమ్మకాలను పెంపొందించేది రాఖీ పండుగ అన్నారు. ఏకత్వ స్ఫూర్తిని, సౌభాతృత్వ భావాలను బలోపేతంచేసే ఈగొప్ప పండుగ సమాజంలో మహిళ రక్షణకు వారి సంక్షేమానికి బాటలు వేసేదిగా ఉండాలనే సంకల్పం విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.

గుంటూరు వార్త





బుధవారం పరిశ్రమలు, ఎపిఐఐసి, వ్యవసాయ , ఉద్యానశాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# తెదేపాకు గంజి చిరంజీవి గుడ్‌బై

## పార్టీలో పదవికి, సభ్యత్వానికి రాజీనామా

మంగళగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి తన పార్టీ పదవికి పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు

--పార్టీలో సముచిత స్థానం లేకనే ..
--బిసిగా నాకు తెదేపాలో ఎటువంటి న్యాయం జరగలేదు.
--పార్టీ నన్ను పక్కన పెట్టింది.--నన్ను ఎమ్మెల్యేగా ఓడించిన వారే. నియోజకవర్గంలో చక్రం తిప్పుతున్నారు.
--భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తా
--భావోద్వేగానికి గురై గంజి చిరంజీవి కంటతడి

ప్రకటించారు. మంగళగిరి ఐబిఎన్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గంజి చిరంజీవి తన రాజీనామా వ్యవహారాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో తనకు సముచిత స్థానం లభించనందునే పార్టీకి పార్టీ పదవికీ రాజీనామా చేస్తున్నట్లు వివరించారు. ఓబిసి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీలో ఎటువంటి న్యాయం తనకు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్టీ



తనను పక్కన పెట్టినందునే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓబీసీగా తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిందని కేవలం 12ఓట్లతోనే తాను ఓటమిపాలయ్యానని అన్నారు. తనను ఓడించిన వారే ప్రస్తుతం పార్టీలో చక్రం తిప్పుతున్నారని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. పార్టీలో కొందరు తనను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజల నుంచి తనను దూరం చేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా తాను 24గంటలు ప్రజలకోసం పార్టీకోసం పనిచేశానని చెప్పుకొచ్చారు. టిడిపిలో కొందరు నాయకులు తనను మానసికంగా హత్యచేశారని బిసి నేతనైన తనను అవమానాలకు గురిచేశారని పేర్కొంటూ కన్నీటిపర్యంతమయ్యారు. బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే విషయంలో తానెప్పుడూ వెనకాడబోనని స్పష్టంచేశారు. తనకు జరుగుతున్న అవమానాలు అన్యాయంపై పలుసార్లు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోవడంతోనే రాజీనామా బాట పట్టడం జరిగిందని వివరించారు.

# మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా 'స్త్రీశక్తి'

మంగళగిరి, ఆగస్టు 10, ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి టిడిపి కార్యాలయం ఎంఎస్‌ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో టైలరింగ్, బ్యూటిషియన్

--45రోజుల శిక్షణ పూర్తిచేసుకున్న మొదటి బ్యాచ్
--టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లు అందజేత
--స్వయం ఉపాధి కోసం ఉచితంగా టైలరింగ్ మెషిన్లు పంపిణీ
--ప్రోత్సాహం, అవకాశం కల్పిస్తే మహిళల ఎదుగుదలకు ఆకాశమే హద్దు: తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్

కోర్సులు ఉచితంగా అందించారు. 45రోజుల పాటు మొదటి బ్యాచ్‌లో 70మంది మహిళలు శిక్షణ పూర్తిచేసుకున్నారు. 30మంది టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందగా 40మంది బ్యూటిషీయన్ కోర్సులో శిక్షణ పొందారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. వారి స్వయం ఉపాధి కోసం ఉచితంగా టైలరింగ్ మెషిన్లు అందజేశారు. తమకాళ్ళపై తాము నిలబడేందుకు నారా



లోకేష్ ఇస్తున్న సహకారం ఎప్పటికీ మర్చిపోలేమని మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. 45రోజుల పాటు నిపుణులు ఇచ్చిన శిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలు అన్నారు. స్వయం ఉపాధి కోసం లోకేష్ ఉచితంగా అందజేసిన టైలరింగ్ మెషిన్లు తమకు జీవనాధారంగా ఉంటాయని వారు అన్నారు. మొదటి బ్యాచ్ విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళలకు అవకాశాలు, సహకారం అందిస్తే ఆకాశమేహద్దుగా దూసుకుపోతారని లోకేష్ అన్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం శక్తిపై ఆధారపడి జీవించే విధంగా మహిళలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే స్త్రీశక్తి కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత మంది మహిళలకు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు నేర్చుకోవ దానికి నియోజకవర్గంలోని మహిళల నుంచి విశేష స్పందన లభిస్తుందని రెండో బ్యాచ్ శిక్షణ కూడా ప్రారంభమైందని లోకేష్ అన్నారు. వివిధ విభిన్నమైన కోర్సులలో మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా అందరికి స్వయం ఉపాధి కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంతపెద్ద ఎత్తున విజయవంతం చేయడం, మహిళలో అవగాహన కల్పించడంలో సహకరిస్తున్న మహిళా మిత్ర సభ్యులు, నియోజకవర్గం టిడిపినేతలు, కార్యకర్తలను లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. వివిధ కోర్సుల్లో శిక్షణ అందించడం, సంబంధించిన పనిముట్లు అందజేయడం ఒక ఎత్తు అయితే వారంతా వారి కాళ్ళపై వాళ్ళు నిలబడేలా సహకారం అందించడం మరో ఎత్తని లోకేష్ అభిప్రాయపడ్డారు. శిక్షణ పొందిన వారికి వివిధ సంస్థలతో మాట్లాడి జాబ్ వర్క్ ఇప్పిస్తే బాగుంటుందని కొంతమంది సలహా ఇచ్చారు. దానిపై దృష్టిపెట్టామని లోకేష్ అన్నారు. బ్యూటిషియన్ కోర్సులు పూర్తిచేసి త్వరలోనే వృత్తి ప్రారంభించే వారికి కిట్స్ కూడా అందజేస్తామని లోకేష్ అన్నారు. టిడిపి ముఖ్యనేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# ముగిసిన షూటింగ్ పోటీలు

విజయవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి 22వ షూటింగ్ పోటీలను బుధవారం హైదరాబాద్‌లో ముగించారు. గచ్చిబౌలిలోని ఎస్‌ఎటిఎస్ లో జరిగిన ఈ పోటీల్లో 114 విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలకు చెందిన 350 మంది షూటర్లు పాల్గొన్నారు. ఈ పోటీ విజేతలకు




రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు సలలిత్ తొట్టెంపూడి, ప్రధాన కార్యదర్శి డి రాజకుమార్, కోశాధికారి ఎన్ దేవరాజ్‌లు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా సలలిత్ మాట్లాడుతూ ఆటగాళ్ళంతా మరిన్ని మెడల్స్ దేశానికి తీసుకొస్తారని ఆకాంక్షించారు. కొవ్వూరు సుర్యతేజారెడ్డి 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ లో బంగారు పతకం, పురుషుల వ్యక్తిగత విభాగంలో, 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో రజతాన్ని ఆయన సాధించారు. జూనియర్ మహిళల విభాగంలో 10 మీటర్ల ఓపెన్ సైట్ ఎయిర్ రైఫిల్‌లో రాచకొండ గాయత్రి రజతం, యూత్ మహిళల విభాగంలో కాంస్యాన్ని ఆమె గెలుచుకున్నారు.

# మాజీ రాష్ట్రపతి వివి గిరికి పోలీసుల ఘననివాళి

అమరావతి, ఆగస్టు 10, ప్రభాతవార్త : దేశానికి నాల్గవ రాష్ట్రపతిగా పనిచేసిన దివంగత వివి గిరి జయంతి సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐ పుల్లా చంద్రశేఖర్, పట్టణ ఎస్ఐ బివి రామారావు, ఏఎస్ఐ శంకర్‌బాబు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, మహిళా కానిస్టేబుళ్ళులు కూడా పాల్గొని రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవలను మననం చేశారు. అంతిమంగా శ్రద్ధంజలి ఘటించారు.






# కామన్వెల్త్ క్రీడల విజేతలకు అభినందన

గుంటూరు కల్చరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త : కామన్వెల్త్ క్రీడల్లో భారతీయ క్రీడాకారుల ప్రతిభ ప్రశంసనీయమని అవగాహన సంస్థ సభ్యులు ప్రకటించారరు. .22 స్వర్ణపతకాలు, 16రజతాలు, 23కాంస్య పతకాలను భారతీయ క్రీడాకారులు సాధించడానికి వారి పట్టుదల, కృషితోపాటు కోచ్‌ల మార్గదర్శకాలు కారణమని హర్షం వ్యక్తంచేశారు. .ఒలింపిక్స్‌లోనూ వీరు మరింతగా రాణిస్తారని మరినిన పదకాలు సాధిస్తారని ఆకాక్షించారు..విభిన్న నేపధ్యాలున్న క్రీడాకారులు సాధించిన విజయాలు దేశవాసులను అబ్బురపరిచిందని పేర్కొన్నారు. తెలుగు తేజాలు పి.వి. సింధూ, సాత్విక్, కిడాంబి శ్రీకాంత్, నిఖిత్ జరిన్, హుస్సాముదీ ్దన్, ఆకుల శ్రీజలు పతకాలు అందుకుని అభిమానులను విశేషంగా అలరించారని, వచ్చే ఏడాది చైనాలో జరిగే ఆసియాడ్‌కు మరింత సమర్ ్థవంతంగా సన్నద్దమవా ్వలని అవగాహన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# తెలుగువారి వెలుగు సంతకం వెంకయ్యనాయుడు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త : తెలుగువారి వెలుగు సంతకం, తెలుగు అక్షరానికి నిండుదనం, తెలుగు సాంప్రదాయానికి నిలువెత్తు రూపం ముప్పవరపు వెంకయ్యనాయుడు అని అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా ప్రశంసించారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేస్తున్న సందర ్భంగా సంస్థ సభ్యులు వెంకయ్యనాయుడు ఇన్నాళ్ళుగా చేసి, చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోపుట్టి విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ప్రారంభమైన ఆయన ప్రస్థానం బిజేపి జాతీయ అధ్యక్షస్థా ్థయి, తుదకు ఉపరాష్ట్రపతిగా శిఖరాగ్రానికి చేరి తెలుగు ఖ్యాతిని ప్రపంచ నలుదిశలా వ్యాపింప చేశారన్నారు. ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు కోట్లాది తెలుగువారందరికీ గర్వకారణమని వివిధ విషయాలపై లోతైన పరిజ్ఞానంతో వెంకయ్యనాయుడు చేసిన ప్రసంగాలు తెలుగు రాష్ట్రాల ప్రజలనే కాకుండా దేశవ్యాప్తంగా ఎంతోమందిని ప్రభావితం చేశాయన్నారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, జమదగి ్న, న్యాయవాది ఎ.హరి, మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.







## 14వ వార్డులో ఇంటింటికి మన ప్రభుత్వం

**తెనాలి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. పట్టణ 14వ వార్డులో బుధవారం నిర్వహించిన ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.



వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

## ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌సమావేశాల్లో ఆమోదించాలి

**తెనాలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిలకా కిరణ్‌మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక



బిజెపి జాతీయ కార్యదర్శి సునీల్ ధియోధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

కొత్తపేటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలకు బుధవారం స్థానిక టిడిపి, బిజెపి నేతలు సంఘీభావం తెలిపారు. బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలో తలపెట్టిన ర్యాలీలో పాల్గొన్న యువమోర్చా జాతీయ కార్యదర్శి సునీల్ ధియోదర్‌ను కలిసి ఎంఆర్‌పిఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొనా న్నరు.

## క్విట్‌ఇండియా ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**తెనాలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** క్విట్‌ఇండియా ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎన్‌సిసి అధికారి బెల్లంకొండ వెంకట్ పిలుపునిచ్చారు. ఈనెల 12న జరిగే క్విట్



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సిసి విద్యార్థులు

ఇండియా ర్యాలీలో భాగంగా బుధవారం పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఎన్‌సిసి విద్యార్థులు స్థానిక గాంధీచౌక్ నుంచి రణరంగ్ చౌక్ వరకు కవాతు నిర్వహించారు. క్విట్ ఇండియా మహోత్సవాలలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు ఎన్‌సిసి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

**తెనాలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** పట్టణ, పరిసర గ్రామాల్లోని రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట్రావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందివ్వాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి పలు ఆదేశాలను జారీ చేశారు. ఎక్కడా ఎరువుల కొరత సృష్టించవద్దని ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని స్పష్టం చేశారు. తనిఖీలలో మండల వ్యవసాయాధికారి జి ప్రేమ్‌సాగర్, ఎఇఒ మోహన్ తదితరులున్నారు.



## దొంగతనం కేసులో 9 మంది ముద్దాయిలు అరెస్ట్

### -రూ.8.5లక్షల నగదు, బంగారు వస్తువులు, కార్లు, స్వాధీనం -డిఎస్పీ కె స్రవంతిరాయ్

**తెనాలి, ఆగస్టు 10, ప్రభాతవార్త:**
దొంగతనం కేసులో 9 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి అపహరించిన నగదు, బంగారు వస్తువులు, కార్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ కె స్రవంతిరాయ్ తెలిపారు. డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ స్రవంతిరాయ్

ముద్దాయిలను అరెస్ట్ చూపి నేరానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొల్లిపర గ్రామానికి చెందిన భీమవరపు మీనాకుమారి ఇంట్లో జులై 20వ తేదీ గుర్తుతెలియని దుండగులు చొరబడి రూ.10లక్షల నగదు, బంగారు నక్లెస్, చెవిదిద్దులు, అపహరించుకువెళ్ళినట్లు తెలియజేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కొల్లిపర పోలీసులు దొంగతనం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి జరిగిన నేరాన్ని నిగ్గుతేల్చినట్లు వివరించారు. కొల్లిపర గ్రామానికి చెందిన ఆర్‌టిసి డ్రైవర్ షేక్‌అప్సర్‌బాబు, మీనాకుమారి ఇంట్లో నగదు ఉందన్న విషయాన్ని గమనించి పథకం ప్రకారం మరో 8 మంది ముద్దాయిలతో కలిసి 20వ తేదీ అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించి నగదు, బంగారం, ఆపహరించినట్లు తెలిపారు. నేరానికి ప్రధాన కారకుడైన అప్సర్‌బాబు 20వ తేదీకి ముందు మీనాకుమారి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించి 9 మంది నిందితులు రెండు అద్దెకార్లలో గ్రామానికి వచ్చి నేరానికి పాల్పడినట్లు వెల్లడించారు. జరిగిన నేరాన్ని ప్రత్యేక బృందాలద్వారా వెలికితీసి నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.8.5లక్షల నగదు, రెండు కార్లు, బంగారు వస్తువులు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈజీ మని కోసం అప్సర్‌బాబు నేరస్థులతో పథకం రచించి ఈ దొంగతనానికి పాల్పడినట్లు తెలియజేశారు. ముద్దాయిలలో ఇద్దరు తెలంగాణాకు చెందినవారు కాగా మిగిలినవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలు ప్రాంతాల వ్యక్తులుగా వివరించారు. ఈ కేసులో అతి చాకచక్యంగా వ్యవహరించిన సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ రవీంద్రారెడ్డి, ఇతర సిబ్బందిని అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు -ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:**
అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపాదేనన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చిన ఘనత కూడా జగన్‌దేనన్నారు. గత ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చలేక చేతులెత్తేశారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ రంగాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ మేరకు చేరాయో తెలుసుకొనేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్హులై ఉండి పథకాలు అందకపోతే మళ్ళీ దరఖాస్తు చేసుకొంటే పరిశీలన చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేకపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధారాణి, దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, సర్పంచి పెరికల సుధ, పెరికల కృష్ణమోహన్, రుద్రపాటి ఆదిశేషు, భవనం వంశీ, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, వెంకట సుబ్బారావు, ఆకుల రామమోహన్, చుండూరు వీరయ్య, సిద్దంశెట్టి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను గడప గడపకు తిరిగి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**రేపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49వ ఆవిర్భావం సందర్భంగా యుటిఎఫ్ పట్టణ, మండల ఆధ్వర్యంలో యుటిఎఫ్ జెండాను మండల అధ్యక్షుడు సిహెచ్ రాజభూషణం, జాతీయ జెండాను సీనియర్ నాయకుడు గాదె సుబ్రహ్మణ్యంలు స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎంవి సుబ్రహ్మణ్యం, జి వెంకయ్య, సీనియర్ నాయకులు కె సాయిప్రసాద్, జి రవీంద్ర, ఎన్ శివశంకర్, సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు మణిలాల్, యుటిఎఫ్ మండల కార్యదర్శి వి సుబ్బారావులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆజాదికా గౌరవ యాత్ర

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** బ్రిటీష్ పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకై రెండు వందల సంవత్సరాలపాటు అనేక పోరాటాలు చేసి బ్రిటీష్ సామ్రాజ్యవాదపు పునాదుల్ని పెకిలించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి అన్నారు. పట్టణంలో ఆజాదికా గౌరవ యాత్రలో భాగంగా బుధవారం




ఆజాదికా గౌరవ యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. భారతీయ జనతాపార్టీ నియంతృత్వ పోకడల నుంచి దేశాన్ని ప్రజలను కాపాడే వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. 75వ సాంతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగింపు సందర్భంగా ఆజాదికా గౌరవ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక రకాల పన్నులు విధిస్తూ ప్రజల నడ్డి విరిచిందన్నారు. గత ప్రభుత్వాలు సంస్థలను స్థాపిస్తే బిజెపి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రజలంతా ఏకమై మోడి విధానాలను ఎదుర్కోకపోతే భవిష్యత్తుల చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. గాంధీ మందిరం నుంచి ప్రారంభమైన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం, గాంధీబొమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఐలాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు, గాంధేయవాది తన్నీరు సంగమేశ్వరరావు, మద్దిరెడ్డి జగన్మోహనరెడ్డి, జాలాది శోభన్‌కుమార్, కూరపాటి సతీష్, గోలి నాగకుమార్, కుర్రా శ్రీను, చెన్నంశెట్టి సాంబయ్య, కాలేషా, సుభాని, మోజెస్, తదితరులు పాల్గొన్నారు.


## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**నిజాంపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు మణిలాల్ అన్నారు. బుధవారం నిజాంపట్నంలో జరిగిన అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమావేశంలో ఆయన సిడిపిఓకు అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం వండేందుకు ఇచ్చిన గ్యాస్ పొయ్యిలు పాడైపోయాయని, కొత్తవాటిని ఇవ్వాలని కోరారు. రికార్డుల కొనుగోలుకు రూ.300లు ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచేయక రిపేర్లు వస్తున్నాయని వాటి స్థానంలో కొత్త ఫోన్లు ఇవ్వాలని ఆయన సూచించారు . గతేడాది రిటైరైన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు వై మేరిమణి, ఉష, బేబి, రాణి తదితరులుపాల్గొన్నారు.

## తెదేపా అధికారంలోకి తీసుకురావటానికి పోరాటం చేయాలి

### --మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,అగస్టు 10 ప్రభాతవార్త:** టీడీపీని అధికారంలోకి తీసుకు రావటానికి అందరూ కలసికట్టుగా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో వైసీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,భట్టిప్రోలు శ్రీనివాసరావులను,కొందరు ఇతర పార్టీ నేతలను టీడీపీలోకి ఆహ్వానం పలుకుతూ ఆలపాటి సంప్రదింపులు జరిపారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గోవర్ధనరెడ్డి,శ్రీనివాసరావులు ఈ నెల 18వ తేదీన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలోకి చేరబోతున్నట్లు తెలియజేసారు.వైసీపీ ప్రభుత్వంలో ఏవరికీ న్యాయం జరగటం లేదన్నారు.వైసీపీ పాలనలో రైతుకూలీలు,కౌలు రైతులు, వ్యాపారస్తులు,విద్యార్థులు, మహిళలు ఎవరూ కూడా ఆనందంగా లేరన్నారు.రాష్ట్రాభివృద్ధి మాత్రం కుంటుపడిందని విమర్శించారు.వైసీపీ మాటలు ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదన్నారు.ఈ ప్రభుత్వం వలన అందరూ నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేసి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు.సమావేశంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా సాంబిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు బొమ్ము వెంకట్రామిరెడ్డి,భీమవరపు వేణుగోపాలరెడ్డి,కొల్లి కోటిరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,వుయ్యూరు వెంకటరెడ్డి,బొంతు చంద్రిక,నక్కా సంసోను,ఆరే శేఖర్,కోటా మార్కండేయులు,చిమటా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

## 12న శంకరమఠంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలు

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన శ్రావణ పౌర్ణమి(జంధ్యాల పౌర్ణమి) సందర్భంగా శంకరమఠ సన్నిధిలోని గాయత్రీ దేవతా సన్నిధిలో సంకల్ప పూర్వక నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్‌ఎస్‌వి ప్రసాద్ తెలిపారు. యజ్ఞోపవీత ధారణలో పాల్గొనేవారు ఆచమన పాత్రతో ఉదయం ఏడు గంటల నుంచి 9గంటల లోపల శంకరమఠమునకు రావాల్సినదిగా కోరారు. యజ్ఞోపవీత ధారణకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ప్రసాద్ కోరారు నూలుతో ఒడికిన యజ్ఞోపవీతములు ఉచితముగా ఇవ్వబడుతుందని చెప్పారు.

## దేశాభివృద్ధి బిజెపికే సాధ్యం

### - బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కేతినేని

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:**
దేశాభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని భారతీయ జనతాపార్టీకే సాధ్యమని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కేతినేని సురేంద్రమోహన్ అన్నారు. యువ మోర్చా ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న యువ సంఘర్షణ బైక్ ర్యాలీలో భాగంగా పొన్నూరుకు వచ్చిన బైక్




పొన్నూరులో యువ సంఘర్షణర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

ర్యాలీలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేతినేని మాట్లాడుతూ గత ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశం అభివృద్ధికి నోచుకోకపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి అధికారంలోకి వచ్చాక అనేక ప్రజా సంక్షేమ పథకాలతో పాటు ఇతర దేశాలల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశారన్నారు. నరేంద్రమోడి ప్రవేశపెట్టిన అన్ని సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి దశదిశా నిర్దేశం చేయగలిగిన సత్తా బిజెకే ఉందన్నారు. బిజెపి చేస్తున్న పథకాలను, దేశాభివృద్ధిలో బిజెపి పాత్రను వివరించేందుకే మోటర్‌బైక్ ర్యాలీ యువ సంఘర్షణ పేరుతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లి, పట్టణ యువ మోర్చా అధ్యక్షురాలు కలపాల విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు, రామిశెట్టి గోపి, గోవాడ వెంకటకృష్ణారావు, తోట జనార్ధనరావు, గుడివాడ పవన్, యన్.ప్రదీప్, సోమేశ్వరరావు, ఎస్.స్వామిబాబు, యన్.శ్రీరామచంద్రమూర్తి,చంద్రశేఖర్,పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 10,ప్రభాతవార్త:** ఏపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఏపి ప్రభుత్వం ఆదేశాలతో ఈ నెల 12వ తేదీ ఉదయం 9గంటల నుంచి జరిగే మెగా జాబ్ డ్రైవ్‌లో అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. సెయింట్ మేరీస్ గ్రూఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ గుంటూరు ఫర్ వుమెన్, చేబ్రోలులో జరిగే ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో సుమారు 15కి పైగా బహుళజాతి కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. విద్యార్హతను బట్టి జీతము ఉంటుందన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌కు ఎస్ఎస్‌సి, ఇంటర్, బీటెక్, డిప్లొమో, ఫార్మసీ, పి.జి, విభాగాలలో చదువుకున్న వారు 18-35సంవత్సరాల వయసువారు అర్హులని చెప్పారు. వివరాలకు టోల్ ఫ్రీ నెం:9988853335సంప్రదించాలని కోరారు. జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికలను ఎమ్మెల్యేతోపాటు కళాశాల సిబ్బంది ఈశ్వర్, ప్రసన్నకుమార్, కళాశాల టిపిఓ ఎం.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.




## పేదలను ఆదుకోవాలి

**పొన్నూరు, ఆగస్టు 10,వభాతవార్త:** పేదలను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైకాపా పట్టణ ముస్లీం మైనార్టీ అధ్యక్షుడు మొల్లా కరీమ్ అన్నారు. స్థానిక గోతాల స్వామి ఆశ్రమానికి బుధవారం బియ్యం, నిత్యావసరాలు తదితరాలను అందజేశారు. ఈ సందర్భంగా అనాథాశ్రమాలను, వృద్ధాశ్రమాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రావిపాటి ప్రవీణ్, షేక్ ఖయ్యూమ్, షేక్ మయూరి అబ్దుల్లా, షేక్ సంధాని, సయ్యద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## పనులు నాణ్యతతో చేపట్టాలి

**పొన్నూరు, ఆగస్టు 10,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. స్థానిక నేతాజీనగర్‌లోని మునిసిపల్ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా తరగతి గదులు, మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలల రూపురేఖలు మారాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పూర్తిస్థాయిలో పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాం దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం తదితరాలను అందిస్తుందన్నారు. నాడు-నేడు పనులు చేపట్టే కాంట్రాక్టర్లు పనులను నాణ్యతతో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని శోభాచంద్ కోరారు. ఎంఈఓ వెంట సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.



## తలార్లపల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**నూజెండ్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** మండలంలోని తలార్లపల్లి (ఓబనపాలెం) గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు, ఆదిపరాశక్తి అంకాళమ్మ వారి పోతురాజుల శిఖర ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బొల్లా





ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీ.వీ ,ఎమ్మెల్యే బొల్లా

బ్రహ్మనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడి పంటలు సంవృద్ధిగా కలిగి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. కార్యక్రమంలో వైకాపా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మీసాల మురళీకృష్ణయాదవ్, గంగినేని బాబు, వంకాయలపాటి పేరయ్య, కుంటా కోటిరెడ్డి, గంధం బాలిరెడ్డి, నక్కా నాగిరెడ్డి, కంచర్ల బాబు, పి. పిచ్చిరెడ్డి, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి సురేష్‌బాబు దంపతులకు ఘనంగా సన్మానం


**నూజెండ్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** మండలంలోని ములకలూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె. సురేష్‌బాబు సాధారణ బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా కంభం మండలం తురిమెళ్ళ గ్రామ పంచాయితీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాలయంలో కార్యదర్శి సురేస్‌బాబు ఆయన సతీమణి రాఘవీణలకు సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సర్పంచ్ కోటేశ్వరమ్మ బాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## 14న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**నూజెండ్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఈనెల 14 ఆదివారం మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైకాపా మండల అధ్యక్షులు నక్కా నాగిరెడ్డి తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆరోగ్యశ్రీ కార్డు, హెల్త్‌కార్డు తమ వెంట తెచ్చుకోవాలన్నారు. అన్ని రకాల కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చక్రాయిపాలెంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి, ఆగస్టు10, ప్రభాతవార్త:** మండలంలోని చక్రాయిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పర్యటించారు.



గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన, పథకాల వర్తింపు గుర్తించి ఆరా తీశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ 4వ రాష్ట్రపతి వెంకటగిరికి ఎస్పీ నివాళి

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** భారతదేశానికి నాల్గవ రాష్ట్రపతిగా సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధులు వరాహగిరి వెంకటగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ



మాజీ రాష్ట్రపతికి నివాళులర్పిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఇతర ఉద్యమకారులతో కలిసి ప్రజలలో స్వతంత్ర కాంక్షను వెంకటగిరి రగిలించారని తెలిపారు. కార్మికుల సమస్యలను తీర్చడం కోసం కార్మిక ఉద్యమాలలో పాల్గొని అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమైక్యకు అధ్యక్షునిగా సేవలందించారన్నారు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా పని చేశారన్నారు. గిరిగా ప్రసిద్ధుడైన ఆయన దేశానికి మూడవ ఉప రాష్ట్రపతిగా, నాల్గవ రాష్ట్రపతిగా పని చేశారన్నారు. కార్మికుల సమ్యలను పరిష్కరించడంలో వెంకటగిరి చేసిన విశేష కృషికి భారతరత్న అవార్డు లభించిందని, ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళ్ళాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రామచంద్రరాజు, ఆర్.ఐ.లు రవికిరణ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ



దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి, రాష్ట్ర సంఘం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తి

చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దివ్యా ంగుల కొరకు కృష్ణమూర్తి చేస్తున్న సేవలను అభినందించారు. ఉదయ్‌శంకర్‌రెడ్డికి ట్రై సైకిల్‌ను అందించడం సంతోషమన్నారు. అదే విధంగా వెయ్యి మీటర్ల త్రివర్ణ పతాకం ర్యాలీ సందర్భంగా ఈ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన కర్నాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు నిర్వహించే కార్యక్రమాలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆయన వైపుగా చేయూతను అందిస్తున్నారని కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణారెడ్డి, మీరావలి, నిడమనూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ దేవానంద్

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను బుధవారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దేవానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో దేవానంద్



జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను కలిసిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దేవానంద్


మాట్లాడుతూ వినుకొండ శాఖా గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో సెస్ బకాయిల గురించి వివరించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ శివశంకర్ గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలకు సహకరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దేవానంద్ వెంట జిల్లా సంస్థ ఛైర్మన్ చిన్నసాని శ్రీనివాసరెడ్డి, గ్రంథాలయ అధికారులు ఉన్నారు.

## ప్రపంచ శాంతి వర్ధిల్లాలని విద్యార్థుల కార్యక్రమం

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ప్రపంచ శాంతి వర్ధిల్లాలని శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హిరోషిమాడే - నాగసాకి డే కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. డిఈఓ వెంకటప్పయ్య గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. 1945 ఆగస్టు 6, ఆగస్టు 9 తేదీలలో అణుబాంబుల వలన హిరోషిమా - నాగసాకి పట్టణాలు ధ్వంసమయ్యాయన్నారు. లక్షలాది మంది ప్రజలు చనిపోయారని తెలిపారు. రష్యా - ఉక్రేయిన్, పాలస్తీన - ఇజ్రాయిల్, చైనా - తైవాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలతో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరుగుతుందని కార్యక్రమంలో తెలియజేశారు. జిల్లా కోఆర్డినేటర్ ఏపి మధుకుమార్, హెచ్ఎం బివిఎల్ వరప్రసాద్, ఉపాధ్యాయులు రాజు, నాగపావని, పుల్లయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసియుల ఆరాధ్యదైవం ఏకలవ్యుడు

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఆదివాసియులకు ఆరాధ్యదైవం ఏకలవ్యుడు అని, అటువంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని పట్టణంలో ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యేగోపిరెడ్డి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

అన్నారు. వినుకొండరోడ్డులో ఏర్పాటు చేసిన ఏకలవ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు సంతోషమన్నారు. అందరి మహానుభావుల విగ్రహాలు ప్రారంభించుకోవడానికి కారణం వారి జీవితచరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేసేందుకు అని అన్నారు. మహనీయులుగా ఎదిగేందుకు వారి జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన ఎంతో ముఖ్యమైందన్నారు. త్యాగాలు ఎప్పటికి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. గురువు అడిగిన వెంటనే తన బ్రొటన వ్రేలును ఏకలవ్యుడు త్యాగం చేశారని గుర్తు చేశారు. గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాజకీయంగా వారికి కల్పిస్తున్న అవకాశాలను ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : రెడ్‌క్రాస్

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని రెడ్‌క్రాస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెయ్యి మీటర్ల జాతీయ పతాక ర్యాలీ కార్యక్రమంలో తమ సభ్యులతో కంజుల జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ సంఘ సేవా కార్యక్రమాలతో పాటు దేశభక్తి కార్యక్రమాలలోనూ తమవంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా ఆగస్టు 1వతేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం, ఆ కార ్యక్రమంలో రెడ్‌క్రాస్ తనవంతు పాత్ర పోషిస్తుందని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు

### - కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**విజయపురిసౌత్, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం తాళ్ళపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా



అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

చేపట్టిన నాడు - నేడు (మనబడి) కార్యక్రమం కింద సుమారు రూ.1,32,00,000 వ్యయంతో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నూతనంగా నిర్మించనున్న అదనపు 11 తరగతి గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదువు పట్ల సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు - నేడు కార్యక్రమంతో మార్పుని తీసుకురావడం జరిగిందన్నారు. కార్పోరేట్ స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలలకు వచ్చేలా ఈ నాడు - నేడు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శౌరెడ్డి గోపిరెడ్డి, ఎంపిపి బూడిద మంగమ్మ, సర్పంచ్ జూకురి వెంకట్రామయ్య, తోటకూర పరమేశ్వరరావు, బూడిద శ్రీను, పసుపులేటి బ్రహ్మం, ఎంఈఓ నాగయ్య, ఎంపిడిఓ సురేష్‌కుమార్ ఏఈ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**మాచర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మండలంలోని నాగులవరం గ్రామ పంచాయితీ నందు 10వ రోజు ఆజాదీకా అమృత్ - హర్ ఘర్ తిరంగా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన నాగులవరం గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద



మంగమ్మ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. మొక్కలు పెంచడం వలన కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్ విజయ్‌కుమార్, సర్పంచ్ గోగిరెడ్డి వెంకట్రావమ్మ, వెంకటేశ్వరరెడ్డి, పంచాయితీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజాధిక అమృత మహోత్సవం

**సత్తెనపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** పట్టణంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజాధిక అమృత మహోత్సవం హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం విద్యార్థులతో జెండాకు జై కోడదాం. 75 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ ముందుగా భారత



పట్టణంలో 75 మీటర్ల జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, పెద్దలు స్వాతంత్ర సమరయోధుల వావిలాల గోపాలకృష్ణయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహశీల్దార్ నగేష్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా పేరుతో కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో వైవిధ్య సంస్కృతి కలిగిన భారతావనికి త్రివర్ణ పతాకం ఒక ప్రేరణ, భారతీయ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. యావత్తు దేశానికి ఒకటిగా కలిపిన పతాకం మన జాతీయ జెండా అని అన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ అమృతోత్సవ వేళ 75 మీటర్ల జాతీయ జెండాను ఏర్పాటు చేసిన ర్యాలీ విద్యార్థులలో జాతీయ భావాన్ని సమైక్యత భావాన్ని పెంపొందించిందన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ఈ దేహాన్ని దేశం కోసం, దేశ పౌరుల కోసం, దేశ యువత కోసం ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ సాంబశివరావు, ఏల్చూరి అమ్మా ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నాగలక్ష్మి, హెల్ప్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, గొర్రెపాటి ప్రతాప్, ఫౌండేషన్ సభ్యులు నాని, త్రిశక ఫౌండేషన్ ఛైర్మన్ శారదా శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**నాదెండ్ల, ఆగస్టు10, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెంలో నేడు శ్రీ రేణుకా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని బుధవారం ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 40లక్షల వ్యయంతో పల్నాడు జిల్లా గుర్రం వంశీయులు ఈ దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, 3రోజులపాటు జరిగే ఈ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయని గురువారం ఉదయ ం 7.45 నిమిషములకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని, తదుపరి పూర్ణాహుతి జరుగుతుందని దైవజ్ఞులు నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఎర్పాటుచేయట మైనదని వివరించారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర ్ధప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆలయ కమిటి సభ్యులు కోరారు.

## వైకాపాది దోపిడి పాలన

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీడీపీ పోరాడుతుంది**
**ప్రజల కష్టాన్ని జగన్ జలగళా పీల్చుకుతింటున్నాడు**
**తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు**

**వినుకొండ, ఆగస్టు10, ప్రభాతవార్త:** వైకాపాది దోపిడి పాలన అని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని టీడీపీ పోరాడుతుందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు అధ్యక్షతన పట్టణంలోని 32వ వార్డు విష్ణుకుండినగర్‌లో బాదుడే-బాదుడు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు సరిగా అందడం లేదని, నిత్యవసర ధరలు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెను భారంగా ఉన్నాయని పలువురు మహిళలు జీ.వీ దృష్టికి తీసుకొచ్చారు. జీ.వీ మాట్లాడుతూ మూడేళ్ళ వైకాపా పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి అన్న మాట లేదన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలపై అధిక పన్నులు వేస్తు సీఎం



జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇంటిపన్ను, నీటిపన్ను, చెత్తపన్ను అంటూ సామాన్యుల కష్టాన్ని రక్తాన్ని జలగళ్లా పీల్చుకుతింటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో చెత్తపై పన్ను వేసిన సీఎంగా జగన్ నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ హయాంలో వచ్చిన నిధులుతోనే అభివృద్ధి పనులు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తానే వైకాపా ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి పనులు చేయిస్తున్నట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడం కోసం నాడు రూ. 159 కోట్లు నిధులు తీసుకొచ్చామని మూడేళ్ళు అయినా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఎన్ఎస్పి కాలవపై సీసీరోడ్లు, తిమ్మాయిపాలెం రోడ్డు, మున్సిపాలిటికి ఎన్ఎస్పి స్థలం కేటాయింపు, కొండ ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలన్నీ టీడీపీ హయాంలో చేపట్టినవే అని అయితే ఆనాడు ఎన్నికల కోడ్ ఉండటంతో పనులు మధ్యలో ఆపడం జరిగిందన్నారు. మూడేళ్ళగా ప్రభుత్వం నుంచి బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా ఉండి వినుకొండ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తన భూములకు విలువ పెంచుకునేందుకు రోడ్లు వేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కమీషన్ తీసుకుంటూ కమీషన్ బ్రహ్మనాయుడుగా పేరుపొందారన్నారు. వైకాపా దుష్ట పాలనపై టీడీపీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, నాయకులు వాసిరెడ్డి హనుమంతరావు, సోమేపల్లి శ్రీను, పత్తి పూర్ణ, మోటమర్రు నరసింహారావు, గట్టుపల్లి శ్రీను, గోరంట్ల హనుమంతరావు, నలబోతు శ్రీను, పెమ్మసాని నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గంగినేని రాఘవ, గంగినేని బాబు, పేరయ్య, జానీ, రామారావు, నాగార్జున, యూత్ జానీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో వైభవంగా వెయ్యి మీటర్ల త్రివర్ణ పతాక ర్యాలీ

**- పాల్గొన్న ఎం.పి., కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు - సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు**

**నరసరావుపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఎక్కడా లేని విధంగా వెయ్యి మీటర్ల జాతీయ త్రివర్ణ పతాకంతో కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాక ఆవిష్కర్త పింగళి వెంకయ్య మనుమడు నరసింహా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి లు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం అని అన్నారు. త్యాగధనుల జీవిత విశేషాలను నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తుదిశ్వాస విడిచే వరకు జాతీయ భావాలను కలిగి ఉండాలన్నారు. ఎన్నో దేశాలకు భారతదేశం ఆదర్శనీయమన్నారు. అహింసా, శాంతి



ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటం నడిచిందని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు అన్నారు. ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, లక్ష్మణరావులు మాట్లాడుతూ పింగళి వెంకయ్య కుటుంబానికి రూ.70 లక్షలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వారి ఇంటికి వెళ్ళి మరీ స్వయంగా అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా సిఎం వై.ఎస్.జగన్ వంటి ముఖ్యమంత్రి స్వాతంత్ర్య పోరాట కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకునే కార్యక్రమాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పాటు తర్వాత 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలు జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ పతాక ర్యాలీ గొప్ప స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శాసనసభ్యులు, ఎమ్మెల్సీలతో కలిసి స్థానిక పల్నాడురోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల వద్ద నుండి జాతీయ పతాకాన్ని ఊపి ర్యాలీని ప్రారంభించారు. వెయ్యి మీటర్ల జాతీయ పతాకాన్ని వేల సంఖ్యలో హాజరైన విద్యార్థులు రెండు వైపులా పట్టుకొని కొన్ని కిలో మీటర్ల వరకు ప్రదర్శించారు. జాతీయ పతాక ర్యాలీ పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు కనువిందు చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని అధికారులు రికార్డు స్థాయిలో నిర్వహించారు. ముగింపు సభ వద్ద జాతీయ పతాకాన్ని వలయాకారంలో విద్యార్థులు ఏర్పాటు చేశారు. అదే విధంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను, ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, మహిళలు, వివిధశాఖల అధికారులకు కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.













వెయ్యి మీటర్ల ర్యాలీ దృశ్యాలు, సభలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితరులు

## శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తివేత

**- 2.85 లక్షల క్యూ సెక్కుల నీరు విడుదల**

**విజయపురిసౌత్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** శ్రీశైలం జలాశయానికి 2.04 లక్షల క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా మంగళవారం ఏపి, తెలంగాణ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తితో పాటు 8 స్పిల్ వే గేట్లను ఎత్తి 2.85 లక్షల క్యూ సెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి నిల్వ సామర్థ్యం 215.807 టిఎంసిల (885 అడుగులు) కాగా, ప్రస్తుతం 213.40 టిఎంసిల (884.60 అడుగులు) నీరుంది. సాగర్‌కు 2.30 లక్షల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టిఎంసిలు) కాగా, ప్రస్తుతం 578 అడుగులకు (276.0932 టిఎంసిలకు) చేరుకుంది. వరద ప్రవాహం పెరుగుతుండడంతో గురువారం సాగర్ గేట్లను ఎత్తేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతంలో ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్ల నుంచి జూరాలకు భారీగా వరద వస్తుండటంతో 16 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తుంగభద్ర ప్రాజెక్ట్ నుంచి 33 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఇక తుంగభద్ర డ్యాంకు 1.38 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 1.54 లక్షల క్యూసెక్కులను నదిలోకి వదులుతున్నారు. ఆల్మట్టికి 78,056, నారాయణపూర్‌కు 1.35 లక్షల క్యూ సెక్కుల వరద వస్తోంది.

## కృష్ణానదికి పెరిగిన వరద..రైతులను అప్రమత్తం చేసిన అధికారులు

**కొల్లిపర, ఆగష్టు 10 ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజి నుండి లక్ష క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేయటంతో కృష్ణానదికి నీరు చేరుతుంది. దీంతో మండల యంత్రాంగం అప్రమత్తమయ్యారు. లంకలోకి ఎవ్వరూ వెళ్ళ వద్దని హెచ్చరికలు జారీ చేసారు. ఎంపిపి భీమవరపు పద్మావతి, ఎంపిడిఓ పి.శ్రీనివాసులు, తహశీల్దార్ జి.నాంచారయ్య, స్థానిక నేతలైన మాజీ ఎంపిటిసి భీమవరపు సంజీవరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డిలను కలుపుకుని బొమ్మువానిపాలెం, అన్నవరం లంక, వల్లభాపురం, మున్నంగి, పిడపర్తి పాలెం, కొల్లిపర గ్రామాల పరిధిలో కరకట్ట



దిగువన ఉన్న పంటలను, వరద ఉధృతిని పరిశీలించారు. పడవ నడిపే జాలర్లకు తగిన జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మండలంలోని అత్తలూరివారిపాలెం, వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర, హనుమాన్‌పాలెం, అన్నవరం గ్రామాల పరిధిలో కరకట్ట దిగువన ఉన్న భూముల్లో, కృష్ణానదికి ఒడ్డున ఉన్న అన్నవరం లంక, కొత్తూరు లంక, బొమ్ముువానిపాలెం గ్రామాల పరిధిలో ఉన్న భూముల్లో రైతులను రాకపోకలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## నవరత్నాలతో సకల జన సంక్షేమం

**- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా చాగంటివారిపాలెం గ్రామంలో సంక్షేమ సిరులు వెల్లివిరిశాయని, గత మూడేళ్ళలో మొత్తం 3621 మంది లబ్దిదారులకు రూ.12.81 కోట్ల లబ్ది జరిగిందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. రైతు భరోసా ద్వారా 607 మందికి రూ.2.50 కోట్లు, అమ్మఒడి ద్వారా 315 మందికి రూ.1.18 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా 159 మందికి రూ.47.81 లక్షలు, జగనన్న తోడు ద్వారా 32 మందికి రూ.6.4 లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా 741 మందికి రూ.1.41 కోట్లు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 835 మందికి రూ.13.11 లక్షలు, క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 305 మందికి రూ.52.93 లక్షలు, కాపు నేస్తం ద్వారా 36 మందికి 13.65 లక్షలు, వాహనమిత్ర ద్వారా 12 మందికి రూ.4.20 లక్షలు, విద్యాదీవెన ద్వారా 264 మందికి రూ.76.63 లక్షలు, వసతి దీవెన ద్వారా 156 మందికి రూ.20.80 లక్షలు, వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 652 మందికి రూ.5.36 కోట్లు సంక్షేమ సాయం అందిందన్నారు.

**రూ.2.56 కోట్ల నిధులతో శాశ్వత భవనాల నిర్మాణం ...**

సచివాలయం నిర్మాణానికి రూ.40.00 లక్షలు, హెల్త్ వెల్ నెస్ సెంటర్ కోసం రూ.17.50 లక్షలు, సి.సి.రోడ్ల కోసం రూ.60.00 లక్షలు, మొదటి విడత నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి రూ.26.00 లక్షలు, 14 ఆర్థిక సంవత్సరంలో 4 పనులకు గాను 29.00 లక్షలు, ఉపాధి హామీ పనుల కోసం రూ.1.20 కోట్లు నిధులు గ్రామానికి మంజూరయ్యాయని తెలిపారు. వైఎస్సార్ డిజిటల్ గ్రంథాలయ నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నుండి 32.00 లక్షలు నిధులు మంజూరయ్యాయని వివరించారు. మంత్రి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అందిన లబ్దిని తెలియజేస్తూ కరపత్రాలు అందించారు. గ్రామంలో నాయకులు, అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనుల వేగవంతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీలా గాయత్రి, ఎంపిపి మారూరి పద్మ, జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ, ఉప సర్పంచ్ వనమా శ్రీలక్ష్మి, నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, శిరిగిరి గోపాలరావు, పీలా లక్ష్మణ్, సొసైటీ అధ్యక్షులు అన్నపురెడ్డి సాయిరెడ్డి, ఎంపిడిఓ సుధాకర్, తహశీల్దార్ శివారెడ్డి, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

## ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం

**చిలకలూరిపేట, ఆగస్టు10, ప్రభాతవార్త:** ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో చీరాలరోడ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మోజెస్ పాల్గొని తల్లిపాల విశిష్టతను



ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు పండ్లు రొట్టెలు పంపిణీచేస్తున్న సభ్యులు

వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలలో బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా లభిస్తాయని, తల్లిపాలలో లాక్టోజ్ ఉండటంతో కాల్షియం నిల్వలు పెరుగుతాయని, బిడ్డ రక్తహీనతకు గురికాకుండా కాపాడతాయని మరియు శివువుకు వివిధ అంటువ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అద్యక్షురాలు రాజ్యలక్ష్మి, పూర్వ అధ్యక్షురాలు గట్టు సరోజిని, వైద్యులు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా యూటియఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం

**చిలకలూరిపేట, ఆగస్టు10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్దనున్న యుటియఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుతగా జాతీయ పతాకాన్ని యూటియఫ్ జిల్లా కార్యదర్శి కె తిరుపతిస్వామి, యూటియఫ్ పతాకాన్ని జిల్లా గౌరవ



అధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎర్పడిందని అప్పటినుండి ప్రజలమద్య, ఉపాధ్యాయుల మద్య ఎకత్వం సాధించేందుకు, మరియు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం పేరుతో విద్యను ప్రవేటీకరిస్తూ, రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు సంఘటితంగా పోరాటం చేయడా ద్వారానే హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యల్ రాము, షేక్ మహ్మద్ షంషుద్దీన్, టి సుధాకర హరిప్రసాద్, షేక్ మహ్మద్ యాసిన్, బి పాపయ్య, టి సత్యనారాయణ, తదితర ఉపాధ్యాయులు, మరియు మండల భాద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకరంబాడి సుందరాచారి 108వ జయంతి

**చిలకలూరిపేటటౌన్, ఆగష్టు10, ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న విజ్ఞాన్‌విహార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సుందరకవి శంకరంబాడి సుందరాచారి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైయంసిఎ గౌరవ అధ్యక్షుడు చుక్కా విన్సెంట్‌పాల్ మాట్లాడుతూ మన రాష్ట్రీయగీతం మా తెలుగుతల్లికి మల్లెపూదండ పాట రాసిన గొప్ప కవి శంకరంబాడి సుందరాచారి అని, తెలుగుజాతి గర్వపడే సాహితీవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలూరి శ్యామ్‌మోహన్, ప్రధానోపాద్యాయుడు శ్రీనివాస ప్రసాద్, గ్రంధాలయ అభివృద్ధి కమిటి కార్యదర్శి దార్ల బుజ్జిబాబు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. అదే విధంగా నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామంలో రాజీవ్‌గాంధీ ఆదర్శ ప్రాధమిక పాఠశాలయందు శంకరంబాడి సుందరాచారి 108వ జయంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెవివి చిలకలూరిపేట డివిజన్ అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, ప్రధానోపాద్యాయుడు ఎ గురులింగం, వాలంటిర్ మాణిక్యమ్మ, ఉపాధ్యాయునీలు నాగమల్లీశ్వరి, మేరి సుజాత, ఝాన్సి లక్ష్మి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నత వ్యక్తి వివి గిరి

**యడ్లపాడు, అగష్టు 10, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి వివి గిరి దేశానికి విశిష్ట సేవలందించారని ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ పేర్కొన్నారు. అజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా వివి గిరి 126వ జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాడు అనిబిసెంట్ ప్రారంబించిన హోమ్ రూల్ ఉద్యమంలో అనంతరం క్విట్ ఇండియా ఉద్యమంలో వివి గిరి కీలక పాత్ర పోషించారన్నారు. క్వీట్ ఇండియా ఉద్యంలో భాగంగా కార్మిక ఉద్యమాన్ని నడిపి జైలుకు వెళ్లారని, 1946లో ప్రకాశం పంతులు గారి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా అనంతరం శ్రీలంకలో భారత హై కమిషనర్‌గా పనిచేశారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూర్ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేశారన్నారు. 1969లో దేశానికి రాష్ట్రపతిగా ఎంపికయ్యారన్నారు. బ్యాంకులు జాతీయకరణలో వివి గిరి ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో హనుమారెడ్డి, ఈవోపి అర్‌డి వరుధిని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెయ్యి అదనంగా ఇస్తే అడ్డగోలుగా ఇసుక లోడింగ్

**కొల్లిపర, అగష్టు 10 ప్రభాతవార్త:** ఇసుక లోడింగ్ వద్ద అధిక ధరలు వసూళ్ళు చేస్తున్నారని...మూమూళ్ళు ఇస్తే ఇసుక లోడింగ్‌కు క్యూలైన్లు అక్కరలేదని లారీ డ్రైవర్లు ఆరోపణలు..వివరాలోకి వెళితే జెపి సంస్థ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కొల్లిపర మండలంలోని ఇసుక రీచ్‌లు నడుపుతుంది..ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని





మున్నంగి ఇసుకరీచ్ వద్ద ధర్నా చేస్తున్న డ్రైవర్లు, గృహ నిర్మాణదారులు, ధర్నాతో నిలిచిన లారీలు

లారీ డ్రైవర్లు మండిపడుతున్నారు. బుధవారం రోజు మాదిరిగానే ఇసుక లోడింగ్ ప్రారంభించారు. జెపి సంస్థ ప్రతినిధులు కృష్ణానదికి నీరు చేరి తవ్వకాలకు ఇబ్బందిగా మారటంతో ఒక్క మున్నంగి తప్ప మిగిలిన రీచ్‌లు మూసివేశారు. ఒక్క రీచ్ మాత్రమే నడపటంతో ఇసుక లోడింగ్ కోసం లారీలు బారులు తీరాయి. ఇదే అదునుగా బావించిన సంస్థ ప్రతినిధులు క్యూలైన్లులో కొద్ది మందిని మాత్రమే లోడింగ్‌కు పంపిస్తూ వారి వద్ద నుండి రూ.475 తీసుకోవాల్సి ఉండగా రూ.1000 వసూళ్ళు చేస్తూ ..వెయ్యి నుండి 2 వేలు వరకు ఆదనంగా డబ్బు ఇచ్చిన డ్రైవర్లును వరుసతో పనిలేకుండా లోడింగ్‌కు పంపిస్తున్నారని డ్రైవర్లు కొందరు ఆరోపిస్తున్నారు. లారీలకు ఇసుక లోడింగ్ రోజుల తరబడి పట్టటంతో ఆ వంకతో అధిక ధరలకు ఇసుకను అమ్ముతున్నారని నిర్మాణదారులు మండిపడుతున్నారు. దీంతో లారీ డ్రైవర్లు..నిర్మాణదారులు అందరూ మున్నంగి రీచ్ వద్ద ధర్నాకు దిగారు. అక్రమ వసూళ్ళు ఆపాలని..ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుక ఇవ్వాలని నినాదాలు చేసారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జెపి సంస్థ ప్రతినిధులను..డ్రైవర్లను పిలిచి మాట్లాడారు. ఇక నుండి లారీలను లోడింగ్‌కు వరుస క్రమంలో పంపిస్తామని..అధిక ధరలు వసూళ్ళ చేయకుండా సక్రమంగా నడిచేలా చూస్తామని చెప్పటంతో ధర్నా విరమించారు,..

## ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదాల జరగకుండా చర్యలు తీసుకుంటాం

**చిలకలూరిపేట, ఆగస్టు10, ప్రభాతవార్త:** పట్టణంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయి. ప్రమాదాలు నివారించే చర్యలు చేపట్టే ఉద్దేశ్యంతో బుధవారం పట్టణ సిఐ జి రాజేశ్వరరావు రూరల్‌సిఐ వై అచ్చయ్య, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, హైవే అధికారులు, ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న పలు సమస్యలను గుర్తించి చర్చించారు. ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటామని పట్టణ సిఐ తెలిపారు.



# అగ్నివీర్ మహిళా సైనికుల రిక్రూట్‌మెంట్



## మూడు రాష్ట్రాల అభ్యర్థులకు బెంగళూరులో నియామక ర్యాలీ

**బెంగళూరు, ఆగస్టు 10:** అగ్నివీర్ మహిళా అభ్యర్థుల నియామకాన్ని వచ్చే నవంబరు ఒకటినుంచి మూడువరకూ నిర్వహించనున్నారు. అగ్నివీర్ జనరల్ విభాగం సైనిక నియామకాలకోసం మహిళా అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రక్షణశాఖ ప్రకటించింది. బెంగళూరు రిక్రూటింగ్ కార్యాలయం ఆధ్వర్యంలో మానెక్‌షా పెరేడ "గ్రౌండ్‌లో కర్ణాటక, కేరళ, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్, మాహేలకు సంబంధించిన మహిళా అభ్యర్థులకు ఈ ఎంపిక జరుగుతుంది. ఇందుకు అగ్నివీర్ జనరల్‌డ్యూటీ మహిళా ర్యాలీ ఈ పేరేడ్‌గ్రౌండ్‌లోనిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత సైన్యంలో ఇకపై మహిళా మిలిటరీపోలీస్‌లుంటారని బెంగళూరు కార్యాలయం అధికారులు తెలిపారు. వయసు, విద్యార్హత, ఇతర కేటగిరీల వివరాలను ప్రనత్యేకేటగిరీలల్లో నియామకాలకోసం హెడ్‌క్వార్టర్స్ రిక్రూటింగ్‌జోన్ బెంగళూరు ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఈనెల 10వ తేదీ నుంచి సెప్టెంబరు ఏడు వరకూ ఉంటాయని బెంగళూరు ఆర్ఒ తెలిపింది. జాయిన్ ఇండియన్ ఆర్మీ డాట్ ఎన్ఐసిడాట్ఇన్ వెబ్‌సైట్ లోనే అప్‌లోడ్ చేయాలని, విజయవంతంగా రిజిష్టరు అయిన అభ్యర్థులకు అడ్మిట్‌కార్డులు వారి రిజిస్టరు ఇమెయిల్ చిరునామాలకే వచ్చే అక్టోబరు 12నుంచి 31వ తేదీలోపు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# ఒక్కరోజులోనే 5.05 లక్షల కొత్తకేసులు

## ప్రపంచంలో 59.15 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు - 75,885 మందికి చేరుకున్న మరణాలు

**జెనీవా, ఆగస్టు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కల్లోలం సృష్టిస్తోంది. రోజురోజుకూ మొత్తం కేసులు పెరుగుతున్నాయి. కొత్తకేసులపరంగా గడచిన 24 గంటల్లో 5,05,489 కేసులు నమోదయ్యాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 75,885 మందికికరోనాసోకుతుంటే వారిలో 826.5 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో బుధవారం నాటికి మొత్తం 59.15 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.42 లక్షలమంది చనిపోయారు. మరో 44,129 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.16 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా కరోనాసోకి వారిలో 18.86 లక్షలమంది చనిపోయారు. 9504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.94 కోట్లకుపైగా ఉంటే మరో 64.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.17 కోట్లమందికిపైగా కరోనాసోకి 15.09 లక్షలమంది చనిపోయారు. మరో 9900 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.48 కోట్లకుపైగా ఉంటే మరో 54.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 14.53 లక్షలమంది చనిపోయారు. మరో 13,013 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.56 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 77.44 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.27 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.19 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.52 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.17కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,73,219 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.17 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి. 17,751 మంది చనిపోయారు. రికవరీలు 1.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,46,798 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

# జమ్మూకాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు

**శ్రీనగర్, ఆగస్టు 10:** జమ్మూకశ్మీర్‌లోని బుద్గామ్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాలు కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన ఉగ్రమూకలు ఎదురు కాల్పులకు తెలబడ్డారు. ఈ కాల్పుల్లో ఉగ్రవాద సంస్థ ఎల్ఇటి (టిఆర్ఎఫ్)కి చెందిన ముగ్గురు ఉగ్రవాదులు, ఉగ్రవాది లతీఫ్ రాథర్‌తో పాటు కొనసాగుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రాహుల్ భట్, అమ్రీన్ భట్‌తో పాటు పలువురు పౌరుల హత్యల్లో ఉగ్రవాది లతీఫ్ ప్రమేయం ఉందని కశ్మీర్ ఎడిజిపి విజయ్ కుమార్ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

# తైవాన్‌పై ఇక బలప్రయోగమే!

## స్పష్టం చేసిన చైనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** తైవాన్‌లో వేర్పాటు వాదాన్ని అసలు సహించమని బుధవారం చైనా పునరుద్ఘాటించింది. అవసరమయితే ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలప్రయోగం చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది. నాన్సీ పెలోసి పర్యటన అనంతరం తైవాన్ చుట్టుపక్కల భారీ ఎత్తున చైనా యుద్ధ విన్యాసాలు ప్రారంభించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. చైనాకు చెందిన తైవాన్ అఫైర్స్ ఆఫీస్ ఈ మేరకు శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఆర్థిక తాయిలాలు, సైనిక బలం సాయంతో తైవాన్‌ను ఏ విధంగా వశం చేసుకుంటామో దీనిలో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రశాంతంగా విలీనం కావడానికి అవసరమైన అవకాశాలను కల్పిస్తాం. అదే సమయంలో ఏ విధమైన వేర్పాటు వాదానికి చోటు లేదు. బలప్రయోగ అవకాశాలను తోసిపుచ్చడంలేదు. విలీనానికి అవసరమైన ఏ చర్య తీసుకోవడానికైనా ఆప్షన్‌ను సిద్ధంగా పెట్టుకొన్నాం. వేర్పాటువాదులు, బాహ్య శక్తులు లక్ష్మణరేఖను దాటడమే మేము కఠిన చర్యలు తీసుకొనేలా పురిగొల్పుతాయి అని ఈ శ్వేత పత్రంలో పేర్కొన్నారు. చైనా చివరిసారిగా 2000 సంవత్సరంలో శ్వేత పత్రాన్ని విడుదల చేసింది. దాదాపు 22 యేళ్ల తర్వాత భారీ సైనిక విన్యాసాల మధ్య మరోసారి ఈ పత్రాన్ని విడుదల చేయడం గమనార్హం. 1990 తర్వాత తైవాన్‌లో నియంతృత్వం పోయి ప్రజాస్వామ్యం వచ్చింది. ఆ తర్వాత ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చింది. 2016లో త్సాయి యింగ్ వెన్ అధికారంలోకి వచ్చాక చైనాతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

# పంద్రాగస్టున సిక్కుల జెండా ఎగురవేయాలంటూ

# పంజాబ్‌లో చిచ్చురేపిన శిరోమణి ఎంపి



**ఛండీగఢ్, ఆగస్టు 10:** 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా'ను బహిష్కరించాలని శిరోమణి అకాలీదళ్ ఎంపీ సిమ్రన్ జిత్ సింగ్ మాన్ పంజాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా పంద్రాగస్టున జాతీయ జెండాకు బదులు సిక్కులకు చెందిన 'కేసరి' జెండాలను ఎగురవేయాలని ఆయన చేసిన వ్యాఖ్యలు పంజాబ్‌లో తీవ్ర దుమారం రేపాయి. మరో అడుగుముందుకేసి భారత దళాలను 'శత్రువు' శక్తులుగా పేర్కొన్నారు. ఖలిస్తాన్ ఉగ్రవాది అయిన జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే ఆ శత్రు శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందాడని వ్యాఖ్యా నించారు. మరో వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ఓ విడియోలో పంజాబ్ ప్రజలు త్రివర్ణ పతాకాన్ని కాల్చేసి, ఖలిస్తానీ జెండాలను ఎగుర వేసేలా ప్రేరేపించారు. బిజెపితో పాటు పంజాబ్‌ల్లో అధికారి ఆప్ పార్టీ మాన్, పన్నూన్ వ్యాఖ్యలను ఖండించాయి.'హర్ ఘర్ తిరంగా' బహిష్కరించాలనడం శిరోమని అకాలీదళ్ నిజ స్వభావాన్ని బయట పెడుతుందని ఆప్ అధికార ప్రతినిధి మల్వీందర్ సింగ్ కాంగ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం వేలాది పంజాబీలు తమ ప్రాణాలను త్యాగం చేశారు. కాబట్టి మాన్కు ఎవ్వరూ ప్రాముఖ్యత ఇవ్వకూడదు. జాతీయ జెండా పట్ల మాకు ఎల్ల ప్పుడూ గౌరవం ఉంది అని మల్వీం దర్ అన్నారు. పంజాబ్ బిజెపి నాయ కుడు వినీత్ జోషి గురు పత్వంత్‌సింగ్ పన్నూన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజ లు ఖలిస్తాన్‌ను తిస్కరించారని, కష్టపడి సంపా దించిన శాంతి విలువను అర్థం చేసుకున్నారన్నారు.

## నుపుర్‌శర్మ ఎఫ్ఐఆర్‌లన్నీ ఢిల్లీ పోలీసులకు బదలాయింపు

### అన్ని ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ఒక టివి కార్యక్రమంలో మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మపై దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ముస్లిం దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఒకరకంగా హింసకు కూడా దారితీసింది. దీంతో భారత్‌లోని వివిధ రాష్ట్రాల్లో నుపుర్‌పై పోలీసులు ఇతర ఫిర్యాదులతో పాటు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. నుపుర్‌శర్మపై నెలకొన్న వ్యతిరేకతకు స్పందించిన బిజెపి ఆమెను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. నుపుర్‌పై వివిధ ప్రాంతాలల్లో నమోదైన అన్ని రకాల అభియోగాలను ఒక్కచోట చేర్చాలని సుప్రీంకోర్టు ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. విచారణ పూర్తయ్యేవరకు శర్మకు రక్షణ కల్పించాలని జస్టిస్ సూర్యకాంత్, జెబి పార్దీవాలాలతో కూడి బెంచ్ ఢిల్లీ పోలీసులకు స్పష్టం చేసింది. ఢిల్లీ పోలీసులకు విచారణకు అనుకూలంగా ఉండేటట్లు ఆమెపై నమోదైన, నమోదు కానున్న మరే ఇతర ఫిర్యాదులు కూడా ఢిల్లీ పోలీసుల విచారణలో ఉండేలా ఉన్నత న్యాయస్థానం అనుమతించింది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టుకు చేర్చాలని శర్మ కూడా గతంలో కోరారు. ఎఫ్ఐఆర్‌లు ఢిల్లీ పోలీస్ శాఖలోని వ్యూహాత్మక ఆపరేషన్ విభాగం ఆధ్వర్యంలో ఉంటాయని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ఒక టివి ఇంటర్వ్యూలో ప్రొఫెట్‌పై వర్మ చేసిన వ్యాఖ్యలను భారత్‌లోనే కాక గల్ఫ్ దేశాల్లోనూ తీవ్రంగా ఖండించారు. పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.

# కొత్త భవనంలోనే ఇక పార్లమెంటు శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 10:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. చేతితో అల్లిన మీర్జాపూర్‌కుషన్ కార్పెట్లు, మధ్యప్రదేశ్; రాజస్థాన్‌లనుంచి తెచ్చిన రంగురాళ్లను కొత్తభవనంలో వినియోగిస్తున్నారు. మహారాష్ట్రనుంచి రప్పించిన టేకు ఫర్నిచర్‌ను ఇంటీరియర్ డిజైన్లకు వినియోగిస్తున్నట్లు నిర్మాణ ఏజెన్సీ లుప్రకటించాయి. మహారాష్ట్రనుంచి ఫర్నిచర్ ఇప్పటికే చేరుకున్నది. ఫ్లోరింగ్, ఇంటీరియర్ పనులు పూర్తికావస్తున్నట్లు వెల్ల డించారు. గత వారంలోనే ప్రభుత్వం లోక్‌సభలో 70శాతం పనులు ప్రగతిపథంలో ఉన్నాయని, ఈ కొత్త ప్రాజెక్టు 2022 నవంబరునాటికి పూర్తవుతుందన్న లక్ష్యం సాధిస్తుందని తెలిపింది. జాతీయ స్థాయి ప్రాధాన్యతకలిగిన ప్రాజెక్టు కావడంతో ఇకపై గడువు పెంచే ప్రసక్తేలేదని ప్రభుత్వం వెల్లడించింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొత్త పార్లమెంటు భవనంలోనే నిర్వహించేందుకు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్లమెంటు భవనంలోని కొన్ని విభాగాలు వచ్చే నవంబరు 26నుంచి ప్రారంభం అవుతాయని, ఆరోజు రాజ్యాంగ దినోత్సవం కావడంతో పవిత్రదినాన ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ముహూర్తం ఖరారుకావాల్సి ఉందని తెలిపారు. సెంట్రల్ విస్టా అభివృద్ధిప్రాజెక్టుకింద ప్రధానిమోడీ ప్రతిష్టాత్మకప్రాజెక్టును అనుకున్న వ్యవధిలోపు పూర్తిచేస్తామని చెపుతున్నారు. 2020 డిసెంబరులోనే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ భవనానికి శంకుస్థాపన చేసారు. గతనెలలో ఆయన భవనంపై కప్పుపై జాతీయ చిహ్నాన్ని ఆవిష్కరించారు. టాటా ప్రాజెక్ట్సు లిమిటెడ్ కొత్త పార్లమెంటుభవనాన్ని నిర్మిస్తోంది. కొత్తభవనంలో గొప్ప రాజ్యాంగ హాలు ఉంటుంది. భారతప్రజాస్వామ్య వారసత్వం తెలియజెప్పేవిధంగా ఈ విభాగం ఏర్పాటవుతోంది. ఎంపిలకు లాంజ్, లైబ్రరీ, లెక్కకు మించిన కమిటీలకు గదులు, భోజన శాలలు, విశాలమైన పార్కింగ్‌ప్రాంతం ఏర్పాటయ్యాయి. కామన్ సెంట్రల్‌సెక్రటేరియట్‌తోపాటు మూడు కిలోమీటర్ల రాజ్‌పథ్‌నుంచి రాష్ట్రపతిభవన్‌వరకూ ఆపై ఇండియా గేట్‌వరకూ పునరుద్ధరిస్తున్నారు. అలాగే ప్రధానమంత్రి, కొత్త ఉపాధ్యక్షుడికి నివాస, ఆఫీసు భవనాలు కూడా కొత్తవి పూర్తి అవుతున్నాయి. ఈ ప్రాజెక్టుపరిధిలో ప్రభుత్వం కొత్తప్రధాని ఆఫీసు అంటే పిఎంకు సంబంధించిన సెక్రటేరియట్‌కూడా ఉంటుంది.

ఇండియా హౌస్, జాతీయభద్రతా మండలి సచివాలయం కూడా విశాలంగా ఏర్పాటవుతున్నాయి.

# పంజాబ్ మాజీ మంత్రి మజీతియాకు బెయిల్



**ఛండీఘర్,ఆగస్టు 10:** పంజాబ్ శిరోమణి అకాలిదళ్ నేత బిక్రమ్‌సింగ్ మజీతియాకు పంజాబ్ హర్యానా హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. మాదకద్రవ్యాల కేసులో మజీతియాను పోలీసులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు డివిజన్‌బెంచ్ న్యాయమూర్తులు ఎంఎస్ రామచంద్రరావు, సురేశ్వర్ ఠాకూర్‌లు మజీతియా బెయిల్ అభ్యర్థనపై బుధవారం తీర్పును వెల్లడించినట్లు మజీతియా కౌన్సెల్ అర్షదీప్‌సింగ్ ఖ్లేర్ తెలిపారు. మజీతియా ఫిబ్రవరి 20వ తేదీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత కోర్టులో లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన పాటియాల జైలులో ఉంటున్నారు. డివిజన్ బెంచ్ తన ఉత్తర్వులను గత జులై 29వ తేదీ రిజర్వులో ఉంచింది. మజీతియా గత మే23వ తేదీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదుచేసిన కేసులో తనకు బెయిల్‌మంజూరుచేయాలని అభ్యర్థించారు. ఎన్‌డిపిఎస్ చట్టాన్ని మజీతియాపై పోలీసులు ప్రయోగించారు. గత ఏడాది డిసెంబరు 20వ తేదీనే గత కాంగ్రెస్‌ప్రభుత్వంలో ఆయనపై కేసునమోదయింది. శిరోమణి అకాళిదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ బావమరిది కాగా కేంద్రమాజీ మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్‌కు సోదరుడు. తనను కావాలిన టార్గెట్‌చేసేందుకే తనను ఈకేసులో ఇరికించారని మజీతియా తన వాదనలు వినిపించారు. గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వం తన అధికార దుర్వినియోగానికి పాల్పడి రాజకీయ ప్రత్యర్థులపైప్రతీకారానికి పాల్పడి ఈకేసులునమోదుచేసిందని వెల్లడించారు. తనపై నమోదుచేసిన కేసు కేవలం రాజకీయ కక్షకు సంబంధించిన కేసేనని ఆయన తెలిపారు. ఫిబ్రవరిలోమోహాలి కోర్టు మజీతియా బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఆతార్వత 24వ తేదీ ఆయన కోర్టులో లొంగిపోయారు. మేనెలలో సుప్రీంకోర్టు తలుపుతట్టిన మజీతియాను హైకోర్టుకువెళ్లాలనిసూచించింది. అంతకుముందు సర్వోన్నత న్యాయస్థానం పంజాబ్‌పోలీసులను మాజీ పంజాబ్‌మంత్రిని ఫిబ్రవరి 23వరకూ అరెస్టుచేయవద్దనిదీనివల్లఆయన పంజాబ్ ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆదేశాలు జారీచేసింది.

## భారత్ పర్యాటకులపై నేపాల్ నిషేధం

**ఖాట్మాండూ, ఆగస్టు 10:** భారత్‌లో కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తుండడంతో పొరుగుదేశం నేపాల్ అప్రమత్తమైంది. భారత్ నుంచి వచ్చే పర్యాటకులు తమ దేశంలోకి ప్రవేశించకుండా నేపాల్ నిషేధం విధించింది. ఇటీవల ఝులాఘాట్ సరిహద్దు ప్రాంతం మీదుగా భారత్ నుంచి బైతడి జిల్లాకు వచ్చిన నలుగురు భారతీయ పర్యాటకులకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని అధికారులు తెలిపారు. వారిని వెంటనే తిరిగి వెళ్లిపోవాల్సిందిగా ఆదేశించామన్నారు. భారత్ నుంచి తిరిగి వచ్చే నేపాలీయుల కారణంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నందున పర్యాటకులపై నిషేధం విధించామన్నారు. ఒక్కరోజే నేపాల్‌లో వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు టిబెట్‌లో కేసులు పెరుగుతుండడంతో బౌద్ధ నేతల సంప్రదాయ గృహమైన పోటాలా సౌధాన్ని మంగళవారం నుంచి మూసివేస్తున్నట్లు చైనా ప్రకటించింది.

## మందుపాతరలు పేల్చడంతో 15 మంది సైనికులు మృతి

### ఇస్లామిస్ట్ మిలిటెంట్లకు కేంద్రంగా మారిన బుర్కినాఫాసో

**బుర్కినాఫాసో, ఆగస్టు 10:** ఉత్తర బుర్కినా ఫాసోలో రెండు శక్తివంతమైన పేలుళ్ల జరగడంతో 15 మంది సైనికులు చనిపోయారు. గ్రామీణ ప్రాంతంలోని బామ్‌ప్రాదేశిక ప్రాంతంలో పౌరులు, సైనికులను సహజంగానే ఇస్లామిస్ట్ ఉగ్రవాదులు టార్గెట్‌చేసి హత్యలకు పాల్పడుతున్నారు. రహదారి వెంబడి అమర్చిన మందుపాతరలపైనుంచి రవాణా వాహనం వెల్లడంతో సైనికులు కొందరుచనిపోగా వారిని రక్షించేందుకువెళ్లినవారు కూడా మందుపాతరకు బలయినట్లు తేలింది. దేశంలోని కేంద్ర ఉత్తర ప్రాంతంలో ఈ సంఘటన గ్రామీణ బామ్ ప్రావిన్స్ రోడ్డులో చోటుచేసుకుంది. అల్‌ఖైదా, ఇస్లామిక్‌స్టేట్‌కు సంబంధించిన ఉగ్రవాదులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని ఈ ంసస్థలు ఈప్రాంతంలో 2015నుంచి చురుకుగా పనిచేస్తున్నట్లు ఆర్మీ ఒక ప్రకటన విడుదల చేసింది. రక్షణ చర్యలు చేపుడుతున్న క్రమంలోనే రెండో మందుపాతర రిమోట్‌సాయంతో పేల్చడంతో ఎక్కువ మంది మరణించారని ఒక ప్రనకటనలో తెలిపింది. కుట్రదారులు ఎవరన్న అంశంపై దర్యాప్తుసాగుతోంది. ఇప్పటివరకూ ఈ సంఘటనలకు బాధ్యులం మేమేననిఎవ్వరూ ముందుకురాలేదు. అంతకు24 గంటలకు ముందే గుర్తుతెలియని మిలిటెంట్లు ఉత్తర ప్రాంతంలోని గ్రామంపై దాడిచేసి ఐదుగురు పౌరులను, మరో ఐదుగురు వలంటీర్ మిలీషియా మెన్‌ను చంపివేసారు. అంతకు వారంరోజుల ముందు ఇస్లామిస్ట్ మిలిటెంట్లు నలు గురు సైనికులను, మరో తొమ్మిది మంది మిలీషియా సభ్యులను దాడిచేసి హత్యచేసారు. బుర్కినాఫాసో అధ్యక్షుడిని గద్దెదించేందుకు ఈ ఉద్రిక్త తలకు పాల్పడుతున్నారని ఆర్మీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే హింస తీవ్ర స్థాయికి చేరిందని ఖచ్చితంగా చర్యలుంటాయని వారు తెలిపారు. బుర్కినా ఫాసోలో వెల్లువెత్తుతున్న ఈ నిరసనలు, హింసకారణంగా ఇప్పటివరకూ 1.85 మిలి యన్లమంది నిరాశ్రయు లయ్యారు. పశ్చిమ ఆఫ్రికా సాహెల్ ప్రాంతంలో వేలాది మందిని మిలిటెంట్లు పొట్టన పెట్టుకున్నారు.

# ఎంపిల వినతి మేరకే పార్లమెంట్ సమావేశాలు వాయిదా: మంత్రి ప్రహ్లాద్ జోషి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ఎంపీల వినతి మేరకు షెడ్యూల్‌కు రెండు రోజులు ముందుగానే నిరవధికంగా వాయిదా వేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. పార్లమెంట్ సమావేశాలను షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 12 కంటే ముందుగానే ముగించడం తీవ్ర అసంతృప్తికి గురిచేసిందని, సభను నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని కాంగ్రెస్ పార్టీ చేసిన వ్యాఖ్యలపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. సభలో చర్చ జరగాలంటూ బయటకు చెప్పు కుంటూ అంతరాయం కలిగించడం, వాకౌట్ చేయడం ప్రతిపక్షాల ఎజెండాగా మారిందని విమర్శించారు. 'ప్రతిపక్షాలు చెబు తున్నట్లుగా వర్షాకాల సమావేశాలను షెడ్యూల్ కంటే 4 రోజులు కాదు, 2 రోజులు ముందుగా వాయిదా వేశాం. ప్రతిపక్ష సభ్యులు సహా పలువురు ఎంపీలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందంటూ సభలో కాంగ్రెస్ చేపట్టిన నిరసనలపై ఆయన స్పందిస్తూ, అవినీతి ఆరోపణలకు సంబంధించి ఒక కుటుంబం వ్యక్తిగత సమస్యలపై పార్లమెంట్ సమయాన్ని వృధా చేశారు. ప్రజాప్రయోజనాల కంటే ఒక కుటుంబాన్ని రక్షించడానికే ఎక్కువ ఆసక్తి చూపారు' అని ఎత్తిపొడిచారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ, రాహుల్‌ని ఇడి పలుమార్లు ప్రశ్నించిన విషయం విదితమే.

# లాలూజీ.. మీ ఇంట్లోకి పాము మళ్లీ వచ్చింది!

## నితీశ్‌తో పొత్తు నేపథ్యంలో బిజెపి కౌంటర్

**పాట్నా, ఆగస్టు 10:** అనేక రాజకీయ నాటకీయ పరిణామాల తర్వాత బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతోంది. బిజెపితో బంధాన్ని తెంచుకున్న జెడియు నేత నితీశ్ కుమార్ కొద్ది సేపట్లోనే ఆర్జెడీతో పొత్తుపెట్టుకుని పాత సంబంధాలను పునరుద్ధరించుకున్నారు. అయితే నితీశ్ తీరుపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. తాజాగా కేంద్రమంత్రి గిరిరాత్ సింగ్ ట్విట్టర్ వేదికగా, లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశిస్తూ కొత్త పొత్తుపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐదేళ్ల క్రితం లాలూ చేసిన ఓ ట్వీట్‌ను ఉటంకిస్తూ 'మీ ఇంట్లోకి పాము చొరబడింది' అని రాసుకొచ్చారు. అయితే దీని వెనుక ఉద్దేశమేంటంటే 2017లో ఆర్జెడీతో తెగదెంపులు చేసుకున్న నితీశ్ కుమార్, బిజెపితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఆ తర్వాత నితీశ్‌ను ఉద్దేశిస్తూ లాలూ అప్పుడు ఓ ట్వీట్ చేశారు. 'నితీశ్ ఓ పాము లాంటి వ్యక్తి. పాటు ఎలాగైతే కుబుసం విడుస్తుందో.. నితీశ్‌కు కూడా ప్రతి రెండేళ్లకోసారి కొత్త చర్మం వస్తుంది. ఇందులో ఏమైనా సందేహాలున్నాయా? అని అప్పట్లో జెడియు నేతపై విరుచుకుపడ్డారు. ఈ ట్వీట్‌ను ప్రస్తావిస్తూ కేంద్రమంత్రి గిరిరాజ్ విమర్శలు చేశారు. ఆ పాటు ఇప్పుడు మీ ఇంట్లోకి మళ్లీ వచ్చింది అంటూ చురకలంటించారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో జెడియు, ఆర్జెడీ, కాంగ్రెస్ కలిసి మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయం సాధించాయి. అప్పుడు నితీశ్ సిఎం అవ్వగా, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ డిప్యూటీ సిఎంగా ఉన్నారు. అయితే రెండేళ్లకే వీరి బంధానికి ముగింపు పలుకుతూ నితీశ్ కూటమి నుంచి తప్పుకొన్నారు. ఆ తర్వాత బిజెపితో జతకట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2020 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో మళ్లీ నితీశ్ సిఎం అయ్యారు. అయితే కూటమి ప్రభుత్వానికి తానే సారథ్యం వహిస్తున్నప్పటికీ, బిజెపి పార్టీ తన మాటను చెల్లుబాటు కానివ్వట్లేదని గతకొంతకాలంగా నితీశ్ అసంతృప్తిగా ఉన్నారు. తన రాజకీయ మనుగడకు బిజెపి నుంచి ముప్పు ఉందని భావించి, వెంటనే తన రాజకీయ చతురతను ఉపయోగించారు. బిజెపితో బంధాన్ని తెంచుకుని, మళ్లీ ఆర్జేడీతో చేతులు కలిపారు. కొత్త పొత్తు చర్చల సందర్భంగా నితీశ్, తేజస్వీతో మాట్లాడుతూ, గతమంతా మర్చిపోదామని, కొత్త అధ్యాయాన్ని ప్రారంభిద్దామని చెప్పినట్లు ఆర్జేడీ వర్గాలు తెలిపాయి.



## ఒక్కరోజులో కరోనా కేసులు 16,047, మృతులు 54

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,41,90,697

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,047 కేసులు నమోదయ్యాయి. 54 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,90,697కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,35,610 మంది కోలుకోగా 1,28,261 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,826కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.52 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,62,519కి చేరగా, 79,02,480మంది వరకు కోలుకున్నారు. 1,48,150మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,31,659కి చేరింది. అందులో 66,51,375మంది కోలుకున్నారు. 70,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,22,714కి చేరింది. అందులో 39,71,759మంది కోలుకున్నారు. 40,165మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,54,611కి చేరింది. అందులో 35,07,667మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,09,628 మందికి కరోనా సోకింది. 20,80,417మంది కోలుకున్నారు. 23,578మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 20,99,958కి చేరింది. అందులో 20,71,599 మంది కోలుకున్నారు. 21,405మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 19,73,394మందికి కరోనా సోకగా, అందులో 19,38,545మంది డిశ్చార్ అయ్యారు. 26,343మంది మరణించారు.

# పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలి
## - ఆదివాసీ మహాసభ డిమాండ్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తం 373 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ పూర్తయ్యేంత వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదివాసీ మహాసభ డిమాండ్ చేసింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో బుధవారం ఆదివాసీ మహాసభ రాష్ట్ర నాయకులు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41.15 కాంటూరులో 85 గ్రామాలు ముంపునకు గురవుతాయని, వారికి మాత్రమే మొదటి దశలో నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ చెల్లిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల చింతూరులో ప్రకటించారని గుర్తు చేశారు. కేంద్రం నిధులు ఇవ్వకపోతే రెండవ దశ సాధ్యం కాదని సీఎం ప్రకటించారన్నారు. ఈ విధంగా సీఎం ప్రకటించడంతో ఐదు లక్షలకు పైగా ఉన్న నిర్వాసితులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. వీరిలో మూడు లక్షల మంది ఎస్టీలు, 60వేల మంది ఎస్సీలు ఉన్నారన్నారు. ప్రభుత్వం మిగిలిన ఆంధ్రాలో 286 గ్రామాలు, తెలంగాణాలో రెండు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ కల్పించేంత వరకు ప్రాజెక్టు పనులు ఆపకపోతే ముంపు గ్రామాలన్నింటికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జులైలో వచ్చిన వరదల వల్ల ముంపు గ్రామాలు ఏ విధంగా తీవ్ర నష్టానికి గురయ్యాయో తెలిసిందన్నారు. ఈ పోలవరం జాతీయ ప్రాజెక్టును కేంద్రమే చేపట్టాలని ఆదివాసీ మహాసభ విజ్ఞప్తి చేస్తోందన్నారు. పెరిగిన ధరలనకనుగుణంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంచాలని, గిరిజనులకు పీసా చట్టం ప్రకారం అదనపు ప్యాకేజీ చెల్లించాలని మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు. కాగా, నివేదిక పోలవరం ప్రాజెక్టు విషమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అవగాహన ఒప్పందం లేదని తప్పుపట్టిందని గుర్తు చేశారు. వెంటనే ఒప్పందం చేసుకోవాలని సిఫార్స్ చేసిందన్నారు. ముంపు గ్రామాలన్నింటికీ నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ చెల్లించేంత వరకు ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసి నిర్మాణాలు చేపట్టరాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2007లో ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వం పాటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల మనుగడకు కీటకమైన 10వేల ఎకరాల ఉమ్మడి వనరులు జలమయమవుతున్నాయనానరు. వీరికి ప్రత్యామ్నాయం చూపించి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం సబ్ రిజిస్ట్రార్ విలువకు మూడు రెట్లు అదనంగా భూపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్‌వోఎస్‌ఆర్‌వీఎన్ఎన్ భూములకు వెంటనే పరిహారం చెల్లించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సిఫార్స్‌ల ప్రకారం సాగుకు యోగ్యమైన భూములనే భూమికి భూమిగా కేటాయించాలని కోరారు. డి.ఫారం పట్టా భూములకు కూడా భూసేకరణ చట్ట ప్రకారమే నోటిఫికేషన్ జారీ చేసి సేకరించాలనానరు. ఇళ్ళకు, చెట్లకు పరిహారం చట్టప్రకారమే నిర్ణయించి చెల్లించాలన్నారు. నిర్వాసితుల గృహ నిర్మాణాలను ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారమే నిధులు కేటాయించాలన్నారు. మొత్తం 12 డిమాండ్లను ప్రభుత్వం అమలుపర్చాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ మహాసభ చైర్మన్ జార్జి మిల్లర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యభక్తులు రెట్టింపవుతున్న వేళ!
## -ప్రత్యేక దర్శనాల భక్తులపై స్వల్పఆంక్షలు

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** ఆపదమొక్కులవాడు....అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని"ఎంతసేపు చూసినా తనివితీరదన్నట్లు సామాన్యభక్తులు మళ్ళీమళ్ళీ ఆ దివ్యమంగళరూపాన్ని దర్శించుకోవాలని ఉవ్విళ్ళూరుతుంటారు. దేశం నలుమూలల నుంచి భక్తులు తమ ఇష్టదైవం దర్శనానికి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి....కష్టాలు పడుతూ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు చేరుకుంటే గంటలుగంటలు క్యూలైన్లలో ,కంపార్టుమెంట్లలో వేచివున్నా ఆనందనిలయంలోనికి చేరుకోగానే తమ బాధనంతా మరచిపోయి క్షణకాలం పాటు దేవదేవుని దర్శనం చేసుకుని భక్తితో తన్మయులవుతుంటారు. అంతటి పవిత్రమైన, మహిమాన్వితగలిగిన శ్రీవేంకటేశ్వరుని దర్శనం అవకాశం కలిగితే మళ్ళీమళ్ళీ దర్శనం చేఉకోవడానికి సామాన్యభక్తులు ఆసక్తిచూపుతుంటారు. అలాంటిది ఇప్పుడు ఏకంగా రెండేళ్ళ తరువాత తిరుమలకు సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతిస్తుండటంతో రోజుకు 90వేలమంది వరకు భక్తులు వడ్డీకాసుల వెంకన్న దర్శనానికి తరలివస్తున్నారు. తరలివస్తున్న భక్తులతో తిరుమల రద్దీగా మారింది. తాజాగా మళ్ళీ ఏడుకొండలు భక్తులతో కిటకిటలాడుతోంది. గత శని,ఆదివారాలు వారాంతపురోజుల్లో రద్దీ అంతంతమాత్రంగానే కనిపించినా సోమవారం నుంచి మళ్ళీ భక్తులు భారీగా పెరిగారు. అనూహ్యంగా పెరిగిన రద్దీతో సర్వదర్శనానికి 15గంటలు సమయం పడుతోంది. తాజాగా బుధవారం ఉదయానికి వైకుంఠంలో 18కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి 12గంటలు సర్వదర్శనానికి కేటాయించారు. ఈ రద్దీ సాయంత్రానికి కొంత పెరిగింది. వేసవిసెలవుల రద్దీ తరువాత మళ్ళీ ఇప్పుడు భక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకోంటుండటంతో ఆగస్టు 11వతేదీ నుంచి 16వతేదీ వరకు తిరుమలకు భక్తులు పెరిగే అవకాశం వుందని టిటిడి వర్గాల అంచనా. ఈ అంచనాతో సర్వదర్శనానికి గంటల తరబడి కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో దర్శనానికి వేచివుండాల్సిన అవసరం ఉందని ముందుగానే టిటిడి ప్రకటించింది.ఈ నేపథ్యంలో దేశంలోని భక్తులు తమ తిరుమలయాత్రను పథకంతో రూపొందించుకుని రావాలని విజ్ఞప్తి చేసింది. అంతేగాక సామాన్యభక్తుల రద్దీ పెరుగుతున్న వేళ వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తమ దర్శనాలను మార్పుచేసుకోవాలని కోరింది. తిరుమలకు వచ్చి రద్దీతో ఇబ్బంది పడకుండా ఉండాలని సూచించింది. రానున్న సెప్టెంబర్‌లో 27వతేదీ నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మొదలుకానుండటం, తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసిమాసం రానుండటంతో ఆ రోజుల్లోనూ అక్టోబర్ 19వరకు ఈ ప్రత్యేక దర్శనాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు కూడా ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుని భక్తులకు సాఫీ దర్శనం చేయించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఆగస్టులో గత పదిరోజులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే ఆగస్టు 1న 71,450మంది భక్తులు, 2న 72,067 మంది, 3న 69,628 మంది భక్తులు, 4న 62,351మంది, 5వతేదీ 65,939మంది, 6న 79,525మంది, 7వతేఈద 81,903మంది, 8న 74,830మంది, 9వతేదీ 77,277మంది భక్తులకు మహా లఘులోనే దర్శనం చేయించారు. కాగా బుధవారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈనెలలో ,రానున్న సెప్టెంబర్‌లో సామాన్యభక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక దర్శనాల భక్తులు తమ తిరుమల యాత్ర మార్పుచేసుకోవాలని, అంతేగాక సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పునరుదద్దరించారు.



# ఎండి నాగభూషణంపై చర్యలు తీసుకుంటాం
## - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

**అనంతపురం సిటీ, ఆగస్టు 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న జెఎన్‌టియు సూపరింటెండెంట్ ఎండి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్

నాగభూషణంపై చర్యలు తీసుకుంటామని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియు సమావేశ మందిరంలో విసి రంగ జనార్ధన్ రిజిస్ట్రార్ శశిధర్‌తో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. జెఎన్‌టియు సూపరింటెండెంట్ నాగభూషణం తనను కలికిరి కళాశాలకు నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని, రాజకీయంగా ఒక కులం నేతలు కక్షగట్టి తనను బదిలీ చేశారని చేసిన ఆరోపణలు మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో విసి రంగ జనార్ధన్ నాగభూషణం చేసిన వ్యాఖ్యలపై బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి రంగ జాన్ధన్ మాట్లాడుతూ.. ఒక కులంపైన, నాయకులపైన ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం, మీడియాలో ప్రచారం కావడం జరిగిందన్నారు. గతంలో సైతం అనేక పర్యయాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో అనేక మార్లు సంజాయిషీ నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అతనిలో మార్పు రాకపోగా పదేపదే జెఎన్‌టియు ప్రతిష్ట దిగజార్చడంతోపాటు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి సమస్యలు ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి తప్పా సంస్థ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. జెఎన్‌టియులో పారదర్శకంగా పరిపాలన కొనసాగుతోందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. బదిలీల ప్రక్రియ సైతం పారదర్శకత పాటించాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసి పలు ప్రభుత్వ సంస్థలలో బదిలీల ప్రక్రియపై అధ్యయనం చేసి ఉద్యోగులకు అనుకూలంగా నిబంధనలను బదిలీల ప్రక్రియ కోసం కొత్తగా రూపొందించడం జరిగిందన్నారు. అయినప్పటికీ నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తున్న నాగభూషణంపై చర్యలు తీసుకుంటామని విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు.

# భక్తుల కోసం నిర్మించిన సత్రాలపై నిర్లక్ష్యం
## శివసదన్ అపరిశుభ్రతకు నిలయం - చైర్మన్ పరిశీలనలో వెల్లడి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 10 ప్రభాతవార్త:** ఎంతో దూరం నుంచి దేశ విదేశాల నుంచి భక్తి భావంతో వచ్చే నిరుపేద యాత్రికులు,భక్తులు బస సదుపాయాల్లేకుండా తల్లడిల్లుతుంటే వారి కోసం కోట్లు వెచ్చించి నిర్మించి సత్రాలపై ఎందుకింత నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. బుధవారం ఆయన ఆలయానికి సమీపంలోని శివసదన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇక్కడ వాతావరణం, పరిస్థితి, కోట్ల రూపాయలు వెచ్చించిన భక్తులు వసతి మూత పడటాన్ని గుర్తించి అధికారుల నిర్లక్ష్యంపై శివమెత్తారు. భక్తుల కోసం నిర్మించిన సదుపాయాల్ని వారికి వినియోగించక కొన్ని ఏమో ఓ శాఖకు మరి ఒకటేమో ఇంకొందరికి ధారాదత్తం చేయటం తగదని ఇంజనీరింగ్ విభాగానికి స్పష్టం చేసారు. శివసదన్‌ను ఆకస్మిక తనిఖీ: శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అతిధి గృహాలు భక్తులకు ఉపయోగపడటం లేదు. దూర ప్రాంతా నుంచి వచ్చే భక్తుల రోడ్ల మీద ప్లాట్‌ఫారాలపై కునుకు తీస్తుంటే వారి కోసం నిర్మించిన భవనాలు కొన్నిశాఖలకు కొందరు పలుకుబడి కల్గిన వారికి సోపానాలుగా మారాయి.ఈ నేపథ్యంలో బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు శివసదన్‌ను పరిశీలించారు. భరద్వాజ తీర్థం వెళ్ళు దారిలో నిర్మించిన శివసదన్ టూరిస్టు బస్టాండుకు వచ్చేయాత్రికుల సౌకర్యార్థం నిర్మించినట్లు గుర్తించారు. అయితే ఈ భవనాలను కొంత కాలం విద్యాసేవలో నిర్వహించారని కోవిడ్ కాలంలో రెండు సంవత్సరాల పాటు కోవిడ్ సెంటర్‌గా వాడుకున్నారని అధికారులు వివరించారు. సోమవారం చైర్మెన్ పరిశీలనలో గదులు అపరిశుభ్రంగా ఉండటం,రూములు నిరుపయోగంగా ఉండటం గుర్తించారు. ఇక్కడ పరిస్థితి ముక్కుమూసుకునేటట్లు ఉండటంతో స్పందించిన చైర్మెన్ వెంటనే ఇక్కడ పని చేస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్‌ను పిలిచి వెంటనే శుభ్రపరచాలని ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంతో మాట్లాడుతూ ఇక్కడ విద్యుత్ సరఫరా పనులను చేపట్టాలని,మరుగుదొడ్లను బాగు చేయాలని, కుళాయిలను బాగు చేయాలని నీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశిస్తూ నెలరోజుల్లో శివసదన్‌ను సిద్ధం చేసి భక్తులకు అందించాలని చైర్మెన్ ఇంజనీరింగ్ విభాగాన్ని దేశించారు.

దీనిని కళ్యాణ మండపంగా మార్చుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

వివాహాల సందర్భంగా కళ్యాణాలకు లేని సమయంలో భక్తులకు డార్మెంటరీలుగా ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.

ఆయనతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పసల సుమతి,రమాప్రభ,బుల్లెట్ శ్యాం,శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎఇఇ శివకిషోర్, శోభారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డు

**రుషికొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నోబుల్ శాంతి బహుమతి గ్రహీత (2014) బాలకార్మిక వ్యవస్థ



నిర్మూలనకు పాటుపడుతున్న సామాజిక కార్యకర్త కైలాష్ సత్యార్ధికి గీతం ఫౌండేషన్ అవార్డును అందజేయనున్నట్లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం వెల్లడించారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ. 10లక్షల రూపాయల నగదు బహుమతి ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ చేతుల మీదుగా ఆగస్టు 13వ తేదీన జరిగే గీతం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో అందజేస్తామన్నారు. కైలాస్ సత్యార్ధి బచ్‌పన్ బచావో ఆందోళన కార్యక్రమం ద్వారా లక్ష మంది బాల కార్మికులను వెట్టి చాకిరి నుంచి విమూక్తి కల్పించారు. బాలల పై లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలను చేయాని డిమాండ్ చేస్తూ దేశంలో 35రోజుల పాటు భారత్ యాత్ర నిర్వహించారు. అలాగే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గాను 103 ప్రపంచ దేశాలలో 80వేల కిలోమీటర్ల మేర గ్లోబల్ మార్చ్ నిర్వహించారు. ప్రపంచంలో బాల కార్మికుల విముక్తి కోసం జరిగిన అతి పెద్ద ఉద్యమాలకు కైలాస్ సత్యార్ధి నేతృత్వం వహించారు. కైలాష్ సత్యార్ధి చిల్డ్రన్ ్స ఫౌండేషన్ ద్వారా బాలల హక్కులపై నిరంతరం పోరాడుతున్నందకు గాను ప్రతిష్టాత్మక నోబుల్ శాంతి బహుమతి ని 2014లో అందుకున్నారు.

# జెఇఇ మెయియిన్‌లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన "(జెఇఇ) మెయిన్- 2022 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డు సాధించారు. అన్ని కేటగిరీల్లో 1, 3, 3, 4, 4, 5, 8, 8, 8, 8, 9, 10 వంటి 10లోపు 12 ఆలిండియా ర్యాంకులతో పాటు 100 లోపు 97 ర్యాంకులతో నారాయణ విద్యార్థులు రికార్డు సృష్టించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిఓ 4, 8, 10 వంటి 10లోపు 3 అత్యుత్తమ ర్యాంకులతో పాటు 100 లోపు 19 ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని నారాయణ



విద్యా సంస్థ డైరక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ధీరజ్ కే ఆలిండియా ఓపెన్ కేటగిరిఓ 4వ ర్యాంక్ అనికేత్ ఛటోపాధ్యాయ8వ ర్యాంక్ బి హరిన్ సాత్విక్ 10వ ర్యాంక్‌ను దక్కించుకున్నారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వ ర్యాంక్ సాధించిన ధీరజ్ నారాయణ జూనియర్ కాలేజీలో మాత్రమే కాకుండా 10వ తరగతి కూడా నారాయణ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌లో చదవడం గమనార్హం. అలాగే అన్ని కేటగిరిట్ల 100 లోపు 97 ర్యాంకులు, 1000 లోపు 571 ర్యాంకులతో రికార్డులు నెలకొల్పినట్టు తెలిపారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం జేఇఇ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించిన విద్యార్థులు 16000 లకుపైగా ఉన్నట్టు తెలిపారు. మొత్తం 2 దశల్లో జరిగిన జేఇఇ మెయిన్ పరీక్షల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయభేరి మోగించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఇఇ మెయియిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీ మెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కొరకు నిర్వహించే జేఇఇ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యా సంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఇఇ మెయిన్ నఉండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు తెలిపారు.

# ఎంపి గోరంట్ల మాధవ్ ఇంటి వద్ద సంబరాలు

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్తబ్యూరో** ఇటీవల హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై సోషియల్ మీడియాలో హల్‌ఛల్ చేసిన వీడియో ఒరిజినల్ కాదు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ప్రకటించడంతో ఎంపి గోరంట్ల మాధవ్



బాణాసంచాలు కాలుస్తున్న వైసీపీ నేతలు

అభిమానులు, వైసిపి పార్టీ శ్రేణులో పెద్ద ఎత్తున గోరంట్ల మాధవ్ ఇంటి వద్దకు చేరుకుని బాణా సంచాలను కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా బాణాసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. మేము మొదటి నుంచి చెబుతున్న విధంగానే ఇది ఫేక్ వీడియోగా నిర్ధారణ అయిందని ఇప్పటికైనా మాధవ్‌పై విమర్శలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేడు పున్నమి గరుడసేవ

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పవిత్రమైన పౌర్ణమి వేళ(నేడు) తిరుమలలో గరుడసేవ జరగ నుంది. శ్రావణపౌర్ణమికి అత్యంత ప్రాధాన్యత ఉంది. సాధారణంగానే ప్రతి నెలా పౌర్ణమి ఘడియలో తిరుమలలో శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై అధిరోహించి ఊరేగుతారు. గురువారం సాయంత్రం పౌర్ణమివెలుగుల్లో స్వామివారు రాత్రి 7గంటలకు గరుడవాహనంపై మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# పోలవరంలో నక్లీస్‌బండ్ ను పరిశీలించిన
## కేంద్ర బృందం తో పాటు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

**పోలవరం ప్రభాతవార్త:** గోదివరి వరదలకు ముంపు గురైన ప్రాంతాను కేంద్ర బృందమైన మినిస్ట్రీయల్ సెంట్రల్ టీమ్ సభ్యులు హైద్రాబాద్ కేంద్ర



వ్యవసయం,సహకార రైతు సంక్షేమ శాఖ జ్యూట్ విభాగం డైరెక్టర్ కె మనోహర్ కేంద్ర జలసంఘం,జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రాంతీయ డైరెక్టర్ పి దేవేందర్,ఢిల్లీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అరవింద్ బుధవారం పోలవరం చేరుకున్నారు.కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.పోలవరం సీడబ్ల్యూసి కార్యలయం గోదావరి నది తీరాన నక్లీస్ బండ్ వరదకు దెబ్బ తిన్న ప్రాంతాన్ని బృందానికి కలెక్టర్ చూపించారు.అనంతరం సమాచార శాఖ అధికారులు వదర ముంపు ప్రాంతాలను, వాటి వివరాలు ఏర్పాటు చేసిన ఫొటోఎగ్జిబిషన్ ద్వారా బృందానికి క్లుప్తంగా కలెక్టర్ బృందానికి వివరించారు.ఎడ్లగూడెం వద్ద గోదావరి వరదకు నక్లీస్ బండ్ దెబ్బతిన్న ప్రాంతాని పరిశీలించారు.ఎస్ ఇ కె శ్రీనివాసరావు,ఆర్డీవో ఝూనీ ్స రాణి,డీఎస్పి లతాకుమారి,తహసీల్దార్ బి సుమతి,ఎంపిడీవో శ్రీనివాస్,సిఐ విజయబాబు,ఎంపిపి సుంకరవెంకటరెడ్డి

# ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారం భం
## - 6వేల మంది రైతులకు లబ్ది చేకూర్చనున్న ప్రాసెసింగ్ యూనిట్
## వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి కాకాణి



ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో** మహిళా రైతులే డైరెక్టర్లుగా వ్యవహరించే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అయిన ముద్దలాపురం సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం ముద్దలాపురంలో ఏర్పాటు చేసిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేడు ప్రారంభించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీకి ఊతం అందించనుందన్నారు. జిల్లాలోని యువతకు , ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు రైతుల పంటలకు విలువ జోడించే సంస్థగా సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ పనిచేయనుందన్నారు. ఈ సందర్భంగా ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పేందుకు సహకారాలు అందించిన వాల్‌మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్, యాక్సియన్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ప్రాసెసింగ్ యూనిట్ సన్నకారు రైతులను వ్యాపార వేత్తలుగా మార్చి వారి ఉత్పత్తులకు మంచి ధర అందించనుందన్నారు. వాల్ మార్ట్ ఫౌండేషన్, ఇక్రిశాట్ సంస్థల సహకారంతో నిర్మించిన సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 6వేలమందిరైతులకు లబ్ది చేకూరనుందన్నారు. సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మహిళల నేతృత్వంలో నడిచే రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తుంది. వేరుశనగ, చిరు ధాన్యాలతో పలు రెడీ టు ఈట్, రెడిటు కుక్ ఉత్పత్తులను ప్రాసెసింగ్ యూనిట్‌లో తయారు చేయనున్నారు. ఈ ఉత్పత్తులకు ఫ్లిప్‌కార్ట్ సంస్థ మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తుంది. 8 మండలాలకు చెందిన 9 ఎఫ్‌పిఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు) సంస్థ నిర్వహణలో భాగం కానున్నాయి. ఈకార్యక్రమంలో వాల్‌మార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్, సీఓఓ జూలీగెర్కి, ఫ్లిప్‌కార్ట్ చీఫ్ కార్పోరేట్ ఎఫైర్స్ రజ్నీశ్‌కుమార్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిస్ హ్యూస్, యాక్సెస్ ప్రటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభివృద్ధిని యువతకు తెలియజెప్పాలి
## - ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గురునాధరావు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని యువతకు తెలియజెప్పాల్సిన అవసరం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు జెట్టి గురునాధరావు అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు బుధవారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని ఇందిరానగర్ కాలనీ నుంచి గురవాయిగూడెం, చక్రదేవరపల్లి జంక్షన్, పుట్లగట్లగూడెం, దేవులపల్లి వరకు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో గౌరవ యాత్ర నిర్వహించారు. తొలుత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెట్టి గురునాధరావు మాట్లాడుతూ భావితరాలకు కావలసిన జాతీయ సంపదను కాంగ్రెస్ పార్టీ సమకూరిస్తే నేడు కేంద్ర ప్రభుత్వం జాతి సంపదను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. బ్రిటరీష్ పాలన మాదిరిగా బానిస బతుకులు త్వరలో రానున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రజలకు అప్పులు, వడ్డీలు చూపిస్తున్నారన్నారు. దేశ ప్రజలు మేల్కోకపోతే దేశానికి శ్రీలంక పరిస్థితి రావచ్చన్న ఆందోళనను వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజనాల రామ్మోహన్‌రావు, చింతలపూడి నియోజకవర్గ నాయకులు మద్దాల ప్రసాద్, ముప్పిడి



శ్రీనివాస్, గౌతు సత్యేంద్ర, షేక్ హీరా హకీం, కృష్ణంరాజు, వెంకటరత్నం, ఉప్పే రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నులకాని నాగబాబు, మద్దిపట్ల శ్రీను, మద్దిపాటి శ్రీను, జాలా సీతారామయ్య, రొక్కం ఆదినారాయణ, ప్రగళ్ళపాటి కాశి, వీరవల్లి సోమేశ్వరరావు, మొగిలిసీడి శ్యామ్, ఆటో మూర్తి తదిరతులు పాల్గొన్నారు.

# తిరుమల బాలాజీనగర్ అభివృద్ధికి శ్రీకారం

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఇక్కడ నివాసముంటున్న స్థానికులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ సిద్ధంచేసి టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఆచరణలోకి తీసుకు వస్తున్నారు. ఇప్పటికే ఇఓగా ధర్మారెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత గత వారం స్వయంగా ఈ ప్రాంతంలో శ్రమదానం చేపట్టారు. స్థానికులు, టిటిడి అధికారులతో కలసి బాలాజీనగర్‌లో మురికికాలువల శుభ్రం, ముళ్లకంపలు, చెత్తాచెదారం తొలగించడం వంటివి చేపట్టారు. ఇంకా పేరుకుపోయిన ఇంటి నిర్మాణ వ్యర్థాలను తొలగించేలా చూశారు. తాజాగా బుధవారం ఉదయం ఇఓ ధర్మారెడ్డి బాలాజీనగర్‌ను సందర్శించారు. స్థానికులతో మమేకమై వారికి సౌకర్యాలు, సమస్యలు పై దృష్టి పెట్టారు. అంతేగాక వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.



# ఘనంగా శిద్ధారాఘవరావు పుట్టినరోజు వేడుకలు

**అమరావతి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు పుట్టినరోజు వేడుకలను శ్రీహరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా ఆలయ ఇన్‌చార్జి, ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుట్టినరోజు ఏర్పాట్లు మిన్నంటాయి.. తమ అభిమాన నాయకెుడి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. శిద్ధా రాఘవరావు దంపతులకు శిద్ధా సుధీర్‌కుమార్‌లకు, ఆలయ అర్చకులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు.. అనంతరం శిద్ధా రాఘవరావు దంపతులు, శిద్ధా సుధీర్‌కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్నసకల దేవతలకు ప్రతేయక పూజలు నిర్వహించారు. అనంతరం గోల్డెన్ గ్రానైట్ ఎ.గిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను శిద్ధా రాఘవరావు దంపతులు కట్ చేశారు. షిర్డీ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన గంధపు మాలను ఏ గిరి ఆధ్వర్యంలో శిద్ధా రాఘవరావు దంపతులకు విశేష ఆకర్షణగా నిలిచింది.. ఎం. వెంకటేశ్వర్లు, అంజనేయులు, లక్ష్మణ్ ఆధ్వర్యంలో శిద్ధా రాఘవరావు దంపతులకు పూల కిరీటం బహూకరించి తమ అభిమానం చాటుకున్నారు. మాజీ మంత్రి శిద్ధా పుట్టినరోజు సందర్భంగా గోల్డెన్ గ్రానైట్ ఎ.గిరి ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి.. చీమకుర్తి పరిసన ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సుమారు 1000 మందికి నోట్‌బుక్స్‌ను శిద్ధా రాఘవరావు విద్యార్థులకు అందజేశారు.. చీమకుర్తికి చెందిన ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేసి తన [illegible] చాటుకున్నారు.. చీమకుర్తి హరిహర క్షేత్రం సందడిగా మారింది. చీమకుర్తి కి చెందిన ప్రముఖులు వాసవీ ఆర్యవైశ్య సత్రం సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడు శిద్ధా నాగేశ్వరరావు, శిద్ధా [illegible] పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మిశెట్టి కిరణ్, బల్లికురవ లక్ష్మీ గ్రానైట్ మేనేజర్ ఉపుపటూరి కృష్ణరావు, లోహిత్, షేక్ గౌస్, సాయి బాబు, రావిపూడి లక్ష్మీ నారాయణ, ట్రాన్స్‌కో ఎస్‌ఇ సత్యనారాయణ, పలువురు అభిమానులు క్రరి పూర్ణచంద్, గ్రంధి కిరణ్, శ్రీహరి, సిఐ రాఘవేంద్ర, డాక్టర్ జవహర్, చలువాది బదరి నారాయణ, కందిమళ్ల గంగాధర్, శిద్ధా హనుమంతరావుఎ, శిద్ధా సాయిబాబు, శిద్ధా పెద్ద బాబు, చలువాది రమేష్, చీమకుర్తి రోటరీ క్లబ్ లయన్స్ క్లబ్, గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు దర్శి మందాడి, సుబ్బారావు, ఎడపల్లి రామబ్రహ్మం, బుల్లబ్బాయి, మణికంఠ, వెలుగువారి పాలెంసుబ్బారావు, బొగ్గవరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, కొల్లా భాస్కర్ సంకా కృష్ణమూర్తి, అంజిరెడ్డి, మోహన్, దర్శి గౌతమి



స్కూల్స్ చైర్మన్ కేశవరెడ్డి, గ్రంధి కార్తీక్, నూనె హేమంత్,
గ్రంధి శ్రీహరి, వాసవి ఆర్యవైశ్య మహిళలు, వాసవీ గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది, యాతం శ్రీనివాసరెడ్డి, కొమ్ము రవిచంద్ర, నూనె సుబ్రహ్మణ్యం, నూనె శివ,
సుబ్రహ్మణ్యం, శిద్ధా కాశీ దరనఇశ, ముండ్ల మూరు, కురిచేడు, దొనకొండ, కందుకూరు,మార్కాపురం, తాళ్లూరు, చీమకుర్తికి చెందిన అభిమానులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కుంభాభిషేకం, బ్రహ్మోత్సవాలు విజయవంతం

## - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**కాణిపాకం, ఆగస్టు 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవసా ్థనంలో జరుగనున్న ప్రధాన ఆలయ కుంభాభిషేకం, స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతంకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఆగస్టు 21న జరుగనున్న ప్రధాన ఆలయ కుంభాభిషేకం, 31 నుండి జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం సమన్వయ కమిటి సమావేశం ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో ఈనెల 21న ప్రధాన ఆలయ మహా కుంభాభిషేకం, 31 నుండి 21 రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించి కనీస వసతులు కల్పించాలని ఆయా శాఖలను ఆదేశించారు. ఇందులో భాగంగా భక్తలకు త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పారిశుద్ ్య పనులను గ్రామ పంచాయతీ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తగినంత మందితో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కాణిపాకంకు వచ్చే ప్రధాన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు భక్తులకు అత్యవసరమైన వైద్యసేవలందించేందుకు కావలసిన వైద్యసిబ్బందిని, మందులను సిద్దంగా వుంచుకోవాలని వైద్యశాఖాధికారులను ఆదేశించారు. ఈసందర ్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు మాట్లాడుతూ ఆలయంలో జరుగనున్న కుంభాభిషేకం, బ్రహ్మోత్సవాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అలాగే జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే వాహనాల నియంత్రణకు ఆలయ క్యూలైన్లో బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ఆలయ అధికారులతో సమన్వయం చేసుకుంటామని, భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈసమావేశంలో చిత్తూరు ఆర్డీవో రేణుక, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, తహశీల్దార్ సుశీల, ఎంపీడీఓ నిర్మలాదేవి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్‌లతో పాటు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాలపై జరిగిన అధికారుల సమన్వయ కమిటి సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పరిశీలన
కాణిపాకం ఆలయంలో జరుగనున్న ఆలయ మహాకుంభాభిషేకం, స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఎస్పీ రిషాంత్‌రెడ్డిలలో కలసి కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద చేపట్టిన ఏర్పాట్లు గురించి ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబులతో కలసి పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఛైర్మన్, ఈఓలకు సూచించారు. కలెక్టర్ వెంట ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా స్త్రీశక్తి కార్యక్రమం

## ప్రోత్సాహం,అవకాశం కల్పిస్తే మహిళల ఎదుగుదలకు ఆకాశమే హద్దన్న లోకేష్

**మంగళగిరి, ఆగష్టు 10, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని



ప్రారంభించారు. మంగళగిరి టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు ఉచితంగా అందించారు. 45రోజుల పాటు మొదటి బ్యాచ్‌లో 70మంది మహిళలు శిక్షణ పూర్తిచేసుకున్నారు. 30మంది టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందగా 40మంది బ్యూటిషియన్ కోర్సులో శిక్షణ పొందారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. వారి స్వయం ఉపాధి కోసం ఉచితంగా టైలరింగ్ మెషిన్లు అందజేశారు. తమకాళ్ళపై తాము నిలబడేందుకు నారా లోకేష్ ఇస్తున్న సహకారం ఎప్పటికీ మర్చిపోలేమని మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. 45రోజుల పాటు నిపుణులు ఇచ్చిన శిక్షణ తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని [illegible] అన్నారు. స్వయం ఉపాధి కోసం లోకేష్ ఉచితంగా అందజేసిన టైలరింగ్ మెషిన్లు తమకు జీవనాధారంగా ఉంటాయని వారు అన్నారు. మొదటి బ్యాచ్ విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళలకు అవకాశాలు, సహకారం అందిస్తే ఆకాశమేహద్దుగా దూసుకుపోతారని లోకేష్ అన్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా స్వయం శక్తిపై ఆధారపడి జీవించే విధంగా మహిళలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే స్త్రీశక్తి కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత మంది మహిళలకు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు నేర్చుకోవడానికి నియోజకవర్గంలోని మహిళల నుంచి విశేష స్పందన లభిస్తుందని రెండో బ్యాచ్ శిక్షణ కూడా ప్రారంభమైందని లోకేష్ అన్నారు. వివిధ విభిన్నమైన కోర్సులో మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా అందరికి స్వయం ఉపాధి కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంతపెద్ద ఎత్తున విజయవంతం చేయడం, మహిళలో అవగాహన కల్పించడంలో సహకరిస్తున్న మహిళా మిత్ర సభ్యులు, నియోజకవర్గం టిడిపినేతలు, కార్యకర్తలను లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. వివిధ కోర్సుల్లో శిక్షణ అందించడం, సంబంధించిన పనిముట్లు అందజేయడం ఒక ఎత్తు అయితే వారంతా వారి కాళ్ళపై వాళ్ళు నిలబడేలా సహకారం అందించడం మరో ఎత్తని లోకేష్ అభిప్రాయపడ్డారు. శిక్షణ పొందిన వారికి వివిధ సంస్థలతో మాట్లాడి జాబ్ వర్క్ ఇప్పిస్తే బాగుంటుందని కొంతమంది సలహా ఇచ్చారు. దానిపై దృష్టిపెట్టామని లోకేష్ అన్నారు. బ్యూటిషియన్ కోర్సులు పూర్తిచేసి త్వరలోనే వృత్తి ప్రారంభించే వారికి కిట్స్ కూడా అందజేస్తామని లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన టిడిపి ముఖ్యనేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## బోటు ప్రమాదంలో సురక్షితంగా బయటపడ్డ మత్స్యకారులు

**కావలి రూరల్(నెల్లూరు), ఆగస్టు 10 ప్రభాతవార్త** కర్ణాటక రాష్ట్రం మంగుళూరులోని అరేబియా సముద్రంలో జరిగిన బోటు ప్రమాదంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గానికి చెందిన 11 మంది మత్స్యకారులు మృత్యువుతో పోరాడి అతి కష్టం మీద బయటపడ్డారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గానికి చెందిన అల్లూరు, తుమ్మలపెంట, పెదరాముడుపాళెం, ఆదినారాయణపురంకు చెందిన 11 మంది మత్స్యకారులు బతుకుదెరువు కోసం మంగుళూరుకు వెళ్లారు. మరబోటులో అరేబియా సముద్రంలో చేపలు వేట సాగిస్తుండగా అలల ఉధృతికి బోటు క్రింద భాగంలో ఒక భాగం విరిగిపోయింది. నీరంతా బోటులోకి వస్తుండటం గమనించి మత్స్యకారులు భయాందోళన చెందారు. వెంటనే సమీపంలో వున్న మత్స్యకారులకు సమాచారం ఇచ్చారు. వారు మరో బోటులో ప్రమాద ప్రాంతానికి చేరుకొని 11 మందిని అతికష్టం మీద కాపాడగలిగారు.

## ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహారంలో ప్రభుత్వ తీరు అనుమానాలకు తావిస్తోంది

### - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. సంఘటన జరిగి ఆ వీడియో బహిర్గతం అయిన వెంటనే అతనిపైన కఠిన చర్యలు ఉంటాయని లీగల్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం. తర్వాత అదేమంత ముఖ్యవిషయం కాదని సజ్జల రామకృష్ణారెడ్డి దాన్ని దాటవేశారు. హోంమంత్రి అయితే అన్ని కోణాల్లో పరిశీలన చేస్తున్నామని, ఫోరెన్సిక్ నివేదిక రావాల్సి ఉందని చెప్పడం జరిగింది. తీరా ఈ రోజు అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప ప్రెస్ మీట్ చూస్తే సత్యాన్ని ప్రభుత్వమే సమాధి చేయడానికి పూనుకున్నట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. ఎవరో వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారంటా..అతని ఫిర్యాదు మేరకు పరిశీలన చేస్తే అది ఒరిజినల్ వీడియో దొరకలేదట, మార్పింగ్‌కు, ఎడిటింగ్‌కు అవకాశం ఉందని వీళ్ళు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జుబుక్సాకరమైన వీడియో దృశ్యం ఒక పార్లమెంట్‌కు సంబంధించి బయటకి వస్తే వెంటనే అతన్ని సస్పెండ్ చేసి ఫోరెన్సిక్ నివేదిక వెంటనే తెప్పించి అతనిపైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం మీన మేశాలు లెక్కిస్తోంది. ఢిల్లీ స్థాయిలో తెలుగు వారి పరువు తీసిన గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంలో ముఖ్యమంత్రి దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారంటే వీళ్లకి ఎంత వక్రబుద్ధి ఉందో అర్థం అవుతోందన్నారు. అలాగే ఏమి చేసినా చర్యలు ఉండవు వైసీపీలో ఎంత అసహ్య కరమైన వీడియోలు వచ్చినా మీకు ఏమీ కాదనే ఒక భరసా ఆ పార్టీ నాయకులకు ఇచ్చినట్లు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే అతనితో రాజీనామా చేయించి ఉంటే, అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కొంతలో కొంత వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి ఉండేవారు. దీన్ని కప్పిపుచ్చడానికి స్వయంగా ముఖ్యమంత్రి పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఈ కపట నాటకానికి తెరదీశారు. దీన్ని అందరూ కూడా అసహించుకుంటున్నారు. నిజంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదుకదా.. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లో కొనసాగే అర్హత కోల్పోయారు. ఆ వీడియోల ఉన్నది గోరట్ల మాధవ్ అవునా కాదా.. అతను చేసిన నగ్న ప్రదర్శన వాస్తవమా కాదా.. వీడియోలో ఇంకో వీడియో తీస్తే.. అతని జుగుప్సాకర వీడియో సభ్యసమాజం తలదించుకునేలా ఉందా లేదా ఎందుకు మీరు చర్యలు తీసుకోవడం లేదని నేను అడుగుతున్నా, కచ్చితంగా దీనిపై తెలుగు దేశం ప్రభుత్వం పోరాడుతుంది. ఈ వైసీపీ కీచక పార్టీని భూ స్థాపితం చేసే వరకు కూడా విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా స్పష్టంగా ప్రకటిస్తున్నా నన్నారు.



## కోర్కెల రొట్టెలను ఇచ్చిపుచ్చుకున్న భక్తులు

### -బారా షాహీదు సమాధులను దర్శించుకున్న జనం

**నెల్లూరుటౌన్,ఆగస్టు 10 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఘనంగా జరుగుతోంది. రొట్టెల పండుగ రెండోవ రోజు బుధవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బారాషాహీద్ దర్గాలను దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్నారు. నెల్లూరు రొటె ్టల పండుగ సంధర్భంగా స్వర్ణాలచెరువులో కొర్కెల రొట్టెల అందుకుంటే కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. దీంతో ప్రతీ ఏడాది రొట్టెల పండుగకు లక్షల మంది భక్తులు హాజరై కోర్కెల రొట్టెలు అందుకుంటున్నారు. మందుగా భక్తులు దర్గాలోని బారా షహీదుల సమాధులను దర్శించి ప్రార్ధనలు నిర్వహించుకుని తర్వాత పక్కనే ఉన్న స్వర్ణాల చెరువులో పవిత్ర సాన్నాలు అచరించి రొట్టెలు అందుకుంటున్నారు. మరో వైపు భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేసారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం భక్తులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్వయంగా అన్నదానం చేశారు.

## నా ప్రయాణం జగన్‌తోనే..

### - మాజీ మంత్రి బాలినేని



**ప్రభాతవార్తప్రతినిది, ఒంగోలు:** తాను జనసేన పార్టీలో చేరుతున్నట్లు కొన్ని చానెల్స్‌లో ప్రచారం చేయడం జరిగిందని, ఇది పూర్తిగా అవాస్తవం అని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలతో హైదరాబాద్‌లోని తన స్వగృహంలో చిన్న సమావేశం జరిగింది. ఆ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే కూడా హాజరవడం జరిగిందని తెలిపారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు నాయకులను, ఎమ్మెల్యేలను సమన్వయ పరిచి అందరూ ఒక తాటిపై నడవాలని వారికి సూచించానని తెలిపారు. ఆ కార్యక్రమంలో కార్యకర్తలతో మాట్లాడటం తాను జనసేన పార్టీలోకి వెళ్తున్నట్లు కొన్ని చానెల్స్ అసత్య ప్రచారాలు చేశాయని తెలిపారు. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నించడం మంచిపద్దతి కాదని ఆ చానెళ్లకు సంబంధించిన వ్యక్తులకు ఆయన సూచించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ బిక్ష పెట్టారని, జీవితాంతం ఆ కుటుంబంతోనే ప్రయాణిస్తానని తెలిపారు. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పవన్‌కళ్యాణ్ ట్వీట్ చేస్తే దానికి సమాధానంగా స్పందించానని తెలిపారు. చేనేతలకు వైఎస్సార్ కాని, జగన్ గాని ఎంతో మంచి కార్యక్రమాలు చేశారని తెలిపారు. నేతన్న నేస్తం అనే పథకాన్ని పెట్టి రూ.24వేలు చేనేతలకు ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ మధ్య కాలంలో తనపై కొంత మంది వ్యక్తులు వ్యకి ్తగతంగా బురదజల్లుతున్నారని, అలాంటి వారిని భవిష్యత్తులో సహించబోనని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. కార్యకర్తలకు న్యాయం చేయడానికి ఎంత వరకైనా పోరాడుతానని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధికి తన శక్తిమేరకు కృషిచేస్తానని ఈ సందర్భంగా బాలినేని హామీ ఇచ్చారు.

## నాందేడ్-తిరుపతి-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**- గుంతకల్లు రైల్వే, ఆగస్టు 10 ప్రభాతవార్త** పసిద్ధ పుణ్యక్షేత్రాలైన మహారాష్ట్రాలోని నాందేడ్-ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలను సందర్శించాలనుకునే ప్రయాణికులకు సౌకర్యాలు, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నాందేడ్-తిరుపతి-నాందేడ్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి హుజుర్‌సాహేబ్ నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07641 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈన ఎల 15,22 తేదీల్లో ప్రతి సోమవారం రాత్రి 10:45 నాందేడ్‌లో బయల్దేరి, పూర్ణా 11:30/35, పర్బనీ 12:23/25, గంగాఖేర్ 01:04/05, పర్ణివైద్యనాథ్ 02:10/30, లాతూర్‌రోడ్ 3:35/37, ఉద్గీర్ 04:10/11, భల్కీ 04:40/45, బీదర్ 05:20/21, జహీరాబాద్05:50/51, వికారాబాద్‌ఉదయం 07:25/27, లింగంపల్లి 08:15/17, సికింద్రాబాద్ 09:35/50, కాచిగూడ 10:18/20, ఉమ్దానగర్ 10:39/40, షాద్‌నగర్ 11:04/05, మహబూబ్‌నగర్ 11:48/50, గద్వాల మధ్యాహ్నం 12:49/50, కర్నూలు 01:48/50, ద్రోణాచలం (డోన్)03:25/30, గుత్తి 4:39/40, తాడిపత్రి 05:29/30, కడప 07:14/15, రాజంపేట 07:58/8:00, రేణిగుంట 09:08/10 తిరుపతి మంగళవారం రాత్రి 10:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హుజూర్ సాహేబ్ నాందేడ్ వెళ్లే నెంబర్ 07642 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16, 23 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 11:50 గంటలకు తిరుపతి నుంచి 11:50 గంటలకు బయల్దేరి, రేణిగుంట అర్ధరాత్రి 12:10/12, రాజంపేట 01:10/12, కడప 01 :50/52, ఎర్రగుంట్ల 02:40/41, తాడిపత్రి 03:40/41, గుత్తి 04:20/22, ద్రోణాచలం (డోన్) ఉదయం 06:10/12, కర్నూలు 6:40/42, గద్వాల 07:45/46, మహబూబ్ నగర్ 09:00/02, షాద్‌నగర్ 9:50/51, ఉమ్దానగర్ 10:10/11, కాచిగూడ 10:40/42, సికింద్రాబాద్ 11:30/35, లింగంపల్లి మధ్యాహ్నం 12:15/17, వికారాబాద్ 1:10/12, జహీరాబాద్ 02:00/01, బీదర్ 02:45/46, భల్కీ 15:25/26, ఉద్గీర్ సాయంత్రం 04:05/06, లాతూర్ రోడ్డు 04:55/57, పర్ణివైద్యనాద్ 06:45/7:00, గంగాఖేర్ 7:20/21, పర్బనీ 9:00/02, పూర్ణా 9:00/02, పూర్ణా 9:40/45, హుజూర్ సాహేబ్ నాందేడ్‌కు బుధవారం రాత్రి 11: 45 గంటలకు చేరుకుంటుంది.

# పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:**
శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే వైదిక కార్యక్రమాలలో యాత్రికులు, సిబ్బంది వల్ల తెలిసీతెలియక చేసిన దోషాల నివృత్తికి ఏటా మూడురోజులు చేపట్టే పవిత్రోత్సవాలు బుధవారం మధ్యాహ్నం పూర్ణహుతితో ముగిశాయి. సోమవారం ఉదయం ఆలయంలోని సంపంగి ప్రాకారంలో యాగశాలలో మొదలైన పవిత్రోత్సవాల వైదిక కార్యక్రమాలు మూడురోజులు ఉదయం ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారికి పాలు, పెరుగు, తేఊనె, చందనం, కొబ్బరిజలం, సుగంధద్రవ్యాలతో విశేష అభిషేకం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులకు అలంకరించిన పవిత్రమాలలకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కర్పూర హారతులిచ్చారు. పలు రకాల పండ్లు నేవేదించారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. 1962వ సంవత్సరం నుంచి టిటిడి ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. పవిత్రోత్సవాలతో ఆలయంలో స్వామివారికి జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం. సంజీవని ఆరోగ్య రథం


### - దుగ్గిరాలలో సంజీవిని ఆరోగ్యరథం ప్రారంభోత్సవంలో నారా లోకేష్

దుగ్గిరాల, ఆగస్టు 10, ప్రభాతవార్త: తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలో గ్రామీణుల కోసం తొలిసారిగా సంజీవని ఆరోగ్య రథం పేరుతో మొబైల్ హాస్పిటల్ ఆలోచనకు కార్యరూపం ఇచ్చారు.. దుగ్గిరాల టిడిపి కార్యాలయం వద్ద పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు సంజీవని ఆరోగ్య రాన్ని లోకేష్ ప్రారంభించారు.. లక్ష్మీనరసింహా గోల్డ్ స్మిత్ సొసైటీ ఆధ్వర్యలో ఆరోగ్య రథం సేవలు నిర్వహించనున్నారు. ఆరోగ్యరథంలో అత్యాధునిక చికిత్సా పరికరాలు, పరీక్షల యంత్రాలు, ఎమర్జెన్సీకి అవసరమైన సామగ్రిని నారా లోకేష్ సొంత ఖర్చులతో సమకూర్చారు. ఈ వాహనంలో ఒక జనరల్ ఫిజీషియన్ అయిన డాక్టర్, క్వాలిఫైడ్ ఫార్మాసిస్ట్, ఫిమేల్ నర్స్, కాంపౌండర్ ఉంటారు. డాక్టర్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షిస్తారు. ఈ ఆరోగ్య రథం వద్దే 200 మందికిపైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడ పూర్తిగా ఉచితంగా చేస్తారని తెలిపారు. అవసరమైనవారికి మందులు అందిస్తామన్నారు.. అందరికీ ఆరోగ్యమస్తు.. ప్రతి ఇంటకి శుభమస్తు అనే నినాదంతో చేపట్టిన ఈ ఆరోగ్యరథం ఏఊరు ఏ సమయంలో సందర్శిస్తుందో ముందుగా షెడ్యూల్ చేసి వారికి సమాచారం ఇస్తారు. త్వరలో మంగళగిరి, తాడేపల్లిలో సంజీవని ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని లోకేష్ తెలిపారు..
వైద్యం కోసం ఖర్చు చేయలేని పేదలకు సేవలు అందించటం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెదేపా ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి గోరంట్ల వీడియో టిడిపి కుట్ర

### -తిరుమలలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్‌ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో న్యూడ్‌పై జరిగిన దుష్ప్రచారం అసత్యమని, ఇదంతా ప్రతిపక్ష తెలుగుదేశం కుట్రఅని రాష్ట్రమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. యూకె దేశం నుంచి వచ్చిన ఒక మార్ఫింగ్ వీడియోను టిడిపి నాయకులు సామాజిక మాధ్యమంలో వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. తాజాగా ఈ వీడియోపై మార్ఫింగ్ అని ల్యాబ్‌లో కూడా తేలిపోయిందన్నారు. తిరుమలలో ఉన్న మంత్రి బుధవారం రాత్రి శ్రీకృష్ణ అతిధి గృహంలో మీడియాప్రతినిధులతో మాట్లాడుతూ నిజానిజాలు తెలుసుకోకుండానే ఒక బిసి ఎంపి, నిజాయితీ గల ఒక మాజీ పోలీసు అధికారి ఎంపి గోరంట్ల మాధవ్‌పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదన్నారు. మహిళలతో అశ్లీల కాల్‌వీడియో వ్యవహారంపై పోలీసు శాఖ విచారణ జరిగిందని, అది కల్పితమని తేలిందన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు అందలేదన్నారు. బిసిలను ఓట్లువేసే యంత్రాలుగా చంద్రబాబు వాడుకున్నారని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్ చీఫ్ పాలిట్రిక్స్ చేస్తున్నారని మంత్రి నాగేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలకు మేలుచేసే విధంగా చంద్రబాబు పోరాటాలు చేయాలని మంత్రి కారుమూరి హితవు పలికారు. కాగా శ్రీవారి దర్శనార్థం బుధవారం సాయంత్రం తిరుమలకు వచ్చిన ఆయన అతిధిగృహంలో ఎంపి గోరంట్ల వ్యవహారంపై మాట్లాడారు.



# వంటకాలతో అజాదీ అమృత్ మహోత్సవాలు

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత 75వ స్వాతంత్ర దినోత్సవాలు సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అజాదీ అమృత్ మహోత్సవాలకు మద్దతుగా వినూత్న రీతిలో జాతీయతను పెంపొందించేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా విజయవాడకు చెందిన ప్లాట్‌ఫాం-65 అనే రెస్టారెంట్ వినూత్న కార్యక్రమానికి తెరదీసింది. 75రకాలతో త్రివర్ణాల కలగలుపుతో రూపొందించింది. ఈ వంటకాలతో ప్రదర్శన నిర్వహిస్తోంది.
ఈ నెల 11 నుంచి నెలరోజుల పాటు తాము ఈ ప్రదర్శనను నిర్వహిస్తామని రెస్టారెంట్ నిర్వాహకులు సద్గుణ్‌పాథా తెలిపారు.
మొత్తం 75 రకాల వంటకాలు ఈ మెనులో ఉంటాయని, కేవలం 75వ స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా ఈ వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసామని తెలిపారు

# కొడుకును ప్రభుత్వ కాలేజీలో చేర్పించిన జేసీ

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 10 ప్రభాతవార్త** చిన్నపాటి ఉద్యోగులే తమ పిల్లలను ప్రైవేట్-కార్పోరేట్ విద్యాసంస్థలలో చేరుస్తున్న ప్రస్తుత కాలంలో ఐఏఎస్‌హోదా కలిగిన ఓ జాయింట్ కలెక్టర్ తన కుమారుడ్ని ప్రభుత్వ (మునిసిపల్) జూనియర్ కాలేజీలో చేర్పించడం గమనార్హం. వివరాల్లోకి వెలితే శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ తన కుమారుడైన త్రివిక్రమ్‌ను బుధవారం నెల్లూరు
వీఆర్ కాలేజీ సమీపంలోని ప్రభుత్వ (మునిసిపల్) జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండీయర్‌లో చేర్పించారు. కొడుకును తీసుకొని స్వయానా కాలేజీకి వచ్చిన జేసీ అడ్మిషన్ ఫారమ్ తానే పూర్తిచేసి ప్రిన్స్‌పాల్‌కు అందజేయడం గమనార్హం.



# మాస్టర్ బ్లాస్టర్ కొత్త అవతారం

**ముంబయి:** టీమిండియా దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కొత్త అవతారమెత్తాడు. తన సోదరుడు నితిన్ టెండూల్కర్ కుమార్తెపెళ్లి సంద ర్భంగా సచిన్ సాంప్రదాయ దుస్తుల్లో మెరిశాడు. గోధుమ కలర్‌షేర్వాణీధరించిన సచిన్ ఎర్రతల పాగాతో రాజవంశీయుడిగా కనిపించాడు. ఇదే న్యూస్ సచిన్ స్వయంగా ట్వీట్‌చేసాడు. వెడ్డింగ్.. షాదీ సెలబ్రేషన్ అంటూ హ్యాష్‌ట్యాగ్ జతచేసాడు. నా అన్న నితిన్‌కూతురు పెళ్లి అందుకే ఈ డ్రెస్‌తో పాటు ఫేటాను ధరించానంటూ ట్వీట్‌చేసాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్‌యువరాజ్‌సింగ్ సరదాగా స్పందించాడు. సచిన్‌ను టీజ్‌చేస్తూ ఓయ్ సచిన్‌కుమార్ హే అంటూ పేర్కొన్నాడు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్ 2 సూర్యకుమార్



**దుబాయ్:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ మిస్టర్ 360 సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానం అందుకోలేకపోయాడు. బుధవారం ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో సూర్య 805 పాయింట్లతో తన రెండోస్థానం నిలబెట్టుకోగలిగాడు. ఇక పాక్ కెప్టెన్ బాబర్ ఆజామ్ 818 తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సత్తాచాటిన సూర్యకుమార్ యాదవ్ పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజమ్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి వెళతాడని అందరూ అంచనావేసారు. కాని వెస్టిండీస్‌తో చివరి టి20లో ఆతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ రెస్ట్ ఇచ్చింది. దాంతో 805 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ రెండోస్తానంలోనే నిలవాల్సి వచ్చింది. మహ్మద్ రిజ్వాన్, ఎయిడెన్ మార్క్‌రమ్, డేవిమలన్ వరుసగా 3,4,5 ర్యాంకుల్లో కొనసాగారు. వెస్టిండీస్‌తో ముగిసిన ఐదు టి20ల సిరీస్‌లో నిలకడగా రాణించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలుపైకి ఎగబాకి 19వ స్థానంలోనిలిచాడు. చివరి టి20లో అయ్యర్ 40 బంతుల్లోనే 64 పరుగులుచేసాడు. ఈ సిరీస్‌లో మొత్తంగా 115 పరుగులు సాధించిన టీమిండియా యువ వికెట్‌కీపం బ్యాటర్ రిషబ్‌పంత్ 66వ స్థానంనుంచి 59వ ర్యాంకుకు చేరాడు. భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ 528 పాయింట్లతో 32వ స్థానానికి పడిపోగా కెఎల్‌రాహుల్ 555 పాయింట్లతో 25వ స్థానంలోనిలిచాడు. ఇక భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 599 పాయింట్లతో 16వ స్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా లెగ్‌స్పిన్నర్ రవిబిష్ణోయ్ దుమ్మురేపాడు. వెస్టిండీస్‌తో టి420 సిరీస్‌లో ఎనిమిది వికెట్లు తీసిన ఆతడు ఏకంగా టాప్50లోకి చేరాడు. 481 పాయింట్లతో కెరీర్‌బెస్ట్ 44వ ర్యాంకు సాధించాడు. సిరీస్‌లో రెండోమ్యాచ్‌లో ఆరువికెట్లుతో రాణించినా విండీస్‌బౌలర్ ఒబెడ్‌మెకాయ్ 28వ స్థానంనుంచి 35వ స్థానానికి పడిపోయాడు. ఇక టీమిండియా పేసర్ హర్షల్‌పటేల్ విషయానికొస్తే ఒకస్థానం దిగజారి 28వ ర్యాంకుకు పడిపోయాడు. మరోఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ తొమ్మిదో ర్యాంకుకు దిగజారాడు. ఇలా ఉంటే ఆస్ట్రేలియా స్టార్‌జోష్ హేజిల్‌వుడ్ 792 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



# నా కౌంట్‌డౌన్ మొదలైంది

## టెన్నిస్ తార సెరీనా విలియమ్స్

**న్యూయార్క్:** గెలిచితీరాలన్న లక్ష్యంతో టెన్నిస్‌కోర్టులో ప్రవేశించిన అమెరికా టెన్నిస్‌తార సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌స్లామ్‌లను తన ఖాతాలో వేసుకుంది. అలా గెలుస్తూనే స్టెఫీగ్రాఫ్, క్రిస్ ఎవర్ట్, మార్టినా నవ్రాతిలోవా వంటి దిగ్గజాలను దాటేసింది. 2017లో రెండునెలల గర్భిణిగా ఆసీస్ ఓపెన్ సాధించింది. ఆమెకు 23వ టైటిల్‌గా ఆసీస్ ఓపెన్ నిలిచింది. మార్గరెట్‌కోర్టు దాటేందుకు యత్నించి అడుగుదూరంలోనే నిలిచింది. ఆసమయంలో ఆమె కుటుంబానికే ప్రాధాన్యం ఇచ్చింది. ఇపుడు ఈ 41 ఏళ్ల టెన్నిస్ దిగ్గజం ఆటకు వీడ్కోలు చెపుతోంది. వ్యక్తిగత జీవితం పిల్లలు ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని ఎప్పుడూ అనుకోలేదని, అది న్యాయం కాదని, కానీ నాకు ఇపుడు 41 ఏళ్లు. నేను ఏదో ఒకటి ఇవ్వాలి. నేనుగనుక ఒక అబ్బాయి అయితే ఇప్పుడే రిటైర్‌మెంట్‌గురించి ఆలోచించాల్సిన అవసరం ఉండేదికాదు. నాభార్య పిల్లల్ని కనేందుకు శారీరక శ్రమకు గురవుతుంటే నేను ఆటపై దృష్టిపెట్టి విజయాలు సొంతంచేసుకునేదాన్ని. టామ్‌బ్రాడీకంటే ఎక్కువ ఆడేదాన్ని. రిటైర్మెంట్ అన్న పదమే నాకు నచ్చదు. అది ఆధునిక పదంలా ఉండదు. వీడ్కోలుగురించి చాలారోజులుగా ఆలోచిస్తున్నా. జీవితంలో భిన్నదిశలో ప్రయాణించడానికి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వస్తుంది. ఆ సమయంలోనే చాలా కష్టంగా ఉంటుంది. నా కౌంట్‌డౌన్ మొదలైంది అంటూ తన వీడ్కోలుగురించి ఉద్వేగంగా స్పందించింది. రిటైర్మెంట్‌కు ఖచ్చితమైన గడువు చెప్పలేదు. యుఎస్ ఓపెన్‌లో పాల్గొంటానని చెప్పింది. ఇక కుటుంబపరంగాచూస్తే సెరెనా భర్త అలెక్సిస్ ఒహానియన్. ఆయన రెడిట్ సహ వ్యవస్థాపకుడు. 2017లో వారికి ఒక పాప ఒలింపియా జన్మించింది. టెన్నిస్ తర్వాత సెరెనా తన వెంచర్‌క్యాపిటల్ సంస్థపై ఫోకస్ పెట్టాలనుకుంటున్నది. దీనికి కింద మహిళలు, ఇతర వర్ణాలవారి వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది.

# ముంబయి ఇండియన్స్ రెండు విదేశీ జట్లకు పేర్లుఖరారు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన టీమ్‌గా నిలిచినముంబయి ఇండియన్స్ ఇతర టి20 లీగ్‌ల్లో కొనుగోలు చేసిన రెండు జట్లకు పేరుపెట్టింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ యుఎఇ క్రికెట్‌లీగ్‌తోపాటు దక్షిణాఫ్రికా లీగ్‌లోను ఫ్రాంచైజీలు కొనుగోలుచేసింది. ఈ రెండు జట్లకు ముంబై ఇండియన్స్ బ్రాండ్‌ప్రతిబింబించే పేర్లుపెట్టింది. యుఎఇలీగ్‌లో జట్టుకు ఎంఐఎమిరేట్స్, దక్షిణాఫ్రికాలో కొనుగోలుచేసిన ఫ్రాంచైజీకి ఎంఐకేప్‌టౌన్‌గా పేర్లుపెట్టింది. ఈసమాచారం ముంబై ఇండియన్స్ తన అధికారి ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. ఈరెండుజట్లకు స్వాగతం పలుకుతున్నామనే క్యాప్షన్‌తో ఒక ప్రకటన విడుదలచేసింది. ఫ్రాంచైజీల పేర్లతోపాటు అదే జెర్సీలను ఆటగాళ్లు ధరిస్తారని ప్రకటించింది. ముంబై ఇండియన్స్ జెర్సీ బ్లూ,గోల్డ్‌లతోకలిసిన దుస్తులే యుఎఇ, దక్షిణాఫ్రికా క్రికెట్ లీగ్‌లలో కొనసాగిస్తారు. నీతా అంబాని మాట్లాడిన వ్యాఖ్యలు కూడా ట్విట్టర్‌లో పోస్టుచేసారు. మా వన్‌ఫ్యామిలిలోకి సరికొత్త ఫ్రాంచైజీలు ఎంఐ ఎమిరేట్స్ ఎంఐ కేప్‌టౌన్‌ను స్వాగతించడం చాలా సంతోషాన్నిస్తున్నది.ఎంఐతో మాకు క్రికెట్‌కు మించిన అనుబంధం ఉంది. ఇక మా తాజా ఫ్రాంచైజీలు ఒకేనైతికతను అనుసరిస్తాయి. ముంబయి ఇండియన్స్ స్థాయిని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళతాయని ఖచ్చితంగా నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా క్రికెట్‌లీగ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కొనుగోలుచేసిన జోహాన్నెస్‌బర్గ్ ఫ్రాంచైజీకి జోహాన్స్‌బర్గ్ సూపర్‌కింగ్స్‌గా పేరుపెట్టింది. ఇదే అంశాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించింది.

# మీ ప్రేమతో నన్ను.. చంపేసేటట్టున్నారు!

## శిఖర్‌ధావన్ ఫన్నీ విడియో



**న్యూఢిల్లీ:** ఫన్నీ వీడియోలు తయారుచేయడంలో సీనియర్ క్రికెటర్ శిఖర్‌ధావన్‌కు మించినోళ్లు ఉండరు. ఎవరైనా తెలిసిన వాళ్ల ఇంటికి వెళితే వాళ్లుచేసే అతిథి మర్యాదలు మామూలుగా ఉండవు. తిండిసమయంలో ఈ ప్రేమ మరింత ఎక్కువవుతుంది. మనం వద్దన్నా కూడా తినండి తినండి అంటూ వడ్డిస్తారు. తాజాగా ధవన్ ఇదే అంశాన్ని తీసుకుని ఒక ఫన్నీ విడియో తయారుచేసాడు. ధావన్ డైనింగ్ టేబుల్‌పై కూర్చుని ఉంటాడు. ఆతని ప్లేట్‌లో ఇప్పటికే రోటీలు, కర్రీలు, అన్నం కప్పు సలాడ్‌తో నింపేసారు. ధావన్ ఇంకా తినడం ప్రారంభించకముందే పక్కన ఇద్దరు సర్వర్లు వడ్డిస్తూనే ఉంటారు. ఈనేపథ్యంలో ధావన్ అరెభయ్యా ప్లేట్‌ఖాళీలేదు. కాసేపు ఆగండి అన్నాడు. కానీ ధావన్ మాటను లెక్కచేయని సర్వర్లు అరె మీ ప్లేట్‌లో చాలాఖాళీ ఉంది. ముందు మీరుతినండి అంటారు. దీంతో ధావన్ మీప్రేమ తగలయ్యా. తిండిపెట్టిపెట్టి నన్ను చంపేసేటట్లున్నారు అని కామెంట్‌చేసాడు. ప్రస్తుతం ఈ విడియో సోషల్‌మీడియాను షేక్‌చేస్తోంది.

# ఆసీస్ మహిళా కెప్టెన్ లాంగ్‌బ్రేక్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా మహిళా క్రికెట్‌టీమ్ కెప్టెన్‌మెగ్‌లానింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. నిరవధికంగా క్రికెట్‌కు బ్రేక్‌తీసుకోవాలని నిర్ణయించుకుంది. 30 ఏళ్ల మెగ్‌లానింగ్ తన నిర్ణయం వ్యక్తిగత కారణాలతో కూడుకున్నదేనని తన ప్రైవసీని మన్నించాలని అభ్యర్థించింది. ఆస్ట్రేలియా వుమన్స్ టీమ్‌కు అత్యధిక మ్యాచ్‌లు కెప్టెన్సీ వహించిన ప్లేయర్‌గా మెగ్‌లానింగ్ కొనసాగింది. ఆమెకు క్రికెట్ ఆస్ట్రేలియా మద్దతు ఇచ్చింది. తగినంతకాలం బ్రేక్‌తీసుకోడానికి కూడా అనుమతిచ్చింది. మెగ్‌లానింగ్ విరామం కావాలనికోరింది. ఆమెకు మేం మద్దతుగానిలుస్తాం. ఆమెకు కావాల్సినంత బ్రేక్ ఇస్తున్నాం. ఆమె గత దశాబ్దంలో ఆస్ట్రేలియన్ క్రికెట్‌కుఎనలేని సేవచేసింది. వ్యక్తిగతంగా జట్టుకెప్టెన్సీ పరంగా అనేక విజయాలుసాధించింది యంగ్‌క్రికెటర్లకు రోల్‌మోడల్‌గా నిలిచింది. మెగ్‌కు అవసరమైన మద్దతు స్పేస్‌దొరికేలా మేం ఆమెకు చేయూతనిస్తామని క్రికెట్ ఆస్ట్రేలియా వుమన్‌క్రికెట్‌హెడ్‌షాన్ ఫ్లెగ్లర్ అన్నారు.అయితే మెగ్‌లానింగ్ ఎందుకుబ్రేక్ తీసుకుంటున్నదో మాత్రం చెప్పలేదు. యాషెస్ సిరీస్‌తోపాటు టి20 ప్రపంచకప్, వన్డేప్రపంచకప్‌ట్రోఫీలుమెగ్లానింగ్ కెప్టెన్సీలోనే సాధించింది. మెగ్లానింగ్ టి20 ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో ఉంది. వన్డేల్లో ఐదోస్థానంలో ఉంది.2010లో అరంగేట్రంచేసిన లానింగ్ 2014లో కెప్టెన్‌గా వచ్చింది. కెప్టెన్సీ సమయానికి ఆమెకు కేవలం 21 ఏళ్లే. అప్పటినుంచి లానింగ్ 171 మ్యాచ్‌లకు సారథ్యంవహించింది.

# వాణిజ్యం

# టెస్లాలో 6.9 బిలియన్ డాలర్ల షేర్ల అమ్మకం


**వాషింగ్టన్, ఆగస్టు 10:** అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రైవేట్ అంతరిక్ష పరిశోధన సంస్థ స్పేస్‌ఎక్స్, ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా అధిపతిగా అత్యంత ధనవంతుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఎలాన్ మస్క్ ఇప్పుడు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాల నుంచి గట్టెక్కడానికి టెస్లాలో తనకు ఉన్న వాటాల్లో కొంత మొత్తాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. దీనికి కారణాలు లేకపోలేదు. టాప్ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌తో న్యాయపోరాటం చేయాల్సి వచ్చినందున దానికి అయ్యే ఖర్చుల కోసమే ఈ షేర్లను విక్రయించినట్లు ఎలాన్ మస్క్ చెప్పారు. ఈ మేరకు తన అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. 6.9 బిలియన్ డాలర్ల విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించినట్లు తెలిపారు. ట్విట్టర్‌తో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించడానికి దీన్ని వినియోగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. టెస్లాలో మొత్తంగా



ఎలాన్ మస్క్‌కు 155.04 మిలియన్ల షేర్లు ఉన్నాయి. అందులో ఈ మొత్తాన్ని విక్రయించాడు. టెస్లా షేర్లను అమ్ముకోవడం ఇది రెండోసారి. ఇదివరకూ ఆయన తన స్టేక్స్‌ను అమ్మాడు. దీనితో ఇప్పటివరకు టెస్లాలో తనకు ఉన్న వాటా విలువ 32 బిలియన్ డాలర్ల మేర తగ్గించుకున్నట్లయింది. 44 బిలియన్ డాలర్ల విలువ చేసే ట్విట్టర్ కొనుగోలు ఒప్పందాలను ఎలాన్ మస్క్ రద్దు చేసుకున్న విషయం విదితమే. ట్విట్టర్‌ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించినప్పటి నుంచీ ఎలాన్ మస్క్ దాని మీద అనేక రకాల కొర్రీలు పెడుతూ వచ్చారు. స్పామ్, ఫేక్ అకౌంట్ల వివరాలను అందచేయాలనీ ఆదేశించాడు. దీనిపై ట్విట్టర్ యాజమాన్యం నుంచి సరైన సమాధానం లభించినప్పటికీ, ఎలాన్ మస్క్ దాన్ని అంగీకరించలేదు. అవి తేలేంత వరకూ డీల్ ముందుకు వెళ్లదనీ ప్రకటిం చారు. కొద్ది రోజుల తర్వాత ఈ టేకోవర్ ఒప్పందాలను పూర్తిగా రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటిం చారు.

# అన్నింటికీ ఇక ఒకే చార్జర్: కేంద్రం యోచన


**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో అనేక ఎలక్ట్రానిక్ కంపెనీల ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర గాడ్జెట్లు వినియోగంలో ఉన్నాయి. వఅటికి విద్యుత్ చార్జింగ్ తప్పనిసరి. అయితే ఒక్కో కంపెనీ ఒక్కో విధంగా చార్జర్‌లను రూపొందించడం తెలిసిందే. పైగా స్మార్ట్‌ఫోన్లకు, ట్యాబ్‌లకు, పవర్ బ్యాంకులకు, ఇతర ఎలక్ట్రానిక్ డివైస్‌లకు చార్జర్లు భిన్నంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర పరికరాలన్నింటికి ఒకే చార్జర్ తీసుకురానుంది. దీనిపై చర్చించేందుకు కేంద్రం ఈ నెల 17న సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు.



ఒక్కో డివైస్‌కు ఒక్కోచార్జర్ ఉండడం, తద్వారా దేశంలో ఇ-వేస్ట్ పెరిగిపోవడం వంటి సమస్యలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ఏక చార్జర్ విధానాన్ని తీసుకురానుంది. ఇటీవలే యూరోపియన్ యూనియన్ ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. 2024 నుంచి చిన్న ఎలాక్ట్రానిక్ పరికరాలకు కామన్ చార్జింగ్ ప్రమాణాలు అమలు చేయాలని సంకల్పించింది. అమెరికాలోనూ ఇలాంటి ప్రతిపాదనలే వినిపిస్తున్నాయి.

# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజులో అధిక భాగం అదే ధోరణి కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 35.78 పాయింట్లు నష్టపోయి 58,817.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 9.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.15 బలహీన వద్ద ట్రేడయింది. టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్ సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, ఏసియన్‌పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో షుగర్ కంపెనీ లు ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఈ రంగంలోని షేర్లు ఇంట్రాడేలో బలరాంపూర్ చినీ మిల్స్ ఆరు శాతం, శ్రీ రేణుకా షుగర్స్ షేర్లు 7శాతం చొప్పున క్షీణించాయి.




# గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో రూ.457 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బంగారం ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఇటిఎఫ్)ల్లోకి పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ జులైలో నికరంగా రూ.457 కోట్లను గోల్డ్ ఇటిఎఫ్‌లు ఆకర్షించాయి. పోర్టుఫోలియో రీబ్యాలెన్సింగ్ ప్రణాళికలో భాగంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వంటి రక్షణాత్మక విభాగాల్లోకి మళ్లించడం కలిసొచ్చినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ యేడాది జూన్‌లో రూ.135 కోట్లు మాత్రమే వచ్చినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ గణాంకాలు చెబుతున్నాయి. ఈ యేడాది జులై నాటికి గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి రూ.982 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 'యాంఫీ గణాంకాలను విభాగాల వారీగా పరిశీలిస్తే, బంగారాన్ని పెట్టుబడుల వైవిధ్య సాధనంగా చూసే



ధోరణి పెరిగింది. ఇన్వెస్టర్లు మార్కెట్ అస్థిరతలకు హెడ్జ్ సాధనంగా పరిగణిస్తున్నారు. వడ్డీరేట్ల పెంపు, రూపాయి పతనం వంటి అంశాలు గోల్డ్ ఇటిఎఫ్‌ల్లో పెట్టుబడులపై ప్రభావాన్ని చూపుతున్నాయి అని ఎల్‌ఎక్స్‌ఎంఇ వ్యవస్థాపకురాలు తెలిపారు.


# బ్యాంకు లాభాల్లో వృద్ధి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశంలోని మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.15,306 కోట్ల లాభాలతో మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. ఇది గతేడాది ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే 9.2శాతం పెరిగింది. మొత్తం పన్నెండు బ్యాంకుల్లో ఎస్‌బిఐ, పిఎన్‌బిల లాభాలు తగ్గినప్పటికీ, మొత్తం బ్యాంకుల లాభాలు మెరుగ్గా నమోదయ్యాయి. ప్రభుత్వ బ్యాంకులు ప్రకటించిన త్రైమాసిక గణాంకాల ప్రకారం, గత యేడాది ఇదేసమయంలో 12 ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.14,013 కోట్ల లాభాలను నమోదు చేశాయి. వీటిలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియాలు తమ లాభాల్లో 7నుంచి 70 శాతం మధ్య తగ్గాయి. మిగిలిన తొమిది బ్యాంకులు 3నుంచి 117 శాతం వరకు లాభాలను నమోదు చేశాయి. ఇందులో అత్యధికంగా బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 117 శాతం వృద్ధి సాధించగా, ఆ తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా 79 శాతం లాభాలను సాధించాయి. గతేడాది కంటే లాభాలు తగ్గినప్పటికీ, ఎస్‌బిఐ అత్యధికంగా రూ.6,068 కోట్ల లాభాలను చవి చూసింది. అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎస్‌బిఐ వాటాయే 40శాతం కలిగి ఉంది. దీని తర్వాత బ్యాంకు ఆఫ్ బరోడా రూ.2,168 కోట్ల లాభాలను నమోదు చేసింది. మొత్తంగా 2021-22లో పన్నెండు ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు అంతకుముందు ఆర్థిక సంవత్సరం రూ.31,861 కోట్ల నుంచి రూ.66,539 కోట్లకు పెరిగాయి. ఇందులో సెంట్రల్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులు మాత్రమే నష్టాలను ప్రకటించాయి.




# ఐపిఒకు అవెలాన్ టెక్

**ముంబై, ఆగస్టు 10:** అవెలాన్ టెక్నాలజీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. దాదాపు రూ.1,025 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో రూ.400 కోట్లు తాజాగా ఇష్యూ కాగా, రూ.625 కోట్ల విలువైన షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. సమీకరించిన నిధుల నుంచి రూ.150 కోట్లను రుణాలు తిరిగి చెల్లించేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. జూన్ 2022 నాటికి కంపెనీకి రూ.312.27 కోట్ల రుణాలున్నాయి. మరో రూ.150 కోట్లను నిర్వహణ మూలధన అవసరాలకు వినియోగించనున్నారు.




ఐపిఒకి ముందు రూ.80 కోట్ల విలువైన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ కూడా జరిగే అవకాశం ఉందని సంస్థ పేర్కొంది. జెఎం ఫైనాన్షియల్, డిఎఎం కేపిటల్ అడ్వైజర్స్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ ఇండియా ఈ ఐపిఒకి లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. భారత్‌లోని సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ, సేవల కంపెనీల్లో అవెలాన్ టెక్ కూడా ఒకటి. అధిక విలువ కలిగిన ప్రెసిషన్ ఇంజినీరింగ్ ఉత్పత్తులకు కావాల్సిన సేవలను ఈ కంపెనీ అందిస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.851.65 కోట్లు. క్రితం యేడాది నమోదైన రూ.695.90 కోట్లతో పోలిస్తే ఆదాయం గణనీయంగా పెరిగింది. నికర లాభాలు రూ.23.08 కోట్ల నుంచి రూ.68.16 కోట్లకు చేరాయి. ఎబిటా మార్జిన్ 9.58 శాతం నుంచి 11.6 శాతానికి చేరింది. ఆర్డర్ బుక్ విలువ రూ.857.87 కోట్ల నుంచి రూ.1,039.15 కోట్లకు పెరిగింది.

# ఇండోనేసియా కంపెనీలతో మస్క్ ఒప్పందం !

**వాషింగ్టన్, ఆగస్టు 10:** మైక్రో బ్లాగింగ్ దిగ్గజం ట్విట్టర్ నుంచి టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ న్యాయపరమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న విషయం విదితమే. అయితే సరే మస్క్ తన వ్యాపార కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో టెస్లా ఎలక్ట్రిక్ కార్ల లిథియం అయాన్ బ్యాటరీల్లో ఉపయోగించే నికెల్ కోసం ఇండోనేషియా ప్రాసెసింగ్ యూనిట్లతో 5 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలోని మొరోవాలీ కేంద్రంగా నికెల్ ప్రాసెసింగ్ కంపెనీలతో టెస్లా ఐదేళ్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇండోనేషియా సీనియర్ కేబినెట్ మంత్రి తెలిపారు. టెస్లా లిథియం బ్యాటరీల్లో ఈ నికెల్ మెటీరియల్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ ఇండోనేషియాలో టెస్లా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందా? అన్న ప్రశ్నలకు మంత్రి లుహుత్ పాండ్జైటన్ స్పందించారు. కార్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఆగస్టులో ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నట్లు వెల్లడించారు.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14